సాహితి గత వారంరోజుల్లో విడుదలైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు
: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 254 పేజీలు: 12 వెల: 6.50

**71 మందితో బీహార్ బిజెపి తొలి జాబితా**

**అమెరికా అధ్యక్షునికి మాజీల ప్రశంసలు**

9లో


# విశాఖలో గూగుల్ ఎఐ హబ్

**15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు**

**సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రుల సమక్షంలో ప్రకటించిన గూగుల్**

**ఇది గొప్ప చారిత్రక ఒప్పందం: ముఖ్యమంత్రి**

**అమెరికా వెలుపల విశాఖలోనే అతిపెద్ద డేటా సెంటర్**




గురువారం న్యూఢిల్లీలో గూగుల్‌తో ఒప్పందంలో సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారాలోకేష్, గూగుల్ ప్రతినిధులు

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతీ కుటుంబానికి ఏఐని దగ్గర చేసేలా ప్రయత్నిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని తెలిపారు.గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని, ప్రస్తుతం విశాఖను కూడా ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై అధికారిక ప్రకటన వెలువడింది. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా వెల్లడించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణంకానుంది. గ్రీన్‌ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు కానుంది. >>2

## కొత్త టెక్నాలజీతో పాఠ్యాంశాలు

**ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ హబ్ కీలక పాత్ర:మంత్రి లోకేష్**

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పాఠ్యాంశాలు ఉంటాయని ఎపి మానవ వనరుల మంత్రి నారాలోకేష్ అన్నారు. విశాఖ ఎఐ హబ్ కేవలం ఆంధ్రప్రదేశ్, గూగుల్‌కే కాదు... యావత్ భారతదేశానికి చరిత్రాత్మకమైంది. గూగుల్ డేటా సెంటర్ గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విస్తృతమైన సేవలను అందించబోతోంది. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముందుండి నడిపించడం గర్వకారణంగా భావిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. న్యూడిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హోటల్‌లో విశాఖ ఎఐ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గూగుల్ ప్రతినిధి బృందం నడుమ కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో ఏర్పా >>2



## మావోయిస్టు అగ్రనేత మల్లోజుల లొంగుబాటు

**మరో 62 మంది కూడా అదే బాట**

**మల్లోజులపై పలు రాష్ట్రాల్లో రూ.10 కోట్ల రివార్డులు**

**జనజీవన స్రవంతిలో కలిసే నక్సలైట్లకు పునరావాసం**

**చత్తీస్‌గఢ్ డి.సిఎం విజయ్ శర్మ**

**హైదరాబాద్/చర్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది, గత కొన్ని రోజులుగా పార్టీపై దిక్కార స్వరం వినిపిస్తూ, ఆయుధాలు వీడి లొంగిపోవాలని చెబుతున్న పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ మహారాష్ట్ర అధిపతి కూడా అయిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ, అలియాస్ భూపతి, ఉరఫ్ భరత్ 62 మంది అనుచరులతో కలిసి మంగళవారం నాడు మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు. మల్లోజుల లొంగిపోతున్నట్లు దాదాపు నెల రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

మావోయిస్టు పార్టీలో 52 ఏళ్లుగా అనేక హోదాల్లో కొనసాగిన 69 ఏళ్ల మల్లోజుల వేణుగోపాల్ రావు ఇంతకు ముందుగా ప్రకటించినట్లుగా తన అనుచరులు 62 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోతున్నట్లు ముందుగానే పోలీసులకు సమాచారం అందడంతో దానికి అనుగుణంగా పోలీసులు గడ్చిరోలి జిల్లా పోలీసు కార్యా >>2



## భగ్గుమన్న బస్సు

**20 మంది ప్రయాణికులు సజీవ దహనం**

**రాజస్థాన్‌లో తీవ్ర విషాదం**

**జైసల్మేర్, అక్టోబరు 14:** రాజస్థాన్‌లో మంగళవారం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. దాంతో 20 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. వివరాలిలా ఉన్నాయి. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ప్రైవేటు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు పిల్లలు, నలుగురు మహిళలు ఉన్నట్లు తెలుస్తున్నది. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలైన వారిని జోధ్‌పూర్‌కు తరలించారు. కదులున్న బస్సులోనే ఒక్కసారిగా పొగలు వచ్చాయి. కొద్ది నిమిషాల్లోనే >>2

## కాకినాడ సెజ్ రైతులకు 2180 ఎకరాలు వెనక్కి

**ఎన్నికల హామీని నిలబెట్టుకున్న డిసిఎం పవన్**

**భూముల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ, ఫీజుల రద్దు**

**రెవెన్యూ శాఖ కీలక ఉత్తర్వులు**



**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం.పవన్ కల్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరుగనుంది. అయితే, సిఎం చంద్రబాబు నాయుడుతో ఈ విషయంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చర్చించారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపునిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు సిఎం చంద్రబాబు. దీంతో డి.సిఎం పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ, రైతుల పక్షాన నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సెజ్ కోసం సేకరించిన 2,180ఎకరాలభూమిని తిరిగి రైతులకే అప్పగించాలని ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పిఠాపురం నుంచి పోటీ చేసిన పవన్ కల్యాణ్, కాకినాడ సెజ్ రైతుల సమస్యను పరిష్కరిస్తానని బలంగా హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జీవో జారీ చేసినా, క్షేత్రస్థాయిలో భూములు రైతులకు రిజిస్ట్రేషన్ కాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పవన్ దృష్టికి తీసుకువచ్చారు. పిల్లల చదువులు, పెళ్లిళ్ల వంటి అవసరాలకు కూడా భూమిని వాడుకోలేకపోతున్నామని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్, తాను అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆమోదంతో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ వ్యవహారంపై దృష్టి సారించారు. ఫలితంగా, కాకినాడ సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములను తిరిగి రైతులకు అప్పగించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు ఇచ్చారు. ఈ భూములను రైతుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేందుకు ఎలాంటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు వసూలు చేయవద్దని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాలకు చెందిన సుమారు 1,551 మంది రైతులకు భారీ ఊరట లభించనుంది. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ స్పందిస్తూ, తన ఎన్నికల హామీ పట్ల సానుకూలంగా స్పందించి, రైతుల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## మిథున్ రెడ్డి నివాసంలో సిట్ సోదాలు

**పలు కీలక పత్రాలు స్వాధీనం**

**తిరుపతిరూరల్, అక్టోబరు14 ప్రభాతవార్త:** రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నివాసంలో మంగళవారం సిట్ అధికారులు నిర్వహించిన సోదాలు ముగిశాయి. లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా తిరుపతిలోని మిథున్‌రెడ్డి నివాసంలో సిట్ అధికారులు సోదాలు చేపట్టినట్లు సమాచారం. ఇంట్లో వున్న మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సిట్ అధికారులు కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు అడిగి, వివరణ కోరినట్లు విశ్వసనీయ సమాచారం. సోదాలు అనంతరం సిట్ అధికారులు పలు కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇదే కేసు విచారణలో భాగంగా హైదరాబాద్, బెంగళూరు నగరాలలోని ఎంపి మిథున్‌రెడ్డికి చెందిన నివాసాలు, కార్యాలయాల్లో కూడా సోదాలు చేసి, >>2

## ఐపిఎస్ అధికారి సంజయ్‌కు కోర్టులో చుక్కెదురు

**రెండో సారి బెయిలు పిటీషన్ కొట్టివేత**

**విజయవాడ, అక్టోబరు 14,పభాతవార్త ప్రతినిధి:** ఐపిఎస్ అధికారి సంజయ్‌కు ఎసిబి కోర్టులో మరోసారి చుక్కెదురైంది. ఆయన రెండోసారి దాఖలు చేసుకున్నబెయిలు పిటీషన్‌ను సోమవారం విజయవాడలోని ఎసిబి కోర్టు కొట్టేసింది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డిజి,సిఐడి,ఎడిజిగా పనిచేసిన సమయంలో సంజయ్ అక్రమాలకు పాల్పడ్డారన్న కేసులో అభియోగాలు ఎదుర్కొంటూ జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

తొలిసారి దాఖలు చేసుకున్న బెయిలు పిటీషన్‌ను గత నెల 18న కోర్టు తోసిపుచ్చింది. తాజాగా వేసిన బెయిలు పిటీ షన్‌పై గతవారం ఎసిబి కోర్టులో ఇరు పక్షాల >>2

## డిజిపి నిద్రపోతున్నారా?

**రాష్ట్ర పోలీసులపై హైకోర్టు ఆగ్రహం**

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పోలీసులపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. పరకామణిలో చోరీకేసుకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను అమలు చేయక పోవడంపై జరిగిన విచారణలో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తిరుమల పరకాణి నుంచి 72,000 రూపాయల విలువ చేసే 900 అమెరికా డాలర్లు చోరీ అయిన సంగతి తెలిసిందే. దీనిపై గతంలో విచారణ జరిసిన హైకోర్టు తిరుమల వన్ టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసు రికార్డులను సీజ్ చేయాలని ఆదేశించింది. అయితే, ఆ ఆదేశాలు అమలు కాకపోవడంతో తాజా విచారణలో ఆగ్రహం వ్యక్తం చేసింది. గత నెల 19న ఆదేశాలు ఇస్తే, ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని నిలదీసింది. సాంకేతిక కారణాలను సాకుగా చూపడాన్ని ఉపేక్షి ంచబోమని చెప్పింది. ఇంత జాప్యమెందుకుని నిలదీసింది.

డిజిపి నిద్రపోతున్నారా అంటూ ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయనప్పుడు పోలీసు శాఖను మూసివేయాలంది. రికార్డులను సీజ్ చేయక పోవడం వల్ల ఇప్పటికే వాటిని తార్మమారు చేసి ఉంటారన్న అనుమానాన్ని వ్యక్తం చేసింది. గత ఆదేశాలకు అనుగుణంగా రికార్డుల సీజ్, టిటిడి బోర్డు తీర్మానాలకు సంబంధించిన రికార్డులను కూడా జప్తు చేయాలని సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్‌ను ఆదేశించింది. వీటిని సీల్డ్ కవర్‌లో పెట్టి హైకోర్టు రిజిస్ట్రార్ ( జ్యుడిషియల్) ద్వారా అందజేయాలని డీజీని ఆదేశించింది. విచారణను ఈ నెల 17కి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకఅష్ణ ప్రసాద్ ఆదేశాలిచ్చారు.

**మలేసియాలో చిన్నారులను కబళిస్తున్న వింత వైరస్** 9లో

## మరింత వేగంగా ఎఐ ఆవిష్కరణలు

**విశాఖ గూగుల్ హబ్‌పై ప్రధాని మోడీతో సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్**

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం...గూగుల్ మధ్య చారిత్రక ఒప్పందం,జరిగింది. ఈ సందర్భంగా టెక్ దిగ్గజం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్...భారత ప్రధాని నరేంద్రమోడీతో ఫోన్‌లో మాట్లాడారు. తమ కంపెనీ తొలి ఏఐ హబ్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ విషయాన్ని సుంఆదర్ పిచాయ్ తన 'ఎక్స్'పోస్ట్‌లో వెల్లడించారు. 'విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచుకునేందుకు ప్రధాని మోడీతో మాట్లాడా...ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుంది.

ఈ హబ్‌లో గిగావాట్ సామర్థ్యం ఉండే హైపర్ స్కేల్ డేటా సెంటర్, అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ స్థాయిలో ఇంధన మౌలిక సదుపాయాలు ఉండనున్నాయి. ఈ హబ్‌తో ఆధునాతన సాంతేతికతను భారత్‌లో సంస్థలకు,వినియోగదారులకు అందించనున్నాం. కృతిమ మేధ ఆవిష్కరనలను మరింత వేగవంతం చేస్తాం.'అని సుందర్ పిచాయ్ రాసుకొచ్చారు. ఢిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్,ఐటీ,కమ్యూనికేషన్‌ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్,గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్ళలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతి పెద్ద పెట్టుబడి. ఈ ఒప్పందం సందర్భంగా గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్ మాట్లాడుతూ...గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ మారనుందని తెలిపారు. విశాఖ నుంచి 12 దేశాలతో సబ్‌సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తామని చెప్పారు.

## నకిలీ మద్యం కేసు: జోగి రమేష్ పాత్రపై పోలీసు విచారణ



**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపుతున్న నకిలీ మద్యం కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత జోగి రమేష్ పాత్రపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రధాన నిందితుడు ఎ1 జనార్దన్ తాజాగా విడుదల చేసిన వీడియోలో,జోగి రమేష్ చెబితేనే నకిలీ మద్యం తయారుచేశానని చెప్పారు. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ కావడంతో పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడుజనార్ధన్ ఆఫ్రికా >>2

## పరకామణి చోరీపై విస్తృత దర్యాప్తు



పరకామణిభవనంలో పరిశీలిస్తున్న సిఐడి డిజి

**తిరుమలలో సిఐడి డిజి రవిశంకర్**

**లెక్కింపు, భద్రతపై స్వయంగా పరిశీలన**

**పోలీసులనుంచి సిడి రికార్డులు, సిసి ఫుటేజి స్వాధీనం**

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి లెక్కింపులో 2023వ సంవత్సరంలో జరిగిన చోరీ కేసుకు సంబంధించి నమోదైన ఎఫ్ఐఆర్‌పై నిందితుడ్ని అప్పటి పోలీసు అధికారులు, గత పాలకమండలి పెద్దలు తప్పించారనే ఆరోపణలపై హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు పునర్విచారణ మొదలుపెట్టారు. ఈ కేసు పురోగతి జాప్యంపై తాజాగా హైకోర్టు ధర్మాసనం తీవ్ర అసహనం,ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. 2023లో పరకామణిలో చోరీ జరిగిన ఘటనపై నమోదైన కేసుపై తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సిడి రికార్డులు, ఎఫ్ఐఆర్‌ను పరిశీలించారు. అనంతరం వాటిని స్వాధీనం చేసుకున్నారు. 2023 మార్చినెలలో తిరుమల పరాకమణి భవనంలో కరెన్సీ నోట్లు, నాణేలు,విదేశీ కరెన్సీ లెక్కింపు సమయంలో అక్కడ విధుల్లో ఉన్న సివి రవికుమార్ 920 డాలర్లు విదేశీ >>2

## హైకోర్టుకు ముగ్గురు జడ్జిల బదలీ

**విజయవాడ,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. రాష్ట్రపతి ఆమోదం మేరకు తాజాగా బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్, కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత తాజాగా ఏపీ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ??ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

15-10pg2exHMNWJQER 2_15-10pg2exHMNWJQER.qxd 10/15/2025 12:18 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో గూగుల్‌తో ఒప్పందంలో సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారాలోకేష్

# భగ్గుమన్న బస్సు

>> బస్సంతా మంటలు వ్యాపించాయి. ఇప్పటి వరకు సమాచారం మేరకు.. జైసల్మేర్–జోధ్‌పూర్ హైవేలోని థైయత్ గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో ఈ దుర్ఘ టన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 57 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఎప్పటిలాగే మధ్యాహ్నం మూడు గంటలకు జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు బయలుదేరింది. దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, ప్రయాణికులు తేరుకునేలోపే బస్సంతా మంటలు వ్యాపించాయి. బస్సులో చిక్కుకున్న వారంతా కేవలువేశారు. పలువురు ప్రయాణి కులు కిటికీలు పగులగొట్టి బయటపడ్డారు.

చాలామంది లగేజీ అంతా మంటల్లో కాలిపో యింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులంతా అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్, పోలీసు సిబ్బందికి సమాచారం అందిం చారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, బస్సులో మంటలు వ్యాపించడానికి కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.



హర్యానా ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను మంగళవారం చండీఘర్‌లో పరామర్శించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# విశాఖలో గూగుల్ ఎఐ హబ్

>> ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 2030 నాటికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని భారత కరెన్సీలో (రూ.1.33 లక్షల కోట్లు) విశాఖలో పెట్టనుంది. అమెరికా వెలుపల ప్రపంచంలోనే భారీ పెట్టుబడిగా గూగుల్ సంస్థ స్పష్టం చేసింది. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్ ను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్, యూట్యూబ్, క్లౌడ్, జీమెయిల్ లాంటి సేవలను ఈ హబ్ ద్వారా అందించనుంది. భారత్ దేశంతో పాటు దక్షిణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా సహా ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ ఏఐ డేటా హబ్ నుంచే గూగుల్ సేవలు అందనున్నాయి. మొత్తంగా విశాఖ నుంచి 12 దేశాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను గూగుల్ సమకూర్చుకోనుంది. ఇందులో భాగంగా సబ్ సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రెండు మిలియన్ మైళ్ల కంటే పొడవైన సబ్ సీ కేబుల్ ద్వారా ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రంగా విశాఖ మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గూగుల్ యూజర్లకు మరింత వేగంగా సేవలు అందించేలా ఈ ఏఐ డేటా హబ్ సేవలు అందించనుంది. ఈ క్రమంలో మంగళవారం విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఢిల్లీలో ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్‌తో ఏపి ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా భారత్ ఏఐ శక్తి పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం, ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నామని అన్నారు. సాంకేతికతలో కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపి ముందు ఉంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యమని వెల్లడించారు. హార్డ్ వర్క్ కాదు, స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం అని సీఎం అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు సీఎం తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేష్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలన్నారు ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీ అందిపుచ్చుకోవటంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నది మా లక్ష్యమన్నారు.

**సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుండటం మంచి పరిణామం: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా అమల్లోకి రావటం దేశప్రగతిలో అత్యంత కీలకంగా మారుతుందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విజనరీ నేతలు ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి వారి ఆలోచనలు, తీసుకువచ్చిన విధానాలవల్ల ఈప్రాజెక్టు సాకారం అవుతోందన్నారు. ప్రోగ్రెసివ్ పాలసీలు, నిర్ణయాల్లో డైనమిజం వల్లే ఇదిసాధ్యం అన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడానికి ఇలాంటిపోటీ అవసరమన్నారు. ఏపీ కచ్చితంగా సాంకేతికరంగంలో తాను అనుకున్న లక్ష్యాలను సాధిస్తోందన్నారు. సరైన సమయంలో సరైన నాయకులువస్తే అభివృద్ధి వేగవంతమవుతుంది అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

**గూగుల్ నిర్ణయానికి ధన్యవాదాలు: కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్**

విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని గూగుల్ నిర్ణయానికి ధన్యవాదాలని కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ అన్నారు. దేశంలోని ప్రతీ ఒక్కరి జీవితాలను ఈ నిర్ణయం మారుస్తుందన్నారు. టెక్నాలజీకి ఎక్కువగా ప్రాధాన్య మిచ్చే ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలు దేశ ప్రగతికి కీలకంగా నిలుస్తున్నాయన్నారు. ఎఐ ద్వారా చాలా మంది టెక్ నిపుణుల్లో ఆందోళన ఏర్పడిందన్నారు. కానీ వారి నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా మరిన్ని అవకాశాలు వస్తున్నాయి. డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి. వీటితో పాటు సముద్రగర్భ సీ కేబుల్ వ్యవస్థ ద్వారా దక్షిణాసియా, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ కనెక్ట్ అవుతోంది. టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో వివిధ రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయి. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడానికి ఇలాంటి పోటీ అవసరమని కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ అన్నారు.

**విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీకేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తాం: గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్**

గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ మారనున్నదని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్ తెలిపారు. విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీకేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తాం. అమెరికా వెలుపల పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారి. ఈ డేటా సెంటర్ ద్వారా ప్రపంచస్థాయి ఎఐ నిపుణులు తయారయ్యేందుకు అవకాశం ఉంది. వచ్చే ఐదేళ్లల్లో 15 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులకు అవకాశం ఉంది. భారత్‌కే కాదు, విశాఖ నుంచి వివిధ దేశాలకు కనెక్టివిటీకి అవకాశం ఉంది అని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సిఇఒ థామస్ కురియన్ అన్నారు.

# సిట్ సోదాలు

>> పలు కీలక ఆధారాలు, పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. లిక్కర్ స్కాంకు సంబంధించి కీలక ఆధారాలు సేకరణలో భాగంగా సోదాలు చేసినట్లు తెలుస్తోంది. తిరుపతిలో ఎంపి మిథున్‌రెడ్డి ఇంట్లో ఉన్న ఫలంగా సిట్ అధికారులు సోదాలు నిర్వహించడంపై రాజకీయ వర్గాల్లో చర్చకొనసాగుతుంది. సిట్ అధికారుల సోదాలు నేపథ్యంలో ఎంపి నివాసం వద్ద భారీ బందోబస్త్ భద్రతను కల్పించారు. సోదాలు అనంతరం సిట్ అధికారులు ఎలాంటి ప్రకటన వెల్లడించలేదు.

## కోర్టులో చుక్కెదురు

>> వాదనలు ముగిసాయి. సంజయ్ అవినీతికి పాల్పడ్డారని మరిన్ని ఆధారాలు సేకరించాల్సిన దృష్ట్యా నిందితుడికి బెయిల్ ఇవ్వొద్దని ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది వాదించారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకుంటూ... బెయిలు పిటీషన్‌ను ఏసీబీ కోర్టు న్యాయాధికారి భాస్కరరావు డిస్మిస్ చేస్తూ తీర్పు వెల్లడించారు.

## పోలీసు విచారణ

>> వెళ్లే ముందు రోజు మాజీ మంత్రి జోగి రమేష్ నివాసానికి వచ్చినట్లు అధికారులకు సమాచారం వచ్చింది. ఈ సమాచారాన్ని ధృవీకరించేందుకు పోలీసులు జోగి రమేష్ ఇంటి పరిసర ప్రాంతాల్లో సిసి టివి పుటేజ్‌లను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా జోగి నివాసంతో పాటు సమీప ఇళ్లలో ఉన్న సిసి టివి కెమారాల నుంచి పుటేజ్‌ను కూడా సేకరిస్తున్నారు. ఈ వీడియో ఆధారాలపై జోగి రమేష్ పాత్రపై మరిత స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# మల్లోజుల లొంగుబాటు

>> లయంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఇటీవల కాలంలో ఛత్తీస్‌ఘడ్, తెలంగాణలోనే పదుల సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయారు. కానీ మహారాష్ట్రలో తాజాగా 62 మంది అనుచరులతో పార్టీ సీనియర్ నాయకుడు, గెరిల్లా వ్యూహకర్త మల్లోజుల లొంగిపోవడం సంచలనం రేపింది. మల్లోజులపై వివిధ రాష్ట్రాలలో మొత్తం పది కోట్ల రూపాయల రివార్డు వుండగా ఆయనతో పాటు లొంగిపోయిన 62 మందిపై లక్ష రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు రివార్డు వుంది. లొంగిపోయిన వారిలో 25 మంది నక్సలైట్లు తమ వద్ద వున్న ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోయిన విషయాన్ని గడ్చిరోలి పోలీసులు ధృవీకరించారు. మల్లోజుల తన అనుచరులతో కలిసి లొంగిపోవడం మావోయిస్టు పార్టీకి తీరని నష్టమని గడ్చిరోలి పోలీసు అధికారులు తెలిపారు. మిగతా మావోయిస్టులు కూడా పోలీసులకు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవాలని వారు కోరారు. మల్లోజులతో పాటు 62 మంది నక్సలైట్లు గడ్చిరోలి పోలీసులకు లొంపోయిన విషయమై రాష్ట్ర నిఘా వర్గాలకు సమాచారం అందింది. వాస్తవానికి మల్లోజుల తెలంగాణ పోలీసులకు లొంగిపోతారని వార్తలు వచ్చాయి. ఒక దశలో ఆయన బెంగళూరులో అనారోగ్యంతో ఒక ఆసుపత్రిలో తెలంగాణ పోలీసుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని వార్తలు వెలువడ్డాయి. మావోయిస్టు కీలక నేత మల్లోజుల కిషన్‌జీ సతీమణి పోతుల సుజాతతో పాటు మరో ముగ్గురు ముఖ్య నేతలు నెల రోజుల వ్యవధిలో తెలంగాణ పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే. ఈనేపథ్యంలో భూపతి కూడా తెలంగాణ పోలీసులకు లొంగిపోతారని మావోయిస్టు పార్టీ భావించింది. పోలీసులకు లొంగిపోయే ముందు ఆయన తన ఆయుధాలను పార్టీకి అప్పగించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేసింది. దీనిపై నెల రోజులుగా చర్చసాగుతున్న తరుణంలో మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. మల్లోజుల 62 మంది అనుచరులతో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయాన్ని ఛత్తీస్‌ఘడ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ధృవీకరిం చారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన రాంచిలో మీడియాతో మాట్లాడుతూ మల్లోజుల లొంగిపోవడంతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. నక్సలైట్లు ఇప్పటికైనా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, లొంగిపోయిన మా వోయిస్టులకు సర్కారు పునరావాసం కల్పిస్తుందని, వారిని అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఛత్తీస్‌ఘడ్ ప్రజలు నక్సలిజం అంతం కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

# పరకామణి చోరీపై విస్తృత దర్యాప్తు

>> కరెన్సీని చోరీ చేశాడు. ఆరోజే అక్కడ నిఘాలో ఉన్న ఎవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ గమనించి అతన్ని పట్టుకున్నాడు. ఆ తరువాత తిరుమల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 24/2023 ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. తదనంతరం ఈ కేసు తిరుపతి రెండవ అదనపు మున్సిఫ్ కోర్టులో విచారణ చేపట్టారు. 2023మేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది. గతంలో వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు, గత టిటిడి బోర్డులో పెద్దలు, ఓ ఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించి వాటాలు పంచుకుని లోక్‌అదాలత్‌లో రాజీచేశారనేది ప్రధాన ఆరోపణ వచ్చింది. అంతేగాక నిందితుడైన రవికుమార్ 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను టిటిడికి విరాళంగా ఇచ్చాడు. ఈ కేసు మూసివేయడంపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో ఫిర్యాదు చేయడంతో గత నెల 20వతేదీ కేసు విచారణ చేపట్టిన ధర్మాసనం పూర్తిస్థాయిలో దేవుని పరకామణిలో సొమ్మును కాజేసిన రవికుమార్‌ను తప్పించిన పోలీస్ అధికారి, టిటిడి ఉన్నతాధికారి ఎవరనే కోణంలో కేసును పునర్విచారణ చేయాలని సిఐడి ఐజిని ఆదేశించింది. ఆ సమయంలోనే ఈ విషయంపై తిరుమల పరకామణిలో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కూడా ఆరోపించారు. ఈ చోరీకి సంబంధించి మూడురోజుల్లో ఈకేసు వివరాలు సిఐడి ఐజి ద్వారా న్యాయస్థానానికి అందజేయాలని ఆదేశాలిచ్చింది. అయితే పోలీసు ఉన్నతాదికారులు జాప్యం చేయడంతో దీనిపై సోమవారం జరిగిన విచారణలో సిఐడి డిజికి స్పష్టమైన ఆదేశాలివ్వడంతో మంగళవారం ఉదయం రవిశంకర్‌అయ్యన్నార్ తిరుమలకు చేరుకున్నారు. తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, టిటిడి విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ ,ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్‌తో కలసి పరకామణి భవనాన్ని తనిఖీ చేశారు. స్వయంగా పరకామణి భవనంలోకి చేరుకుని కానుకల లెక్కింపు,నోట్లు,నాణేలు వేరు చేయడం, లెక్కించడం, భద్రతాపరమైన అంశాలను స్వయంగా గమనించారు .అక్కడ సిసికెమెరా ఆపరేటర్ చంద్రను కూడా విచారణ చేశారు. కొన్ని సిసిపుటేజీలు స్వాదీనం చేసుకున్నారు. మరీ రానున్నరోజుల్లో ఈ కేసుపై హైకోర్టు న్యాయస్థానం ధర్మాసనం వెలువడించే ఆదేశాలు,తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**అన్ని ఫైళ్లు, సిసిపుటేజీ హైకోర్టుకు సమర్పిస్తాం:సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్**

2023లో తిరుమల పరకామణిలో జరిగిన చోరీ కేసుకు సంబంధించి సిడి ఫైళ్ళు, రికార్డులు, సిసిపుటేజీలను తిరుమల పోలీసుల నుండి స్వాధీనం చేసుకున్నాం. అప్పట్లో రికార్డులన్నీ కూడా తీసుకుని వాటికి సంబంధించి ప్రొసీడింగ్స్ హైకోర్టుకు సమర్పించనున్నట్లు సిఐడి రవిశంకర్ మీడియాకు తెలిపారు. బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కొన్ని ఆధారాలను సిఐడికి సమర్పించారు.

# కొత్త టెక్నాలజీతో పాఠ్యాంశాలు

>> టుకానున్న ఎఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందించడం మాత్రమే కాదు.. ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలసి పనిచేసిందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చో ఈ ప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల విజనరీ లీడర్ షిప్, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మార్గదర్శకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉంది. సమాచార,ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఈ ప్రాజెక్ట్ రప్పించడానికి అద్భుతమైన సహకారం అందించారు. అందరి సమష్టికృషితో భారతదేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ ఆవిష్కృతమైంది. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి, కృత్రిమ మేధస్సును (ఎఐ)ని స్వీకరించాలి, పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్. దీనిద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యం. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటే దానిని కచ్చితంగా అమలు చేస్తుంది. మా లక్ష్యాలను అధిగమించేందుకు గూగుల్ మార్గదర్శకత్వం వహించి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచో అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తోంది. ఇది ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ప్రాణభయంతో దేశం వీడి పారిపోయిన మడగాస్కర్ అధ్యక్షుడు

**ఆంటాననారివో(మడగాస్కర్), అక్టోబరు 14:** ద్వీప దేశం మడగాస్కర్‌లో రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరింది. దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ప్రజా నిరసనలతో ప్రాణభయంతో దేశం విడిచి పారిపోయిన అధ్యక్షుడు ఆండ్రీ రజోలినా, తన అధికారాన్ని కాపాడుకునేందుకు అనవసర చర్యలకు పాల్పడ్డారు. తనపై ప్రవేశపెట్టనున్న అభిశంసన తీర్మానాన్ని అడ్డుకునే లక్ష్యంతో, ఏకంగా జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తూ ఈరోజు సోషల్ మీడియా ద్వారా ఒక డిక్రీ జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ ఎవరికీ తెలియదు. దేశంలో శాంతిభద్రతలను పునరుద్ధరించి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకే‘ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రజోలినా మరో సోషల్ మీడియా పోస్టులో సమర్థించుకున్నారు. అసెంబ్లీని రద్దు చేస్తూ జారీ చేసిన ఈ డిక్రీ, రేడియో లేదా టెలివిజన్‌లో ప్రసారం అయిన వెంటనే అమల్లోకి వస్తుందని అధ్యక్ష భవనం ఫేస్‌బుక్‌లో పేర్కొంది. అయితే, అధ్యక్షుడి ఈ చర్య చట్టబద్ధం కాదని ప్రతిపక్ష నేత సిటెనీ రాండ్రియానసోలోనియాకో కొట్టిపారేశారు. జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడిని సంప్రదించకుండా తీసుకున్న ఈ నిర్ణయం చెల్లదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం రాత్రి సోషల్ మీడియా ద్వారా మాట్లాడిన రజోలినా, తన ప్రాణాలకు ముప్పు ఉండటంతో దేశం విడిచి ఒక సురక్షిత ప్రాంతానికి వెళ్లినట్లు అంగీకరించారు. ఆయన ఆదివారమే ఫ్రాన్స్‌కు చెందిన సైనిక విమానంలో దేశం దాటినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. మరోవైపు, దేశంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. గతవారం సైన్యంలోని కొన్ని కీలక విభాగాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాయి.

నిరసనకారులపై కాల్పులు జరపాలన్న ఆదేశాలను పాటించబోమని అవి ప్రకటించాయి. తాజాగా, సైన్యంతోపాటు పోలీసు బలగాలుకూడా ఆందోళనకారులకు మద్దతుగా నిలవడం అధ్యక్షుడికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. సెప్టెంబర్ 25న నీరు, విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా జెన్‌జీ యువత ప్రారంభించిన ఈనిరసనలు, అనతికాలంలోనే నిరుద్యోగం, పేదరికం, ప్రభుత్వ అవినీతి వంటి అంశాలతో దేశవ్యాప్తంగా విస్తరించాయి. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 22 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. దేశ సైన్యం, పోలీసులు కూడా ప్రజలపక్షాన నిలవడంతో రజోలినా పాలనకు గడ్డుకాలం మొదలైంది.

# జపాన్‌లో ఉధృతమవుతున్న మరో ఇన్‌ఫ్లుయెంజా!

## 130కిపైగా పాఠశాలలు మూసివేత

## టీకాలు వేయించుకోవాలని వైద్య ఆరోగ్యఅధికారుల హెచ్చరిక

**టోక్యో, అక్టోబరు 14:** కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ మరో ఇన్‌ఫ్లుయేంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈ సంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం సాధారణ వ్యాప్తి అనుకోడాలని లేదని, ఐదు వారాల ముందుగానే వచ్చిందని ఇది ఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుందని హెచ్చరిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి.

అధికారులవివరాల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు. మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు

## వారం - వర్జ్యం

**15-10-2025, బుధవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం**
**శరదృతువు, కృష్ణపక్షం**
నవమి ఉ.10.37
పుష్యమి మ.12.23
వర్జ్యం : రా.1.13-2.52
దు.ఉ.11.31-మ.12.18
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల విశేష జాగ్రత్తలు పాటించండి.

**వృషభం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం:**అధ్యాత్మిక విషయాలలో మత సంబంధమైన విషయాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :**తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని అనుకూల ఫలితాలు సాధిస్తారు.

**సింహం:** అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది.

**కన్య :** లావాదేవీలు, మధ్యవర్తిత్వము మొదలయిన వాటి విషయ వ్యవహారాలలో జాగ్రత్తలు అవసరం.

**తుల :**వృత్తి పరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు.

**వృశ్చికం:** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడం కాస్త జాప్యం జరుగుతుంది.

**ధనుస్సు:** నమ్మకాలకు తావివ్వకుండా రొటీన్ సంతకాల విషయంలో బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి.

**మకరం:** మీ మేధస్సు నలుగులలో ప్రశంసించబడుతుంది. ప్రయాణాలు.

**కుంభం:** గృహావసరాల ఖర్చులు మితి మీరుతాయి. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి.

**మీనం :** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గ్రామీణ పోస్టాఫీసుల్లో రైల్వే రిజర్వేషన్

## మరింత విస్తృతంగా ప్రయాణికులకు సౌకర్యాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దేశవ్యాప్తంగా ఎంపికచేసిన పోస్టాఫీసులలో రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకునే సౌకర్యం ప్రారంభం అవుతోంది. రైల్వే స్టేషన్‌లు లేదా కౌంటర్లు లేని మారుమూల ప్రాంతాల్లోని ప్రజల కోసం, రైల్వే మంత్రిత్వ శాఖతో కలిసి రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను పోస్టాఫీసుల్లో బుక్ చేసుకునే సేవను ప్రారంభించింది. ఈ సదుపాయం ద్వారా అన్ని తరగతుల రైల్వే రిజర్వేషన్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. రైల్ హెడ్ లేదా రైల్వే కౌంటర్లు లేని ప్రాంతాలపై దృష్టి సారించి ఈ సేవ ప్రారంభించింది. ప్రస్తుతం దేశం అంతటా 333 పోస్టాఫీసులలో రైల్వే టిక్కెట్ బుకింగ్ సేవ అందుబాటులో ఉంది. ఇందులో ఎక్కువ భాగం గ్రామీణ, పాక్షిక గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. తద్వారా రైల్వే ప్రయాణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తున్నాయి. ఇప్పుడు రైల్వే టికెటింగ్ సేవను జోడించడం ద్వారా తమ సేవలను మరింత విస్తరించింది. పోస్టాఫీసు ఇంటి వద్దకే రైల్వే టిక్కెట్లను డెలివరీ చేసే సేవను కూడా అందిస్తుంది. రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకోవాలనుకునే ప్రయాణీకులు ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్ ఉన్న పోస్టాఫీసుకు వెళ్లాలి. సాధారణంగా ఇవి రైల్వే స్టేషన్ లేదా కౌంటర్లు లేని ప్రాంతాలలో ఉంటాయి. ఇండియా పోస్ట్ వెబ్‌సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చు. కౌంటర్ వద్ద ఉన్న సిబ్బందికి మీ ప్రయాణ సమాచారాన్ని తెలియచేసి అక్కడ ఉన్న రిజర్వేషన్ ఫాం నింపి, టికెట్ డబ్బు కట్టాలి. పోస్టాఫీసు ద్వారా రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులోకి రావడంతో, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలు రైల్వే ప్రయాణ సేవలను మరింత సులభంగా పొందగలుగుతారని కేంద్రం భావిస్తోంది

# తెలంగాణ ఆలయాల్లో కానుకల సమర్పణకు ఇ-హుండీలు

**హైదరాబాద్,అక్టోబర్ 14, ప్రభాతవార్త :** అంతా డిజిటల్ మయం అయిపోవడంతో చాలా మంది క్యాష్‌ను మెయింటేన్ చేయడం లేదు. దీంతో పుణ్యక్షేత్రాల దర్శనాలకు వెళ్లినప్పుడు హుండీలో వేయడానికి క్యాష్ లేక చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చింది. తెలంగాణలోని ప్రధాన ఆలయాల్లో ఇ–హుండీ విధానానికి శ్రీకారం చుట్టింది. ఇతర సేవల కోసం కూడా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా.. భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం, బాసర జ్ఞాన సరస్వతి ఆలయాల్లోనూ క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ పేమెంట్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో అన్ని దేవాలయాల్లో అమలు చేయనున్నారు. ఇప్పుడు అంతా డిజిటల్ మయం అయిపోయింది.

చాలా మంది చేతిలో క్యాష్ ఉండటం లేదు. తీర్థ యాత్రలు, పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లినప్పుడు.. హుండీల్లో డబ్బులు వేయాలనుకున్నప్పుడు చేతిలో క్యాష్ లేక ఇబ్బంది పడుతుంటాం. అలాంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఆలయాల్లో భక్తులకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు దేవాదాయ శాఖ అన్ని రకాల సేవలకు డిజిటల్ చెల్లింపుల (ఈ పేమెంట్స్) విధానాన్ని తీసుకొచ్చింది. ఈ పేమెంట్స్ విధానం ప్రకారం ఇకపై హుండీల్లో నేరుగా డబ్బులు వేయలేకున్నా.. ఫోన్‌పే, గూగుల్ పే వంటి వ్యాలెట్లతో కానుకలు చెల్లించొచ్చు. అందులో భాగంగా ఇ-హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా ఆలయంలో జరిగే వివిధ సేవలకు ప్రత్యేక డిజిటల్ అకౌంట్లను కూడా కేటాయించనుంది దేవాదాయ శాఖ.

# అవినీతి అక్రమాలకు కేరాఫ్ భూమన, అనుచరులు

## ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ



మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ

**తిరుపతి హెల్త్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలకు భూమన కరుణాకర్ రెడ్డి, తన అనుచరులు కేరాఫ్ అడ్రెస్ అని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి సామీజీ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి పగటి వేషాలను ప్రజలు నమ్ముతారనుకోవడం అతని భ్రమ అని, పుణ్యక్షేత్రాలు తిరిగినంత మాత్రానా హింధువు కాలేదని, ఆయన చేసిన పాపాలు పోవు అని అన్నారు. రాజకీయ ఉనికి కోసం పనికట్టుకుని తిరుమలను, టిటిడిని విమర్శించడం మానుకోవాలని లేదంటే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గత వైసిపి హయాంలో తిరుమల స్వామి వారి ఆలయంలోనే జగన్ రెడ్డి గోవిందా గోవిందా అన్నప్పుడు అప్పుడు ఎక్కడికి పోయావు కరుణాకర్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో గోవిందరాజ స్వామి దేవాలయం విమాన గోపురం పై ఉన్న విగ్రహాలను విరగొట్టి గోపురానికి గుండు కొడితే అప్పుడు ఏమి చేస్తున్నామని విమర్శించారు. వైసిపి హయాంలో తిరుమల అన్నదానంలో ప్రతి రోజు అన్నం ముద్దలు ముద్దలుగా భక్తులకు పెడుతూ ఉంటే ఆ అన్నం తినకుండా సగంలోనే భక్తులు లేచి వెళ్ళిపోయే వాళ్ళు అప్పుడు ఎక్కడికి పోయావ్ అని అన్నారు.

తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి మించి విశాఖ శారద పీఠం వారు భవనం ఎత్తు కడితే అప్పుడు ఏమి చేస్తున్నావని ప్రశ్నించారు. తిరుమల హుండీ సొమ్ముకు కన్నం వేసి 100 కోట్లు పైగా దోచు కున్న సివి రవి కుమార్ వ్యవహారం బయటపడి నప్పుడు అప్పుడు ఎక్కడికి వెళ్ళావు సెటిల్‌మెంట్ చేశావా అని ఎద్దేవా చేసారు.

వైసిపి హయాంలో తిరుమల శేషాచలం కొండల్లో ఎర్రచందనం చెట్లు దోచుకునప్పుడు అప్పుడు ఏమి చేస్తున్నావని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి క్రైస్తవుడని, తన కుమార్తెను క్రిస్టియన్ మత సంప్రదాయం ప్రకారం ఓ క్రైస్తవుడికి ఇచ్చి వివాహం జరిపిం చారని హిందుత్వం గురించి తిరుమల గురించి మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లించి నట్లు ఉందని అన్నారు. ఇప్పటికైనా టిటిడి మీద విమర్శలు చేయడం మానుకో లేదంటే తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఆయన తెలిపారు.



## కర్నూలుకు చేరుకున్న డిజిపి

### మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**కర్నూలు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ఈనెల 16 తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై మంగళవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కర్నూల్ నగరంలోని బి.క్యాంప్ దగ్గర ఉన్న పోలీసు అతిథి గృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఏపీ రాష్ట్ర డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు.

## ఎక్సైజ్ సురక్ష యాప్ బీర్స్‌కు వర్తించదు: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** బీర్స్ పై ఎక్సైజ్ అడ్డీసివ్ లేబుల్స్ ఇవ్వబడలేదని, బీర్స్ పై ఉన్న క్యూఆర్ కోడ్ యాప్‌కు సంబంధం లేకుండా, బీర్ కంపెనీలు స్వయంగా ఇస్తున్నాయని, ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ బీర్స్ కు వర్తించదని మంత్రి కొల్లు రవీంద్రచేసారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ కేవలం మద్యం సీసాలకు మాత్రమే వర్తిస్తుందని , బీర్స్‌కు ఈ యాప్ ఉపయోగపడదని వివరించారు. బీర్స్ నకిలీగా తయారు చేయడం అత్యంత అరుదైనది కాబట్టి, ఈ రకమైన పర్యవేక్షణ అవసరం లేకపోతోంది.ఇక ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, డైరెక్టర్ చామకూరి శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తదితర అధికారులు వర్చువల్ గా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డెప్యూటీ కమిషనర్ల నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు అందరూ ఫీల్డ్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల వచ్చిన నకిలీ మద్యం ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ చట్టాల అమలులో నిరక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేదా అనధికారికంగా మద్యం విక్రయించే కేంద్రాలు


ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి వివరిస్తున్న మంత్రి రవీంద్ర

ఎక్కడా ఉండకూ డదని, వాటిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి సూచించారు. ఎక్సైజ్ డైరెక్టర్ చమకూరి శ్రీధర్ ఈ సందర్భంగా ఏపీ ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించారు. లైసెన్సుదారులు ఈ యాప్‌ను వెంటనే ఇన్‌స్టాల్ చేసి యాక్టివేట్ చేయాలని ఆయన సూచించారు. అక్టోబర్ 16 నుండి రాష్ట్రంలోని అన్ని రిటైల్ లిక్కర్ విక్ర యాలు తప్పనిసరిగా ఏపీ ఎక్సైజ్ సురక్ష (రిటైలర్) యాప్ ద్వారా మాత్రమే జరగాలి, ప్రతి మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి దాని నిజమైనదా కాదా అనేది నిర్ధారించాలి అని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రభుత్వం పారదర్శకత, వినియోగదారుల భద్రత, నకిలీ మద్యం నిర్మూలన కు కట్టుబడి ఉందని, సాంకేతిక ఆధారిత చర్యలతో ఎక్సైజ్ శాఖ పనితీరును బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన పలు బార్లు తనిఖీ చేసారు.ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి వివరించారు.

# తిరుమల సమాచారం

## 30న తిరుమలేశునికి పుష్పయాగం: ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ గురువారం పుష్పయాగమహోత్సవం ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. 29వతేదీ సాయంత్రం అంకురార్పణ జరగనుంది. పుష్పయాగంరోజు ఆలయంలో ఉదయం రెండవ అర్చన, రెండవ గంట,నైవేద్యం అనంతరం ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి సంపంగి ప్రాకారంలోని కల్యాణమండపానికి వేంచేపు చేస్తారు, అక్కడ విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. 30వతేదీ మధ్యాహ్నం 1గంట నుండి చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, కనకాం బరాలు, జాజి,రోజా,తామర, మల్లి, వృక్షి, బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆరురకాల ఆకులతో 12రకాల పుష్పాలతో ఉత్సవమూ ర్తులకు



పుష్పాలు, పత్రాలతో పుష్పయాగం నిర్వహిస్తారు.సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయమాడవీదుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆ రోజు ఆర్జితసేవలు తిరుప్పావడ, కల్యాణో త్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి. వేకువజామున తోమాల,అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.29వతేదీ బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది.

## నవంబరు17నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,అక్టోబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** సిరులతల్లి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబర్ 17వతేదీ నుండి 25వతేదీ వరకు తొమ్మిదిరోజులపాటు వార్షిక కార్తీకమాస బ్రహ్మోత్సవాలు వేడుకగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 16వతేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. నవంబర్ 11న ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు అమ్మవారి వాహనసేవలు ఊరేగింపు జరుగుతుంది. అమ్మవారి కార్తీక




### నవంబర్ 17నుండి బ్రహ్మోత్సవాలు

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 17 సోమవారం | ధ్వజారోహణం | చిన్నశేషవాహనం |
| 18 మంగళవారం | పెద్దశేషవాహనం | హంసవాహనం |
| 19బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 20 గురువారం | కల్పవృక్షవాహనం | హనుమంతవాహనం |
| 21 శుక్రవారం | పల్లకీఉత్సవం | గజవాహనం |
| 22శనివారం | సర్వభూపాలవాహనం, | స్వర్ణరథం (సాయంత్రం) గరుడవాహనం |
| 23 ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 24 సోమవారం | రథోత్సవం | అశ్వవా హనం |
| 25 మంగళవారం | పంచమీతీర్థం, | ధ్వజావరోహణం |

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్‌తో కలసి సమావేశమై సమీక్షించారు. కాగా బ్రహ్మోత్స వాల్లో ఎంతో విశిష్టతవున్న గజవాహనం శుక్రవారం జరగనుండటం, చివరగా పంచమీతీర్థం మంగళవారం అత్యంత ప్రధానమైన రోజులు. భద్రతపరంగా, భక్తులకు సౌకర్యాలపై రాజీలేని ధోరణితో పనిచేయాలని నిర్ణయించారు.



## పనిచేసేవారికే గుర్తింపు

### వైసిపి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీలో ఉత్సాహంగా పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందని, ప్రాధాన్యత ఇవ్వాలని వైసిపి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ రాష్ట్ర కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ పదవులను బాధ్యతగా భావించి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నకిలీ మద్యంపై సిఎం చంద్రబాబు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తప్పుల మీద తప్పులు చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని, ప్రతి అనుబంధ విభాగాన్ని వాడుకోవాలని తెలిపారు. నియోజకవర్గం, పార్టీ కేంద్ర కార్యాలయానికి కళ్లు, చెవుల్లా పనిచేయాలన్నారు. మద్యం కల్తీ జరుగుతోందని, బెల్టుషాపులు విచ్చలవిడిగా ఉన్నాయని, వాటిని అరికట్టకుండా వైసిపిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. ఇక కేతిరెడ్డి నకిలీ మద్యం వెనుక ప్రభుత్వ పెద్దలు ఉన్నారని, అందుకే కేసు విచారణ సక్రమంగా జరగడం లేదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విమర్శించారు. కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలన్నారు. నకిలీ మద్యం కేసులో టిడిపి నేతలు అడ్డంగా దొరికా రని, పొంతనలేని ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు.

## బొల్లా వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సీరియస్..

### మహిళలకు క్షమాపణలు చెప్పకుంటే తీవ్రంగా పరిగణిస్తాం

### హెచ్చరించిన డాక్టర్ రాయపాటి శైలజ

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలను కించపరిచే విధంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలు చేయడాన్ని ఖరాష్ట్ర మహిళా కమిషనఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. "ఆడవాళ్ళంతా తాగుబోతులు" అన్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలపై మంగళవారం మీడియా కథనాలు దుమారం రేగాయి. ఈ వ్యవహారంపై మహిళా కమిషన్


చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

మీడియాతో మాట్లాడి తీవ్రంగా స్పందించారు. మహిళలను అవమానపరుస్తూ చేసిన ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మచ్చగా చెప్పారు. అలాగే, ఆయన దిగజారుడు మాటల్ని బట్టి బొల్లా బ్రహ్మనాయుడుకి మహిళల పట్ల ఉన్న చులకన భావం అర్థమవుతుందన్నారు. మహిళలను అగౌరవపరిచినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిన నైతిక బాధ్యత బ్రహ్మనాయుడు పై ఉందన్నారు. అలా చేయకుంటే మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని రాయపాటి శైలజ హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల మాటలు ప్రజలు ఆదర్శవంతంగా స్వీకరించేలా ఉండాలి తప్ప అసహ్యించుకునేలా ఉండరాదని హితవు చెప్పారు. సంస్కారవంతులెవరూ బొల్లా బ్రహ్మనాయుడు మాదిరిగా మాట్లాడరని చెప్పారు. మహిళలను అవమానించే నాయకులు ప్రజాసేవకు అనర్హులని రాయపాటి శైలజ అన్నారు. ఒక మహిళపై ఎవరైనా వ్యాఖ్యలు చేసే ముందు వారింట్లో తల్లి, చెల్లి, భార్య, నిత్యం పూజించే దేవత కూడా మహిళనే అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. మహిళల గౌరవాన్ని దెబ్బ తీసే ప్రతీ వ్యాఖ్యను కూడా కమిషన్ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. మహిళల్ని తూలనాడుతూ వ్యాఖ్యలకు పాల్పడే రాజకీయ నేతలపై నిఘాపెట్టి ప్రభుత్వ పెద్దలు సైతం ఇలాంటి విషసంస్కృతిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ గుర్తుచేశారు.

## తిరుమల పోలీసుల సేవలు భేష్



**తిరుమల, అక్టోబరు 14ప్రభాతవార్త ప్రతి నిధి:** తిరుమల అన్నదానంభవనం క్యూలైన్లో భక్తుడు చరవాణీలు చోరీకి గురవడం, దీనిపై పోలీసులు సకాలంలో స్పందించి పట్టుకోవడం ఆనం దం కలిగించిందని భక్తుడు తెలిపారు. బమ్మిడి అరుణ్ కుమార్ భక్తుడు ఈనెల 10వతేదీ తిరుమలకు వచ్చాడు.. తిరుమలలో స్వామివారి దర్శనానంతరం చరవాణీలు తీసుకుని అన్నదానం భవనం క్యూలైన్లోకి వెళ్ళాడు. ఆ సమయంలో తనజేబులోని చరవాణీలను ఎవరో చోరీచేశారు. ఆరోజు మధ్యాహ్నం వెంటనే సిసిటివి కమాండ్ కేంద్రానికి వెళ్ళి పిర్యాదు చేశాడు.వివరాలు తెలపడంతో తిరుమల 1టౌన్ పోలీసులు ఏఎస్ఐ ఆనంద్, కానిస్టేబుల్ అశ్రద్ధ చేయకుండా సాంకేతికతతో నైపుణ్యంతో పోగొట్టుకున్న చరవాణీలను సాయంత్రానికి రికవరీ చేశారని భక్తుడు టిటిడికి రాసిన లేఖ మంగళవారం చేరింది. ఆ లేఖలో పోలీసుల స్పందన,

### భక్తుని అభినందనలు

సాయం కృతజ్ఞత లుతో ధన్యవాదాలు తెలిపాడు.

## మహారాష్ట్రలో చిక్కిన ఆంధ్రా వాంటెడ్ క్రిమినల్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాత వార్తప్రతినిధి:** దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఓ వాంటెడ్ క్రిమినల్ పోలీసులకు చిక్కాడు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు మహారాష్ట్ర ఏటీఎస్ సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నిందితుడిని సోమవారం అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని అధికారులు మంగళవారం వెల్లడించారు. నిందితుడు తౌసిఫ్ షేక్‌పై ఆంధ్రాలో పలు కేసులు ఉన్నాయి. తీవ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ అతడు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని అధికారులు తెలిపారు. నిందితుడికి కొంతమంది విదేశీ పౌరులతోనూ సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసులోఅతడు వాంటెడ్ నిందితుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న షేక్ గురించి ఇటీవల ఆంధ్రప్రదేశ్ పోలీసులకు లీడ్ దొరికింది. దీంతో వారు మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) కు సమాచారమిచ్చారు. అనంతరం రెండు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి మాలేగావ్‌లో నిందితుడని అరెస్ట్ చేశారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసంలో మంగళవారం ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో రేమాండ్స్ గ్రూప్ అధినేత ,ఎండి గౌతమ్‌సింఘా నియా, ఎన్జీఓ అధ్యక్షుడు విద్యాసాగర్, ఎస్పీ బాలుసతీమణి సావిత్రి బాలసుబ్రమణ్యం, ముంబై సినీదర్శకుడు మధు ర్భండార్కర్, ఎంపిమాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

### ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా

## తిరుపతి, విశాఖపట్నంలను గుర్తించండి

### పర్యాటక మంత్రుల సమావేశంలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మంత్రి కందుల వినతి

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ పర్యాటక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరింత కేంద్ర సహకారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం ఏపీలోని తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్‌లోని ఓ హోటల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు. కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో జరుగుతున్న సమావేశంలో ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడిచిన 15 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మిషన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖపట్నం, తిరుపతిలను ప్రధాన గమ్యస్థానాలుగా ప్రతిపాది స్తున్నా మని, ఈ ప్రాంతాలు తమ రాష్ట్ర వైవిధ్యాన్ని, సంసిద్ధతను, అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిబింబింవజేస్తాయని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ 2025 -26 పేరా సముద్రతీర, మెరైన్ గమ్యస్థానంగా విశాఖ,అధ్యాత్మిక, సాంస్కృతిక గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధిం చడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టు బడి ఉందని మంత్రి ప్రకటించారు. ఈ సం దర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాలను అభివృద్ధి చేయ దానికి ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చిం చడానికి ఏర్పాటు చేసిన ఈ చారిత్రాత్మక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వంగా భావిస్తున్నా న్నారు.

ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-29 నూతన పర్యాటక విధానం ప్రకటించిందని తద్వారా సమగ్ర, పెట్టు బడి ఆధారిత విధానాన్ని అవలం బిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. గడిచిన 15 నెలల్లో దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో పాటు తాజ్, ఐటీసీ, ఒబెరాయ్, హిల్టన్, లెమన్ ట్రీ వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్లతో కూడిన 21 హోటల్ మరియు రిసార్ట్‌ప్రాజెక్టులను ఏపీకి వచ్చేలా ఆకర్షించామన్నారు. రూ.4,500 కోట్లతో ఈ ప్రాజెక్టుల ద్వారా ఇప్పటివరకు 18,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టించామన్నారు. అంతేగాక గ్రామీణ, గిరిజన పర్యాటక సర్క్యూట్‌లలో 10,000 హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీకి ప్రత్యేకమైన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్) నమూనా ద్వారా పర్యాటక గమ్య స్థానాల అభివృద్ధిని ఏకీకృతం చేస్తున్నామని తెలిపారు. తద్వారా స్థానిక సంఘాలు, వ్యాపారవేత్తలు, అంతర్జాతీయ భాగస్వాములను ఒకే వేదికపై తీసుకువచ్చి కలిసి పని చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు.2029 నాటికి పర్యాటకరంగం రాష్ట్ర జీవీఏలో వాటాను 4.6 నుండి 8 కు పెంచడం, 5లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించడం, 50,000 హోటళ్లను ఏర్పాటు చేసే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. భారతదేశపు తొలి ఓషనేరియం, మెరైన్ ఎక్స్‌పీరియన్స్ పార్క్‌గా తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి కందుల

## రోడ్లపైకి 190కొత్త 108 వాహనాలు

### గోల్డెన్ అవర్‌లోగానే ఆస్పత్రులకు తరలింపు

### వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**సచివాలయం,అక్టోబరు 14,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 190కొత్త 108 అంబులెన్సులను రోడ్లపైకి తీసుకురాబోతున్నట్లు వైద్యఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.దీంతో రోడ్డు,ఇతర ప్రమాద క్షతగాత్రులను ఇప్పటికంటె మరింత వేగంగా ఆస్పత్రులకు తరలించేందుకు వీలుకలుగుతుంది.కూటమి ప్రభుత్వం టెండరు నిబంధనలల్లో పేర్కొన్న ప్రకారం సిద్దమైన ఈ కొత్త అంబులెన్సులను త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు.గత ప్రభుత్వ హాయాంలో డొక్కు,తుక్కుగా తయారై తరచూ మరమ్మత్తులకు గురవుతున్న అంబులెన్సులను తొలగించి, వాటి స్థానంలో కొత్త అంబులెన్సులను నడపనున్నారు.దీంతో గోల్డెన్ అవర్‌లోనే రోడ్డు,ఇతర ప్రమాద క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో వైద్యం అందుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ వింగ్స్

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాత వార్తప్రతినిధి:** విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 23వ డివిజన్ కార్పొరేటర్ టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి పాల్గొన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చాయని రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ జీరో పర్సెంట్ లేదా 5% లేదా 12% మరియు 18% కలిగి ఉన్నాయని 99%వస్తువులు పన్ను రహితంగా ఉన్నాయని గతంలో ఉన్న స్లాబులు తగ్గించారని ఈ జీఎస్టీ రేట్లు తగ్గింపు వల్ల ప్రతి కుటుంబానికి చాలా వరకు ఆదా అవుతుందని వ్యాపారులకు అమ్మకాలు పెరుగుతాయని పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ సూపర్ జీఎస్టీ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమాదేవి,డివిజన్ అధ్యక్షులు చింతా దుర్గారావు,ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి కోటి,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ
అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093

**స్వాధీనతా ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))**

ఇదిలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (చట్టం) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNGUNLAP-01190008329, LNGUNLAP-01190008330 | 1. గఫూర్ షేక్ (రుణగ్రహీత) 2. బీబీజాన్ షేక్ (సహ-రుణగ్రహీత) 3. నాగూర్ షరీఫ్ షేక్ (సహ-రుణగ్రహీత) 4. అఫ్జా షేక్ (సహ-రుణగ్రహీత) | రూ.9,79,145/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై తొమ్మిది వేల ఒక వంద నలభై అయిదు మాత్రమే) తేది: 10-జూన్-2025 | 14-10-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి వున్నది : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట పట్టణం వద్ద నరసరావుపేట మునిసిపల్ పరిధి, నరసరావుపేట ఉప-జిల్లా పరిధిలోని, మొహమ్మదీయ కాలనీ, నరసరావుపేట మునిసిపల్ పాత వార్డ్ నం.4, కొత్త వార్డ్ నం. 10, పాత సర్వే నం. 351/E a2h2 TS.No. 1530, ఇం.నం: 8-8-21/1, 59 1/4 చ.గ. యొక్క విస్తీర్ణం, ఆర్‌సిసి ఇల్లు, గ్రౌండ్ ఫ్లోర్ 500చ.అ. కలిగివున్న ఆస్తి మొత్తం అదంతా. ఈ క్రింది విధంగా సరిహద్దులు కలిగివుంది: తూర్పు : మల్లాల గురవయ్య మరియు ఇతరుల స్థలం 7.8 1/2, పడమర : మునిసిపల్ బజార్ 16.10 1/2, ఉత్తరం : షేక్ జానీ బీ యొక్క ఇంటి గోడ మరియు జాయింట్ గోడ 66.0, దక్షిణం : షేక్ మహబూబ్ సుభానీ యొక్క ఇంటి గోడ మరియు జాయింట్ గోడ 56.0.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNGUN0HL-06230032361 | 1. నాగార్జున నటరాజు చింతిరాల (రుణగ్రహీత) 2. శ్రావణి ఏసుబర్ల (సహ-రుణగ్రహీత) | రూ.6,53,410/- (రూపాయలు ఆరు లక్షల యాభై మూడు వేల నాలుగు వందల పది మాత్రమే) తేది: 17-జూన్-2025 | 14-10-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి వున్నది : రావిపాడు గ్రామం, రావిపాడు గ్రామ పంచాయత్, నరసరావుపేట మండలం, నరసరావుపేట RD, పలనాడు జిల్లా, విస్తీర్ణం: 112-44 చ.గ.లు సర్వే ఇం.నం. 326/1, కలిగివున్న ఆస్తి మొత్తం అదంతా. ఈ క్రింది విధంగా సరిహద్దులు : తూర్పు : ఇండ్ల నాగేశ్వరరావు ఇల్లు 46 అ.లు, పడమర : చింతిరాల యువరాజు ఇల్లు 46 అ.లు, ఉత్తరం : పంచాయత్ రోడ్ 22 అ.లు, దక్షిణం : పొన్నలగడ్డ చినలాజర్ స్థలం 22 అ.లు ఈ పై సరిహద్దులలో 112-44 చ.గ. విస్తీర్ణం యొక్క స్థలం నిర్మాణం ఆర్‌సిసి బిల్డింగ్ నిర్మాణం క్రింద అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో.

ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్
తేదీ : 15.10.2025
సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున


బంగారంలోని ప్రతికణానికి విలువ ఉన్నట్టే, జీవితంలోని ప్రతిక్షణానికి విలువ ఉంది.

-జార్జి ఇలియట్

# పశ్చిమాసియా పరవశం!


ఇప్పుడక్కడ తుపాకీ పేలుళ్లు, మిస్సైళ్ల గర్జనలు వినపడవు. కనపడేవన్నీ ఉద్విగ్న సన్నివేశాలు. ఆత్మీయ పలకరింపుల మధ్య ఇజ్రాయెలీ బందీల ఆనందబాష్పాలు, హమాస్ చెర నుంచి విడుదలైన ఇజ్రాయెలీలు కాని, ఇజ్రాయెల్ విడుదల చేసిన 1968 మంది పాలస్తీనియన్‌లు ఒక్కసారిగా ఇలాంటి మధురక్షణాలను చవి చూశారు. ఇంతకాలం బందీలుగా నాలుగు గోడల మధ్య ఇక చివరి రోజులేననుకున్న తరుణంలో ఒక్కసారిగా వారిలో కాంతిరేఖ ప్రసరించింది. నవోదయం వెలుగు చూసింది.738 రోజులు చీకట్లో మగ్గినవారు ఇప్పుడు స్వేచ్ఛాజీవులు. పశ్చిమాసియాలో శాంతికపోతాలు ఎగురు తున్నాయడానికివే సాక్షీభూతాలు. ఈసారి యుద్ధవిరమణ తంత్రంలో శ్వేతసౌధాధినేత ట్రంప్‌దే పైచేయి. ఎవరేమ నుకున్నా హమాస్, ఇజ్రాయెల్‌ల మధ్య సంధి కుదర్చడ మంటే మాటలు కాదు. ఇరుపక్షాల వారు ఒకరిపై ఒకరు రగిలిపోతున్నారు. వారి మధ్య కుదిరిన శాంతి ఒప్పందాలలో భాగంగా తొలిదశలో ఇరుపక్షాలు సోమవారం బందీలను పరస్పరం విడుదల చేశాయి. సజీవంగానైనా, నిర్జీవంగానైనా సరే 'మా వాళ్లు మాక్కావాలన్న' ధోరణిలో ఇజ్రాయెల్ పట్టుపట్టడంతో తొలి విడతగా తమ ఆధీనంలో ఉన్న 20మందిని సజీవంగా గాజా మూడు ప్రాంతాల నుంచి రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించింది. పాలస్తీనా ఖైదీల విడుదల ప్రక్రియ కూడా సజావుగానే సాగింది. ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న వెస్ట్ బ్యాంక్‌లోని పలు జైళ్లలో బందీగా ఉన్న పాలస్తీనియన్లు తమ ఆత్మీయులను కలుసుకోగలరు. ఈ శాంతి ఒప్పందం అమలయ్యే వరకు హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెలీలు కాని, ఇటు వెస్ట్ బ్యాంక్‌లో మగ్గుతున్న పాలస్తీనియన్లు కానీ తాము సజీవంగా బయటపడతామని ఏనాడూ అనుకోలేదు. ఇక మానవతాసాయం కూడా అనుకున్నట్లుగానే ఏర్పాట్లు జరిగాయి. గాజా పునర్నిర్మాణానికి సహాయం చేస్తామని, పాలస్తీనీయులు ఉగ్రవాదాన్ని, హింసను వదిలిపెట్టాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హమాస్‌ను హెచ్చరిస్తూనే ఉగ్రవాదంపై ఇజ్రాయెల్ విజయం సాధించినట్లు ప్రకటించారు. ఇరుపక్షాల మధ్య శాంతి ఒప్పందం అమలు, సయోధ్యకు సంపూర్ణ స్థాయిలో సిద్ధం చేయడం వంటి అంశాల పర్యవేక్షణకు ట్రంప్ స్వయంగా ఈజిప్టుకు హాజరవడం విశేషించదగినది. ట్రంప్ మధ్యవర్తిత్వానికి కృతజ్ఞతగా ఈజిప్ట్ పార్ల మెంట్‌లో ఆయనకు సభ్యులంతా నిలబడి ఒక్కసారిగా చప్పట్లు కొట్టారు. అదే అత్యున్నత గౌరవం. ఇది చరిత్రలోనే లిఖించదగిన విషయం. గాజా స్ట్రిప్‌ను మరుభూమిగా మార్చిన రెండేళ్ల యుద్ధానికి ఎలాగైతేనేం తెరపడింది. అది తాత్కాలికమా? శాశ్వతమా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. కాలమే నిర్ణయిస్తుంది. పాలస్తీనా ప్రాంతానికి చెందిన పాలస్తీనియన్లు విడుదలై ఊపిరి పీల్చుకుంటు న్నారు. తమ తమ ఇళ్లకు చేరుకునే సరికి అవి శిథిలమై, కూలిన భవనాలను, కూల్చినఇళ్లను చూసుకుని బావురు మం టున్నారు.గాజా, ఇజ్రాయెల్‌ల మధ్య తుది ఒప్పం దాలు కుదిరి అమల్లోకి వచ్చేవరకు శాంతినినెలకొల్పడానికి తాను కట్టుబడిఉంటానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా ప్రకటించడమే ఈ ఒప్పంద సారాంశం. నెతన్యాహు ఎంతకైనా తెగిస్తాడని ప్రతీతి. అతనే స్వీయనిర్ణయాన్ని నిర్ద్వందంగా ప్రకటించారని హమాస్ నేతలు నమ్మి ముందుకు రావడం అటుఇటూ ఇరుపక్షాలను శాంతిమార్గంలో పయనింపచేసేందుకు మార్గం సుగమమయ్యింది. ఇక ముందు గాజాను నిస్సైనికీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ శాంతి ఒప్పందా ల నేపథ్యం కనపడుతోంది. ఎవరెంతగా పోరాడారు.ఎవరి లక్ష్యాలు ఏమిటి?ఎవరు విజేతలయ్యారనేది ట్రంప్ చెప్పినంత సులభం కాదు. ఇరువర్గాలు భారీగానే నష్టపోయాయి. జననష్టం, ఆస్తినష్టాల విషయానికొస్తే ఇజ్రాయెల్ దాడుల్లో 67,800 మందిచనిపోయారు. వారిలో సగం మందికి పైగా మహిళలు, చిన్నారులే. ఇప్పటి శాంతి ఒప్పందంతో తమసొంత ప్రాంతాల్లోనే బందీలుగా ఉన్న పాలస్తీనియన్లకు స్వేచ్ఛ వచ్చినందుకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియాగుటెరస్ ఎంతో సంతోషం వ్యక్తంచేశారు. యుద్ధాలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఇకపై గాజా స్ట్రిప్ ఇజ్రాయెల్‌లు శాంతి ధామాలని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతే తప్ప ఈ దేశాల మధ్య యుద్ధానికి ప్రధాన కారణమైన 'పాలస్తీనాఅంశంపై ట్రంప్ ఏమీ మాట్లాడలేదు. దీనిపై ఎలాంటిఒప్పందమూ జరుగలేదు. కాల్పుల విరమణ అన్నది ప్రధానాంశం.అయితే గాజా పునర్నిర్మాణం కోసం సుమారు రూ. 4.7 లక్షల కోట్ల అవసరమౌతుందన్న అంచనాలు వేశారు.అన్నీ ఇజ్రాయెల్ నేతృత్వంలోనే జరుగుతాయన్నది సుస్పష్టం. కాగా 'హమా స్' దళాలకు ఎలాంటి పని చెప్పకుండా గాజాలో పాలస్తీనా భద్రతా దళాల్ని ఏర్పాటు చేయమన్నారు. అంటేపాలస్తీనా సమస్యకు పరిష్కారం లభించనట్లే! ప్రత్యేక 'పాలస్తీనా' ఏర్పాటు అన్నది హమాస్ ఆకాంక్ష. శాంతి ఒప్పందాలు స్వాగతించదగినవే. ఇరుపక్షాలు శషభిషలు లేకుండా వాటి అమలు చేయడమూ మంచిదే. గాజా అంటే అతిచిన్న ప్రాంతం.ఈయుద్ధంలో పరమ కిరాతంగా ఊచకోతకోసిన చరిత్ర ఇజ్రాయెల్‌దే. ఒకనాటి ఐక్యరాజ్యసమితి తీర్మానం మేరకు 56 శాతం భూభాగం ఇజ్రాయెల్‌ది కాగా 43 శాతం భూభాగం పాలస్తీనాకివ్వాలి. కానీ నిన్న మొన్నటి యుద్ధంలో ఇజ్రాయెల్ పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకుంది.పాలస్తీనా ప్రజల్లో అశాంతికి మూలకారణమయ్యిం ది. ఈ వివాదాలు ముగిసి పాలస్తీనాకు స్వతంత్ర దేశంగా గుర్తించబడినప్పుడే అక్కడ పూర్తిస్థాయి శాంతి నెలకొల్పినట్లవుతుంది. దానికోసం ఎదురు చూడాల్సిందే.

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనైనా ధైర్యాన్ని కోల్పోరాదు.



హెచ్.లాంగ్‌ఫెలో

మన జీవితం మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు. కానీ జీవించిన కాలాన్ని బట్టి కాదు.



షేక్ స్పియర్

## ప్రజావాక్కు



### రిజర్వేషన్ సాధనకు బీసీల కదలిక అవసరం

బీసీ సమాజం దేశంలో పెద్దసంఖ్యలో ఉన్నప్పటికీ, రాజకీయ, ఆర్థిక, విద్యారంగాల్లో ఇంకా తగిన స్థానం పొందలేకపోయింది. అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది సముచిత హక్కు. ఈ హక్కును సాధించడానికి బీసీలు ఒకటిగా కదలిక చేయడం అత్యవసరం.మొదటగా బీసీ సంఘాలు,విద్యార్థిసంఘాలు, ఉద్యోగుల సంఘాలు ఐక్యతతో ముందుకు రావాలి. ఈ సమస్యపై అవగాహన సదస్సులు, చర్చాకార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలి. ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వడం, ఎమ్మెల్యేలు, ఎంపీలను కలవడం వంటి చర్యల ద్వారా రాజకీయఒత్తిడి తీసుకురావాలి.అలాగే సోషల్ మీడియా, వార్తామాధ్యమాల ద్వారా ప్రజాభిప్రాయం మేల్కొలపాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### దారి తప్పిన వర్షం

దారితప్పిన వర్షంతో రైతులు ఆగం ఆగం అవుతున్నారు. చేతికాడికి వచ్చిన తెల్ల బంగారం దండగ దోషాలుకు అమ్ముకోవలసిన పరిస్థితిఉంది.దీనివల్ల దళారులు లాభం పొందుతారు తప్ప రైతన్నఆగం అయితుండు. క్యూమలో నింబస్ మేఘాల ప్రభావంవల్లనే ఈ పరిస్థితి దాపురించింది. బహుశా కోతుల గురించి కూడా రైతు కమిషన్ ఆలోచించే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి చెయ్యి దాటి పోయిందని అర్థం అవుతున్నది. స్వామినాథన్ కమిటీ సిఫారసులుగాల్లో కలిసిపోయాయి. 2007లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వేసిన జయంతి గోష్ కమిటీ నివేదిక బుట్టదాఖలు అయ్యింది.ఇన్ని ఒడిదుడుకుల మధ్య కూడా రైతన్నలు కాడిని నాగలిని నమ్ముకొని రేపటి ఉదయం కోసం ఎదురు చూస్తుంటారు.

- యార కొమురయ్య, అక్కపల్లి గూడెం

### రీ పట్టాలు ఇవ్వండి

రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలలో రెవిన్యూ రికార్డుల ప్రకారం కొలతలుచూసి కొనుగోలు,అమ్మకాలు జరిగిన స్థలంలో వికలాంగుల ఇడ్లస్థలాలు కబ్జాలుచేశారు. ఇటీవల కొనుగోలు చేసిన వారికి రికార్డులు చూసి ప్రభుత్వం రీ పట్టాలు ఇవ్వాలి. కాలనీ భూ సమస్యలు పరిష్కారం చేసి న్యాయం చేయాలి. రీ పట్టాలు కొనుగోలు చేసిన వారికి ఇవ్వండి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

భారతదేశం యువశక్తికి నిలయమని మనం గర్విస్తున్న తరుణంలో,విద్యాసంస్థల్లో చోటుచేసుకుంటున్న విద్యార్థుల ఆత్మహత్యలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. నేటి విద్యావ్యవస్థ కేవలంమార్కుల పరుగుపందెంగా మారి, విద్యార్థులను అపారమైన ఒత్తిడికి గురిచేస్తోంది. తల్లిదండ్రుల అధిక అంచనాలు,కోచింగ్ కేంద్రాల వ్యాపార ధోరణి, విద్యాసంస్థల్లో మానసిక సంక్షేమానికి ప్రాధాన్యత లేకపోవడం ఈ విషాదానికి ప్రధాన కారణాలు.ఈ నిశ్శబ్ద వేదనలను అర్థం చేసుకోవడంలో మన సమాజం విఫలమవుతోంది.ఐఐటీ వంటి ప్రఖ్యాత సంస్థల్లోనేఆత్మహత్యలు జరగడం మనవిద్యావ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపిస్తోంది. విద్యార్థి మానసిక ఆరోగ్యం ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించాల్సిన సమయం ఇది. ఈ మార్పు తక్షణమే రాకపోతే, దేశ భవిష్యత్తుకు తీరని నష్టం వాటిల్లుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### మహిళలకు ప్రత్యేక బస్సులుండాలి

తెలుగురాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం బాగానే ఉంది. అయితే తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి ఉచిత బియ్యం ఇచ్చినట్లు, బస్సుల్లో కూడా తెల్ల రేషన్ కార్డు ఉంటే ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తే బస్సుల్లో రద్దీ తగ్గుతుంది.ఎందుకంటే ఉచిత బస్సుఅనగానే బస్సు నిండా మహిళలునిండిపోతున్నారు.పురుషులకు కేటాయించినసీట్లను కూడా వారే ఆక్రమించుకొంటున్నారు.ప్రతి బస్సులో సగంసీట్లు మహిళలకు, మిగతా సగం సీట్లు పురుషులకు కేటాయిస్తే బస్సుల్లో గొడవలుజరగకుండా ఉంటాయి.అంతేకాకుండామహిళల కోసమే కొన్ని బస్సులునడిపితే, బస్సుల్లోరద్దీ కూడా చాలావరకు తగ్గించవచ్చు. ఈ దిశగా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నకిలీ డాక్టరేట్లతో ప్రతిభకు మకిలి!

**ఈ మధ్యకాలంలో రూ. 150 ఇస్తే చాలు ఆన్లైన్లో డాక్టరేట్ ఇస్తున్నట్టు ధ్రువపత్రాలను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. అలా ధ్రువపత్రాలను పొందినవారు వాటిని సామాజిక మాధ్యమాలలో పెట్టుకుని తెలుగు సాహిత్యాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రముఖులు ఇటువంటి నకిలీ సంస్థలు ఇచ్చే డాక్టరేట్లు, పురస్కార సభలకు వెళ్లి వారి స్థాయిని తగ్గించుకోవద్దని రచయితలు సూచిస్తున్నారు. డాక్టరేట్లు, పురస్కారం ఇచ్చేవాడి అర్హత ఏమిటి అని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇటువంటి నకిలీ సంస్థలపై ప్రభుత్వం దృష్టిపెట్టి తీవ్రస్థాయి చర్యలు చేపట్టి, వారి ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేసి ప్రతిభావంతుల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.**



షేక్ అబ్దుల్ హాకీం జాని

ఈ మధ్య కాలంలో నకిలీ డాక్టరేట్లను ప్రదానం చేసే సంస్థలు తెలుగు రాష్ట్రాలలో కలకలం సృష్టించాయి. గౌరవప్రదమైన డాక్టరేట్లను ఒక ప్రహసనంగా మార్చారు. పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోవడం ఫ్యాషన్గా మారిపోయింది. కొందరు సాహితీవేత్తలు, కళాకారులు ఏదో ఒక బిరుదును పేరుకుముందు తగిలించుకుని తమ ప్రతిభకు తార్కాణంలా వాటిని సమాజానికి చూపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని కళాసంస్థలు, సామాజిక సంస్థలు అవార్డుల పేరుతో సన్మానాలు, సత్కారాలు చేయడం తెలుగురాష్ట్రాల్లో సర్వసాధారణంగా మారిపోయింది. కొంతమంది వ్యక్తులు ఏకంగా గౌరవ డాక్టరేట్లు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గొప్పగొప్ప యూనివర్సిటీలు ఇచ్చే డాక్టరేట్లను ఆయా సంస్థలు ఎగతాళి చేసేలా డాక్టరేట్లు ఇవ్వడం మొదలు పెట్టారు. వీటికోసం ఆయా సంస్థలు ఒక్కొక్కరి నంచి రూ.20వేల నుంచి రూ.50 వేల వరకు కూడా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సంస్థలు చేసే నకిలీ డాక్టరేట్ల అమ్మకాల వ్యాపారం వల్ల సామాజిక, సాంస్కృతిక, సాహితీ, కళల రంగాల్లో సేవ చేస్తూ వస్తున్న నిజమైన సంస్థలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నకిలీ డాక్టరేట్లు ఇచ్చేవారు, తీసుకునేవారు ఇరువర్గాల వారు లాజిక్‌గా మాట్లాడుతుంటారు. ఆ సంస్థ ఇస్తుంది కాబట్టి మేము తీసుకుంటున్నామని తీసుకునే వారు చెబుతుంటే, మాకు ఐఎస్‌ఓ గుర్తింపు ఉంది. కాబట్టి మేము డాక్టరేట్లను ఇచ్చే అర్హత పొందాము, డాక్టరేట్లు తీసుకునే వారు అంగీకరిస్తున్నారు కాబట్టే మేము ఇస్తున్నాము అని ఇచ్చెనమ్మ వాయినం, పుచ్చుకోమ్మ వాయినంలో ఇరువర్గాలు మాట్లాడుతున్నారు. అసలు డాక్టరేట్ ఎలా వస్తుంది అనేమూలాల్లోకి వెళితే అనేక విషయాలు బహిర్గతమౌతాయి. వైద్య విద్యను అభ్యసించిన వారికి పేరుకుముందు డాక్టర్ అని పెట్టుకోవడానికి అర్హత ఉంది. అదేవిధంగా విశ్వవిద్యాలయాలలో అనేక సంవత్సరాలపాటు పరిశోధనలు చేసినవారు పట్టా పొందితే డాక్టరేట్ వస్తుంది. పలు రంగాలలో జీవితాంతం కృషిచేసిన వారి ప్రతిభను మెచ్చి యూజీసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు గౌరవడాక్టరేట్ ఇస్తాయి. ఈ రకమైన మూడు డాక్టరేట్లు పొందడమంటే ఆషామాషీ కాదు.అకుంఠిత దీక్షతో ఏళ్ళతరబడి కష్టపడి పనిచేస్తేనే అవి లభ్యమౌతాయి. అలా డాక్టరేట్లు పొందిన వారికి సమాజంలో ఎంతో గౌరవమర్యాదలు కూడా లభిస్తాయి. ఇటువంటి గౌరవమర్యాదలను అడ్డదారిలో పొందాలని కొందరు ప్రాకులాడుతున్నారు. కేవలం కీర్తికాంక్షతో తపించే ఇటువంటి వారి వద్ద డబ్బులు తీసుకుని కొన్ని సంస్థల వారు నకిలీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేస్తున్నారు. కీర్తి కండూతి కలవారు ఇటువంటి నకిలీ డాక్టరేట్లు కొనుక్కొని తమ పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకుని ఈ సమాజాన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు పోజులు కొడుతుంటారు. ఇటువంటి వారి బలహీనతలను తెలుసుకున్న సంస్థలు మాకు ఐఎస్‌ఓ గుర్తింపు ఉంది. మా సంస్థ డాక్టరేట్లు ఇవ్వడానికి నిజమైన అర్హతకలిగిందని నమ్మబలికి నకిలీ డాక్టరేట్లను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. దీనివల్ల విశ్వవిద్యాలయల్లో కష్టపడి చదివి నిజమైన డాక్టరేట్లు సాధించిన పరిశోధకులు, వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్లు, యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుండి ప్రతిభతో గౌరవ డాక్టరేట్లు పొందిన వారి ఆత్మగౌరవం దెబ్బతింటుంది. అటువంటి ప్రతిభగలవారి గౌరవం కాపాడాలంటే నకిలీ డాక్టరేట్లను అరికట్టవలసిన అవసరం ఉంది. ఇటువంటి సంస్థలు రూ.20 వేల నుండి రూ.50 వేల వరకు ఒక్కొక్కరి నుండి వసూలు చేసి పేరొందిన



గొప్పకళాక్షేత్రంలో వైభవంగా నకిలీ డాక్టరేట్ల ప్రదాన సభను నిర్వహిస్తున్నారు. తమాషా విషయమేమిటంటే ఇటువంటి దోపిడీ సంస్థలు అతిథులుగా పిలవగానే పద్మశ్రీ పురస్కార గ్రహీతలు మొదలుకుని, కేంద్రసాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీతలు, కళారత్న అవార్డు గ్రహీతలు, ప్రముఖులుగా ప్రశంసలందుకుంటున్నవారు సైతం ఎగబడి అతిథులుగా వెళుతున్నారు. అటువంటి వారంతా పురస్కార ప్రదాతలుగా ఉండటం వల్ల ఆ పురస్కారం చాలాగొప్పదనే భావన చూసే వారికి ఇంతమంది ప్రముఖుల చేతులమీదుగా ఈ నకిలీ గౌరవ డాక్టరేట్ అందుకున్న కలుగుతుంది. ఇదోరకమైన మాయ. వారు తమ పట్టణాలకు వెళ్ళి గౌరవ డాక్టరేట్ పొందినట్టు పత్రికలకు ప్రకటనలు ఇచ్చి తాము ప్రతిభావంతులమని సమాజానికి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఫోటోలలో ప్రముఖులు ఉండటంతో ఇది చాలా గౌరవప్రదమైన డాక్టరేట్ అని భ్రమపడి విలేకర్లు విపరీతంగా కవరేజ్ ఇస్తున్నారు. ఆ డాక్టరేట్ నకిలీది అని తెలిసేలోపు అందుకున్న వారు ప్రతిభావంతులుగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు.ఇటువంటి నకిలీ డాక్టరేట్ల ప్రదాన కార్యక్రమానికి ప్రముఖులు వెళ్ళడం మానుకుంటేనే వీటిని అరికట్టడానికి అస్కారం ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. మంచి, చెడు విజ్ఞత తెలిసిన విద్యాధికులు కూడా అనాలోచితంగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని నకిలీ డాక్టరేట్లకు ఎక్కడలేని గుర్తింపును ఇస్తున్నారు. కాబట్టి ఇటువంటి సంస్థలు ప్రముఖులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించినప్పుడు 'ఇవి నకిలీ డాక్టరేట్లు, వీటిని ప్రదానం చేయడం తప్పు' అని నిర్వాహులను మందలించవలసిన బాధ్యత వారిపై ఉంది. ముఖ్య అతిథులుగా వెళ్ళి పేపర్లో ఫోటోలు వేయించుకుందామని భావిస్తే తమ ప్రతిష్ఠ కూడా దిగజారిపోతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మాకు ఐఎస్‌ఓ గుర్తింపు ఉంది కాబట్టి మా సంస్థ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయడానికి అర్హత పొందిందని కొన్ని సంస్థలవారు బుకాయిస్తున్నారు. ఈ నేపథ్యలో ఐఎస్‌ఓ అంటే ఏమిటో తెలుసుకుందాం.


**ఐఎస్‌ఓ అంటే ఏమిటి?**

ఐఎస్‌ఓ అంటే (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్) ఈసంస్థ స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఉన్న ఒక అంతర్జాతీయ ప్రమాణ సంస్థ. ఇది ఉత్పత్తులు, సేవలు, నాణ్యత నిర్వహణ వ్యవస్థలు ఇత్యాది వాటికి ప్రమాణాలు ఇవ్వడం మాత్రమే చేస్తుంది. ఐఎస్‌ఓ9001 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఐఎస్‌ఓ 14001 ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్. ఇలాంటి వాటి ద్వారా ఒక సంస్థ పని నాణ్యత, విధాన పద్ధతులు సరైనవా అనిమాత్రమే నిర్ధారిస్తారు.అంతే కానీ ఐఎస్‌ఓ ఎప్పుడూ విద్యా అర్హతలు ఇవ్వదు. డాక్టరేట్లు ఇవ్వవడానికి అనుమతి అంతకన్నా ఇవ్వదు. ఐఎస్‌ఓ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ అది విద్యా గుర్తింపు కాదు. నిజమైన డాక్టరేట్లను యూజీసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్‌యూనివర్సిటీలు, విదేశీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలుమాత్రమే చట్టబద్ధమైన డాక్టరేట్లు ఇవ్వగలవు. కులం బలంగా పని చేస్తున్న ఈ రోజుల్లో మతపరమైన డాక్టరేట్లు ఇచ్చేవారు ఒక అడుగు ముందుకు వేసి పద్యకవులు, వచన కవులకు కూడా డాక్టరేట్లు ఇవ్వడం ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలలోని పలురంగాలలో ప్రతిభావంతులకుడాక్ట రేట్లు ఇస్తున్నామని కొన్ని విదేశాలకు చెందిన విశ్వవిద్యాల యాలు సైతం హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతా లలో ఒకరోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆసక్తి ఉన్న వంద మందిని సేకరించి ఒక్కొక్కరి నుండి రూ.50 వేలువసూలు చేసి అట్టహాసంగా కార్యక్రమాన్ని జరిపిగౌరవ డాక్టరేట్లు ఇస్తున్నారు. ఈ విధంగా వారు ఒక్కరోజు నిర్వహించిన కార్యక్రమానికిగాను రూ. 50లక్షలు సంపాదించుకుంటున్నారు.ఆ విశ్వవిద్యాలయానికి గుర్తింపు ఉందో?లేదో ఎవరు చూడరు. రూ.50 వేలు చెల్లించి గౌరవ డాక్టరేట్ తెచ్చేసి సమాజంలో రాత్రికిరాత్రి పేరుప్రఖ్యాతులు సంపాదించుకోవాలనే తపన తప్ప వీరివల్ల సమాజానికి ఎటువంటి ఉపయోగం లేదని గ్రహించలేకపోతున్నారు. ఇలా నకిలీ డాక్టరేట్లు ఇచ్చే సంస్థలు తెలుగు రాష్ట్రాలలో చాలా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో రూ. 150 ఇస్తే చాలు ఆన్లైన్లో డాక్టరేట్ ఇస్తున్నట్టు ధ్రువపత్రాలను పప్పుబెల్లాలవలే పంచేస్తున్నారు. అలా ధ్రువపత్రాలను పొందినవారు వాటిని సామాజిక మాధ్యమాలలో పెట్టుకుని తెలుగు సాహిత్యన్ని తామే ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రముఖులు ఇటువంటి నకిలీ సంస్థలు ఇచ్చే డాక్టరేట్లు, పురస్కార సభలకు వెళ్ళి వారి స్థాయిని. తగ్గించుకోవద్దని రచయితలు సూచిస్తున్నారు. డాక్టరేట్లు, పురస్కారం ఇచ్చేవాడి అర్హత ఏమిటి అని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇటువంటి నకిలీ సంస్థలపై ప్రభుత్వ దృష్టిపెట్టి తీవ్రస్థాయి చర్యలు చేపట్టి, వారి ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేసి ప్రతిభావంతుల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ఆపలేమా?

కామిడి సతీష్ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలు శృతిమించి పోతున్నాయి.గతంలో పలువురు పేదమహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రోఫైనాన్స్‌లు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారిపాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్స్‌లను ఉమ్మడి ఆంధ్రప్రదేశలో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజుకున్న మైక్రో ఫైనాన్స్‌లు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీవారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్స్‌ల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాలలో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థికక్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ప్రారంభంలోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణ వాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు,రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్స్‌లు విజృంభిస్తున్నాయి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రోరుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్స్‌ల ఏజెంట్లు



పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిలు తిరుగుతున్నారు. 10మందితో సంఘాలు ఏర్పాటు చేయించి రుణ మంజూరు తంతును పూర్తిచేసి వారంవారం రుణ వాయిదాలను వసూలు చేస్తున్నారు. మొదటి విడతగా ఒక్కో సభ్యురాలికి రూ. 30వేల మైక్రోరుణం మంజూరు చేస్తూ క్రమేపీ రుణ పరపతిని పెంచుతున్నారు. అంతేకాక ఆస్తులపై మార్టిగేజీ లోన్లు కూడా ఇస్తున్నారు. దీంతో పలువురు మహిళలు సంఘాలుగా ఏర్పడిన స్తోమతకు మించి మైక్రోరుణాలను స్వీకరిస్తూ చెల్లించలేక చతకిలపడుతున్నారు.రుణవాయిదా చెల్లించే రోజున ఇంటికి తాళం పెట్టి వెళ్తున్న సందర్భాలు, ఫోన్‌లో అందుబాటులో ఉండని పరిస్థితులు పెరుగుతున్నాయి.దీంతో సంఘం మిగతా సభ్యులు, మైక్రో ఫైనాన్స్ ప్రతినిధులు సభ్యురాళ్ల ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గతంలో రుణగ్రహీతలు అయిన సభ్యురాళ్ల మరణిస్తే రుణ చెల్లింపు జరిపే వరకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉండేవి. నేడు కూడా అలాంటి దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదాలున్నాయని పలువురు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లా డివిజన్,మండలకేంద్రాల్లో వేలాది మైక్రో ఫైనాన్స్‌లు వున్నాయని చెన్నయి రాష్ట్రం నుండే కార్య కలాపాలు నిర్వహిస్తూ ఉన్నాయి.రూ.30 వేల నుంచి రూ.2లక్షల వరకు ఇస్తున్న రుణాలను 48 వారాల్లో సమ వాయిదాలతో చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క వాయిదా చెల్లింపులో ఆలస్యం జరిగినా భారీ జరిమానాతో వసూళ్ల చేస్తున్నారు.సకాలంలో వాయిదాలు చెల్లించని రుణగ్రహీతల పరువును బజారులో నిలదీస్తున్నారు. ఈ క్రమంలో మైక్రో ఫైనాన్స్‌లను నిషేధించాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.లేనిపక్షంలో పలు పేదకుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. అవగాహన రాహిత్యం, ఆర్థిక అవసరాల కోసం అధికవడ్డీతో రుణాలుతీసుకుంటున్న పలువురు మహిళలు వాయిదాలు చెల్లించలేక మొహం చాటేస్తున్న పరిస్థితి ఉంది.స్తోమతకు మించి రుణాలు మంజూరు జరుగుతుండడంతో తిరిగి చెల్లించలేక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం స్పందించకుంటే త్వరలోనే గత దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదం ఉంది. ●

# రెవెన్యూ వ్యవస్థలో పర్యవేక్షణ అవసరం

తరిగోపుల నారాయణస్వామి

ప్రస్తుత కాలంలో మన సమాజంలో ఎదురవుతున్న సమస్యలలో ఒకటి రెవెన్యూ వ్యవస్థలో నెలకొన్న అవ్యవస్థలు. సాధారణ ప్రజలు తమ హక్కుల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిస్సహాయ స్థితిలో పడుతున్నారు. ప్రభుత్వం పౌరుల సేవ కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాలు కొంతమంది బలవంతుల ఆధీనంలోకి వెళ్లినట్లు అనిపిస్తోంది. సత్యం చెప్పాలంటే, ప్రజలకు సహాయం చేయాల్సిన కొందరు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. గ్రామాల్లో భూములపై హక్కుల నిర్ధారణ, వారసత్వ హక్కులు, సర్వే వివరాలు వంటి ప్రాథమిక సేవలు సకాలంలో అందుబాటులో ఉండాలి. కానీ వాస్తవంలో ఇది చాలా అరుదుగా జరుగుతోంది. ప్రజలు దరఖాస్తులు వేసినా నెలల తరబడి సమాధానాలు రాకపోవడం సాధారణ విషయంగా మారింది. కొన్నిసార్లు ఫైళ్లను కావాలనే ఆపివేయడం కూడా జరుగుతోందన్న అనుమానం ప్రజల్లో ఉంది. గ్రామస్థాయిలో భూ సమస్యలు చిన్న చిన్న అపార్థాల వల్ల పెద్ద సమస్యలుగా మారిపోతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ వ్యవస్థలోని సిబ్బంది తగిన సమయానికి చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. దాంతో సమస్యలు పెరిగి కోర్టుల దాకా వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. సాధారణ ప్రజలకు ఇది చాలా భారంగా మారుతోంది.రీ సర్వే పనులు చేపట్టినప్పటి నుండి చాలా చోట్ల భూముల సరిహద్దులు తప్పుగా నమోదు చేయబడటం, పాత రికార్డులతో కొత్త వివరాలు సరిపోలకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజలు తమ పూర్వీకుల నుండి వస్తున్న భూములకు కూడా హక్కులు నిర్ధారించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. భూములపై హక్కుల నిర్ధారణలో కొంత మంది బలవంతులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. నిజమైన హక్కుదారుల కంటే బలమైన సంబంధాలు కలిగిన వారు తమ ఆధీనంలో పత్రాలు మలుచుకుని, అసలు హక్కుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ పరిస్థితి గ్రామీణ ప్రజల్లో న్యాయం మీద నమ్మకాన్ని తగ్గిస్తోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా పలు అవ్యవస్థలు చోటు చేసుకుంటున్నాయి. ఒక భూమి పై రెండు మూడు రకాల పత్రాలు



తయారు అవుతున్న సంఘటనలు తరచూ వినిపిస్తున్నాయి. ఇది ప్రజల్లో భయాన్ని కలిగిస్తోంది. భూమి కొనుగోలు చేసిన తర్వాత కూడా తామే నిజమైన యజమానులమా కాదా అన్న అనుమానం వారికి మిగిలిపోతోంది. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం ఒక పెద్ద సమస్యగా ఉంది. ఒక సాధారణ సర్టిఫికెట్ పొందడానికి కూడా వారాల తరబడి తిరగాల్సిన పరిస్థితి. ఆన్లైన్ వ్యవస్థలు వచ్చినప్పటికీ వాటి ద్వారా పూర్తి పరిష్కారం లభించడం లేదు.సాంకేతిక లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల సిబ్బంది తీరుతో ప్రజలు భయపడి సరైన సమాచారం అడగకుండానే వెళ్లిపోతున్నారు. ప్రజాసేవకులు కావాల్సిన వారు బలవంతుల పక్షాన నిలబడి ప్రజలను వెనక్కి తగ్గేలా చేస్తున్నారనే భావన పెరుగుతోంది. సమస్యలు పెరగడానికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపం. ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల క్రింద స్థాయిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం కూడా ప్రజలలో నిరాశను పెంచుతోంది. ఈ పరిస్థితుల్లో సాధారణ ప్రజలు న్యాయం కోసం మధ్యవర్తులు, రాజకీయ నాయకులు లేదా న్యాయవాదుల సహాయం తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సమయ పరంగా, ఆర్థికపరంగా భారంగా మారుతోంది. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు తిరిగి నమ్మకం కలిగించాలంటే కఠినమైన చర్యలు అవసరం. ఫైళ్ల ఆలస్యం, తప్పు రికార్డులు, బలవంతుల ఆధిపత్యం, సిబ్బంది నిర్లక్ష్యం వంటి అంశాలను సీరియస్‌గా పరిగణించి తక్షణ పరిష్కారం చేయాలి. ప్రజలు హక్కుల కోసం అధికారులను వేడుకోవాల్సిన పరిస్థితి కాకుండా, వారు స్వయంగా సేవలు అందేలా వ్యవస్థ మారాలి. పారదర్శకత, బాధ్యత, సమయపాలన వంటి విలువలను రెవెన్యూ వ్యవస్థలో అమలు చేయాలి. ప్రజల భూముల సమస్యలు పరిష్కారమైతే సమాజంలో శాంతి, న్యాయం నెలకొంటుంది. ఈ సమస్యలను వాయిదా వేస్తే సామాజిక అసమానతలు పెరుగుతాయి. అందుకే రెవెన్యూ వ్యవస్థలో తక్షణ సంస్కరణలు అవసరం.రెవెన్యూ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. లేకపోతే బలవంతులు మాత్రమే లాభపడే పరిస్థితి కొనసాగుతుంది. అందుకే ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యలను ప్రతి పౌరుడు సీరియస్‌గా పరిగణించి, సమాజంలో న్యాయం నిలబెట్టే ప్రయత్నం చేయాలి. వ్యవస్థలో మార్పులు రావాలంటే ప్రజల అవగాహన కూడా అంతే ముఖ్యం. ●

# గుంటూరు వార్త



## ఏఎన్‌యులో సూపర్ జిఎస్‌టిపై అవగాహన కార్యక్రమం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు14, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ జిఎస్‌టి 2.0- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. వాణిజ్య విభాగంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ రెక్టర్, వాణిజ్య విభాగాధిపతి ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న తమిళనాడు మాజీ ఆదాయపు పన్ను కమీషనర్ జాన్సన్ కీలకోపన్యాసం చేశారు. భారతదేశంలో జిఎస్‌టి, ఆదాయపు పన్ను వ్యవస్థల అభివృద్ధి- నిర్మాణం అనే అంశంపై ఆయన వివరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ భారత పన్ను వ్యవస్థ చారిత్రక పరిణామాన్ని ప్రాచీన వాణిజ్యసుంకాల నుంచి ఆధునిక జిఎస్‌టి, ఆదాయపు పన్ను నిర్మాణాల వరకు వివరించారు. వ్యక్తులు, సంస్థలు, కంపెనీలు, వ్యక్తుల సంఘాలు, వ్యక్తుల సమూహాలు వంటి వివిధ చట్టపరమైన సంస్థల స్వభావం, పరిధి వాటి పన్ను విధానం గురించి స్పష్టంగా వివరించారు. జిఎస్‌టి రాకకు దారితీసిన నిర్మాణాత్మక సంస్కరణలు, పన్ను వ్యవస్థలో పారదర్శకత, సరళత, ఆదాయ సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలను విశదీకరించారు. నేరుగా, పరోక్షంగా వసూలు చేసే పన్నుల మధ్య తేడాలు, పన్ను అనుసరణ యొక్క ప్రాముఖ్యత, అలాగే డిజిటలైజేషన్ ద్వారా పన్ను పరిపాలనలో జరుగుతున్న మార్పులను వివరించారు. ఆచార్య శివరాం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పన్ను విధానాల పరిణామాలన్ని అవగాహన చేసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ నంబూరు రత్నకిషోర్, డాక్టర్ కోండ్రు సుధీర్‌కుమార్, సుమారు 150మంది విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.



## ఏఎన్‌యులో ప్రపంచ హస్తకళల దినోత్సవం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు14, ప్రభాతవార్త: ప్రపంచ హస్తకళల దినోత్సవం (వరల్డ్ క్రాఫ్ట్ డే) పురస్కరించుకుని వర్సిటీలోని లలితకళల విభాగం ఆధ్వర్యంలో హస్తకళలతో కూడిన ప్రదర్శన ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా విభాగం అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి.దేవకాంత్ మాట్లాడుతూ హస్తకళలు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో , ఆర్థిక వ్యవస్థకు తోడ్పడటంలో సృజనాత్మకతను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ ప్రదర్శనలో కొండపల్లి, ఏటికొప్పాక, చెన్నపట్నం, పిచ్‌వాయి బొమ్మలు, మంగళగిరి, ధర్మవరం, కళంకారి,చేనేత వస్త్రాలతో కూడిన హస్తకళలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు బి.శేఖర్‌బాబు, బి.జాన్ రత్నబాబు, వి.వీరయ్య, విద్యార్థులు సిహెచ్.హెలిన, చక్రిత విద్య, రేణుక, బాంధవి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## వడ్డేశ్వరంలో ఓట్లచోరీ అని ఆరోపిస్తూ...కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ

తాడేపల్లి,అక్టోబర్ 14,ప్రభాతవార్త : కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఆదేశాలతో ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్‌పార్టీ సంతకాల సేకరణ దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా మంగళశారం వడ్డేశ్వరంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ షేక్ సలీం అధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ఓట్ల చోరీపై కరపత్రాలు అందిస్తూ సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగా షేక్ సలీం మాట్లాడుతూ మా అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఓటు చోరీపై వడ్డేశ్వరంలో పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరించామన్నారు.రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం,ఈసి సరైన సమాధానం చెప్పలేదన్నారు.ఎన్నికలు స్వేచ్ఛగా,న్యాయంగా జరగాలి కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలోబిజెపి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తుందని మండిపడ్డారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు,కాపు జిల్లా కాపు సాధికారక చైర్మన్ రెమిడీ శెట్టి హనుమంతరావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ మున్నీ,తాడేపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని,తదితరులు పాల్గొన్నారు.



## కాల్‌బాయ్ వ్యాపారం ముసుగులో సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుని అరెస్టు

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : కాల్‌బాయ్ వ్యాపారం ముసుగులో సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడిని పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు.మంగళవారి ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముద్దాయి వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు.వివరాల మేరకు బాపట్ల జిల్లా,ఇంకొల్లు గ్రామానికి చెందిన చోడ చైతన్య కృష్ణ పవన్ ఇంటర్ చదివి బెంగళూరులో వంటమాస్టర్‌గా పనిచేస్తు సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది.అలా ప్రజల వద్ద కొల్లగొట్టిన డబ్బును కొంత తన స్నేహితుల బ్యాంకు ఖాతాలకు మరలించి మిగిలిన డబ్బును క్రికెట్ బెట్టింగులకు వినియోగించే వాడు.ఈ నేపధ్యంలో పట్టణంలోని ఎస్‌వీఎన్ కాలనీలో నివాసం ఉండే వ్యక్తికి సుమారు 6నెలల కిందట ఫేస్‌బుక్ మెసెంజర్‌లో శైలజ మార్ని అనే పేరుతో నిందితుడు హాయ్ అని మెసెజ్ పెట్టగా బాధితుడు కూడా హాయ్ అని రిప్లై ఇచ్చాడు.కాల్‌బాయ్‌గా వెళ్తే డబ్బులు వస్తాయని నిందితుడు చెప్పగా అందుకు బాధితుడు తన వయస్సు 68సంవత్సరాలని,తనకు ఇష్టం లేదని,మెసెజ్ గాని వాయిస్‌కాల్ కానీ చేయవద్దని ఎంత చెప్పినా వినకుండా సుమారు 10రోజులపాటు నిందితుడు మెసెజ్‌లు చేయడం వాయిస్ కాల్స్ మాట్లాడటం చేసేవాడు,కొద్దిరోజుల తర్వాత వేరే నంబరొ నిందితుడు బాధితునికి ఫోన్లు చేసి తాము పోలీసులమని,నీవు మహిళలతో అసభ్యంగా చాట్‌చేస్తున్నట్లు నీ మీద కేసు అయిందని,నిన్ను కేసు నుండి తప్పించడానికి డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పి బెదిరించేవాడు అలాగుఏ నిందితుడుమరో మొబైల్ నంబర్ బాధితుడుకి ఫోన్‌చేసి తాము ఇన్‌కం ట్యాక్స్ అధికారులమని నీకు ఉన్న రైస్ మిల్లులో చాలా ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయని నీ రైస్ మిల్లుపై రైడ్ చేయడానికి వస్తున్నామని అలా రైడ్ చేయడానికి రాకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని బెదిరించగా బాధితుడు భయపడి నిందితుడు చెప్పిన ఎకౌంట్స్‌కు సుమారు రూ.1కోటి వరకు డబ్బులు వేయించుకుంటాడు.అదేవిధంగా నిందితుడు గతంలో 2022లో కూడా పై నేరం మాదిరిగానేహైదరాబాద్‌లో ఒక వ్యక్తిని చీట్ చేసి అతని వద్ద నుండి సుమారు రూ.1,70,000లను అకౌంట్‌లలో వేయించుకున్నాడు.ఆ విషయమై సైబరాబాద్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ నందు కేసు నమోదుకాగా సైబరాబాద్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు.2024సెప్టెంబర్ నెలనుండి నవంబర్ నెలల మధ్యలో సైబరాబాద్‌కు చెందిన అతన్ని చీట్‌చేసి అతని వద్ద నుండి రూ.20,00,000లను అకౌంట్స్‌లో వేయించుకున్నాడు.2025జనవరి నెలలో హైదరాబాద్‌కు చెందిన అతన్ని చీట్ చేసి అతని వద్ద నుండి రూ.2,00,000లను వేయించుకున్నాడు.2025జనవరి,ఫిబ్రవరి నెలల్లో నిజామాబాద్‌కు చెందిన అతన్ని చీట్ చేసి అతని వద్దనుండి రూ.25,000లను అకౌంట్స్‌లో వేయించుకున్నాడు. 2025 జనవరి నుండి ఏప్రిల్ నెలల మధ్యలో ఒక వ్యక్తిని చీట్ చేసి అతని వద్దనుండి రూ.17,000లను అకౌంట్‌లో వేయించుకున్నాడు.2025 జనవరి,ఫిబ్రవరి నెలల్లో హైదరాబాద్‌కు చెందిన వాన్ని మరియు 2025 సెప్టెంబర్ నెలలో హైదరాబాద్‌లోని మరో వ్యక్తిని చీట్‌చేయడానికి ప్రయత్నించి, విఫలమయ్యాడు.నీలిమ అనే ఆడవారి పేర్లతో ఫేస్‌బుక్ లో అకౌంట్స్ ఓపెన్ చేసి,సదరు అకౌంట్ల నుండి బాధితులకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి తదుపరి హాయ్ అని మెసెజ్ పెటి పరిచయం చేసుకుంటాడు.తర్వాత వారితో కాల్ బాయ్‌గా చేస్తే డబ్బులు ఇస్తామని మెసెజ్ చేస్తాడు.వారికి నమ్మకం కుదరడం కోసం ఇప్పటికే తన వద్ద కాల్ బాయ్‌గా పనిచేసే వారి మొబైల్ నంబర్ ఇస్తాను,మీరు నమ్మకుంటే అతనితో మాట్లాడండి అని చెప్పి నిందితునికే చెందిన 8712818876నంబర్ ఇస్తాడు.ఆ తర్వాత నిందితుడే వారితో వాయిస్ మార్చి మాట్లాడుతూ కాల్‌బాయ్‌గా పనిచేయడంలో మోసం ఏమి లేదని,డబ్బులు సక్రమంగా ఇస్తున్నారని నమ్మిస్తూ ఉంటాడు.అప్పుడు బాధితులు కాల్ బాయ్‌గా పనిచేయడానికి ఒప్పుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ ఫీజు కట్టండి,మీకు ఐడి నెంబర్ మరియు ఐడి కార్డు ఇస్తామని పాత ఐడి కార్డు ఒకటి చూపూతూ ఉంటాడు అలా వారి వద్ద నుండి డబ్బులను రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.20,000,రూ.30,000లను అకౌంట్‌ల్లో వేయించుకుంటూ ఉంటాడు.అలా జరుగుతున్న క్రమంలో బాధితులకు వేరే నంబర్స్‌తో ఫోన్ చేసి పోలీస్ అని చెప్పి,నీవు ఆడవారితో అసభ్యంగా చాటింగ్ చేసి ఇబ్బంది పెట్టుతున్నట్లు నీ మీద కేసు అయిందని చెబుతాడు.తర్వాత మరలా వేరే ్వరు నెంబర్‌లో వాయిస్ మార్చి కానిస్టేబుల్ అని ఒకసారి ,ఎస్సై అని ఒకసారి ,సిఐ అని ఒకసారి,హైకోర్టు అడ్వకేట్ అని ఒకసారి ఫోన్‌చేసి కేసు నుండి తప్పించడానికి డబ్బులు ఇవ్వాలని భయపెట్టి బెదిరించి బాధితుని వద్దనుండి డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటూ ఉంటాడు.నిందితుడు ఒకసారి చైతన్య అని,మరోసారి ఉదయ్‌కిరణ్ అని,నాయక్ అని,సాయితేజ, పంకజ్ అని,హరినాధ్ అని నందకుమార్ అనే కానిస్టేబుల్ అని చక్రవర్తి అనే కానిస్టేబుల్ అని,సుబ్బు అనే కానిస్టేబుల్ అని,తేజ అనే కోర్టు కానిస్టేబుల్ అని,అయ్యప్ప అనే కోర్టు కానిస్టేబుల్ అని,సైబరాబాద్ ఎస్సై శ్రీనివాస్ అని,అనంతపురం 2టౌన్ సిఐ ప్రభాకర్‌రెడ్డి అని హైకోర్టు లాయర్ సత్యనారాయణ అని చెబుతూ ఉంటాడు.నిందితుడ్ని అరెస్టు చేయడంలో కృషి చేసిన పట్టాభిపురం సిఐ జి.వెంకటేశ్వర్లు,ఎస్సై రాజ్‌కుమార్ ప్రదీప్,హెడ్‌కానిస్టేబుల్ ప్రసాదరావును సాంకేతిక పరంగా సహకారం అందించిన ఐటి కోర్ సిఐ నిస్సార్‌భాషా,హెడ్ కానిస్టేబుల్ రాజా కిషోర్ లను ఎస్పీవకుల్ జిందాల్ అభినందించి ప్రశంసాపత్రాలను అందించారు.





## 'పశ్చిమ'లో మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ డే : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రజల కోసం గ్రీవెన్స్ డే నిర్వహిస్తుండగా,ఎమ్మెల్యే మాధవి నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా "మహిళా గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎందుకంటే చాలా మంది మహిళలు తమ సమస్యలను అధికారుల ముందు చెప్పుకోలేకపోతున్నారు.ఈ వేదిక ద్వారా వారు స్వేచ్ఛగా మాట్లాడి,వెంటనే పరిష్కారం పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రతివారం సంబంధిత శాఖాధికారులను ఆహ్వానించి,ఫాస్ట్ ట్రాక్ పరిష్కార విధానంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు.ఇది కేవలం వినే కార్యక్రమం కాదు-సమస్య పరిష్కారం జరిగే వరకు మహిళలతో పాటు నిలిచే వ్యవస్థగా తీర్చిదిద్దుతాం.నియోజకవర్గ ప్రజల కోసం త్వరలో ప్రత్యేకయాప్ అందుబాటులోకి తీసుకొచ్చి,ఇంటినుంచే ప్రజా సమస్యలను మాదృష్టికి తీసుకొచ్చే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం,ఒక మహిళా ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని ప్రతి మహిళా సమస్యకు అండగా ఉంటానని ఎమ్మెల్యే చెప్పారు.కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు,పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## 'మహిళలపై వైసీపీ నేతల అవమానకర వ్యాఖ్యలు'

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వైసీపీ నాయకులు మహిళలపై అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.అది ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు.వైసీపీ శ్రేణుల డిఎన్ఏలోనే మహిళల పట్ల గౌరవం,మర్యాదలకు విలువల్లేవు,ఎప్పటికప్పుడు మహిళలను కించపరిచే మాటలు,ప్రవర్తన కొనసాగుతోంది.ఎన్నికలప్పుడు అక్కాచెల్లెమ్మలని నటిస్తూ ఓట్లు అడిగి,ఆ తర్వాత వారిని అవమానపరచడం వైసీపీ నాయకుల సంస్కృతి అయిపోయిందని వ్యాఖ్యానించారు.బ్రహ్మానాయుడు చేసిన వ్యాఖ్యలకు తక్షణమే రాష్ట్రంలోని ప్రతి మహిళకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి,లేకపోతే మహిళా లోకం తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.కల్తీ మద్యం విక్రయాలతో మహిళల కుటుంబాలను నాశనం చేసిన వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు మళ్ళీ అదే విధంగా మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తిస్తుంది.ఇవి ప్రజాప్రతినిధుల మాటలేనా అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ఎమ్మెల్యే కోరారు.మహిళల గౌరవాన్ని కాపాడటం తమ బాధ్యతగా భావిస్తూ,ఇలాంటి నీచ వ్యాఖ్యలను ఇక భరించబోమని గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## 'అలసత్వం వహిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవాలి'

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : నీటి సరఫరా వ్యవస్థలో నిర్లక్ష్యం వహించే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు.జిల్లాలో తాగునీటి వసతులు,సరఫరా పై కలెక్టర్ కార్యాలయంలో ప్రజారోగ్యశాఖ,గ్రామీణ నీటి సరఫరా,వైద్య ఆరోగ్య శాఖ,సంక్షేమ శాఖలతో మంగళవారం కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా,పర్యవేక్షణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు.తాగునీటి నమూనాలు సేకరించినప్పుడు ఎక్కడనుండి సేకరించింది స్పష్టంగా వివరాలు పొందుపరచాలన్నారు. నమూనాల సేకరణ,వాటి పరీక్షలు,ఫలితాలు,ఇతర నివేదికలు నిర్దేశిత కాలంలో చేయాలని ఆదేశించారు.వాటికి ఎస్ఓపి ఉంటే వాటిని పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.ప్రజారోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం వీలైనంత ఎక్కువ సంఖ్యలో తాగునీటి నమూనాలు సేకరించి,పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.అనధికార,అనుమతుల్లేని ఆర్ఓలను గుర్తించాలన్నారు.ప్రజారోగ్య శాఖ పర్యవేక్షఖ ఇంజనీర్ డి.శ్రీనివాస్ గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణచక్రవర్తి తమవిభాగాల్లో చేపడుతున్న నీటి నమూనాల సేకరణ,పరీక్షలు తదితర అంశాలను వివరించారు.వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు శోభారాణి మాట్లాడుతూ గత ఏడాదితెనాలి మండలం కొలకలూరి గ్రామం ఎస్‌సి కాలనికీ నేరుగా నీటి పథకం ఎక్కించిన నీటిని సరఫరా చేయడం జరిగిందని,నీటి పథకం పాచిపట్టి ఉండడం వల్ల సంఘటన జరిగిందని వివరించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కె.విజయలక్ష్మి,జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగసాయి కుమార్,సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు యు.చెన్నయ్య,బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మయూరి,దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డి.దుర్గాభాయి తదితరులు పాల్గొన్నారు.



## గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి : ఏపిఐడిసి చైర్మన్ దేగల

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : గూగుల్ క్లౌడ్ సంస్థ మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామం అని ఏపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు.పారిశ్రామికంగా ఆర్థికంగా దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఏపి అతి తక్కువ సమయంలోనే తయారవుతుందన్నారు.మంగళవారం అర్బన్ టిడిపి కార్యాలయంలో దేగల ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు.యంగెస్టు స్టేట్‌గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హైఎస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్టేట్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.యువతకు ఉపాది కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మరోవైపు మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్దిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచే ందుకు చేస్తున్న కృషి,రాష్ట్రానికి వస్తున్న కంపెనీలే నిదర్శనం అన్నారు.ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్దది,దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేస్తుందన్నారు.విశాఖ నగరాన్ని ఐటి హబ్‌గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,ఐటి మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.దేశం మొత్తం గరి ్వంచే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశ వ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థలకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు.



## 'సమానత్వం సోదరభావాన్ని ప్రబోధించే బౌద్ధం'

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : దేవునికి బదులుగా మనిషిని కేంద్ర బిందువుగా చేసినమతం బౌద్ధమని,అంధ విశ్వాసాలు,ఆచారలకు బదులుగా హేతుబద్ధత,నైతికత, సూత్రాలపై ఆదారపడిన మతం బౌద్ధమని భావించే ఆరోజుల్లో అంబేడ్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడని అవగాహన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.అవగాహన సంస్థ కార్యాలయంలో అంబేడ్కర్ బౌద్ధమతం స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని సమానత్వం సోదరబావాన్ని ప్రబోధించే బౌద్ధం అన్న అంశంపై చర్చజరిగింది.చర్చలో విశ్రాంత ప్రిన్సిపల్ ముప్పాళ్ళ వివిఎస్.ప్రసాదరావు,సీనియర్ ఇంజనీర్ సదాశివమ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.




## ఆరోగ్యశ్రీ నిలుపుదల కాకుండా పభుత్వం చర్యలు తీసుకోవాలి : 'అవగాహన' వినతి

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపధ్యంలో పిహెచ్‌సి వైద్యుల ఆందోళన,ఆరోగ్యశ్రీ సేవల నిలుపుదల వంటి చర్యలతో వైద్య ఆరోగ్యరంగంలో సంక్షోభం నెలకొందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిస్థితులను చక్కదిద్దాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.ఎన్టీఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆస్పత్రులు శుక్రవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశామని మరో పక్క తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కొరుతూ పిహెచ్‌సి వైద్యులు ఇప్పటికే ఆందోళన చేస్తున్నారని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.త్వరితగతిన ఈ పరిస్థితిని చక్కదిద్దక పోతే అనారోగ్యాంధ్ర ప్రదేశ్‌గా జారవచ్చని ప్రమాధ ఘంటికలు మోగకముందే ప్రభుత్వ పెద్దలు మేలుకోవడం అవసరమని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు

## ప్రజల రక్షణ, భద్రతకు ప్రత్యేక దృష్టి సారించాలి - ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు క్రైమ్ అక్టోబర్ 14 ప్రభాతవార్త : గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, మంగళవారం గుంటూరు ఈస్ట్ సబ్‌డివిజన్ పరిధిలోని కొత్తపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు అంశాలను సమీక్షించారు. దాని నుండి ప్రధాన అంశాలు

గంజాయి నిర్మూలన: రైల్వే పోలీసులతో సమన్వయం చేస్తూ రైల్వే స్టేషన్, పాడుబడిన గృహాలు, నిర్మానుష్య ప్రదేశాల్లో పటిష్ట నిఘా ఉంచాలని, డ్రోన్ బీట్స్ నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులను పరిశీలించాలని సూచించారు.

మహిళల భద్రత : రైల్వే స్టేషన్, బస్టాండ్‌లు, ఆసుపత్రులు, వ్యాపార సముదాయాల వద్ద మహిళల రక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించి, విజిబుల్ పోలీసింగ్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నివారించాలని సూచించారు.

రౌడీ షీటర్ల పర్యవేక్షణ : రౌడీ షీటర్ల కదలికలను నిరంతరం గమనిస్తూ, వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, మళ్లీ నేరాల్లో పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు : పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆసుపత్రులు, లాడ్జీలు, మెడికల్ షాపులు, వస్త్ర దుకాణాలు మొదలైన ప్రదేశాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని యజమానులకు సూచించారు.

.సైబర్ నేరాల అవగాహన: సెల్‌ఫోన్లు మరియు ఆన్‌లైన్ పేమెంట్ల వలన సైబర్ నేరాలు పెరుగుతున్నందున, వ్యాపార వేత్తలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

.పోలీస్ స్టేషన్ పరిపాలన: స్టేషన్ రికార్డులు, పరిసరాల పరిశుభ్రత సక్రమంగా ఉండాలని, సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. తదనంతరం గుంట గ్రౌండ్ సమీపంలో కొత్తపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన స్థలాన్ని ఎస్పీ గారు పరిశీలించి, సంబంధిత వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిఎస్పీ శ్రీ అబ్దుల్ అజీజ్ , ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ , ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ , కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి , ఎస్సైలు రమేష్ , సుబ్బారావు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన 'డేగల'



గుంటూరు క్రైమ్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : ఏపిలో అడుగుపెడుతున్న గూగూల్‌లతో ఏపి ప్రభుత్వం చేసుకున్న ఎంఓయు చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్.

## గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఒప్పందం ఒక చారిత్రాత్మక ఘట్టం : ఎమ్మెల్యే మాధవి

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 14,ప్రభాతవార్త : ౯విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఒప్పందం ఒక చారిత్రాత్మక ఘట్టమని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ దూరదృష్టి ఫలితంతోనే ఇది సాధ్యమైందని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గూగుల్‌తో కుదుర్చుకున్న ఒప్పందం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం అని పేర్కొన్నారు.ఈ ఒప్పందంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కొత్తదిశలో అడుగుపెడుతుందని,సాంకేతిక రంగంలో ఏపిని ప్రపంచ పటంలో నిలబెట్టే చారిత్రాత్మక నిర్ణయమన్నారు.గతంలో సీఎం నారా చంద్రబాబు హైదరాబాద్‌ను హైటెక్ సిటిగా తీర్చిదిద్దగా,ఇప్పుడు విశాఖను ఐటి హబ్‌గా రూపుదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ ను తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు ఇప్పుడు విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నారు.ఇది ఆయన దూరదృష్టి,సాంకేతిక నైపుణ్యం,అభివృద్ధి పట్ల అంకితభావానికి నిదర్శనం అన్నారు.ఈ డేటా సెంటర్ ఏర్పాటు వల్ల రూ.1.88లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని,ఉత్తరాంధ్రలో టెక్నాలజీ,ఉద్యోగాలు అభివృద్ధి కొత్త యుగం ఆరంభమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని రాష్ట్ర ప్రజలకు గర్వకారణమైన రోజు-ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చే చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.



## అనధికారిక కూరగాయల వ్యాపారులు ఖాళీచేయాలి: కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగరపాలక సంస్థ,అక్టోబర్ 14,ప్రభాతవార్త : రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు అనధికార హోల్‌సేల్ కూరగాయల వ్యాపారాలు చేస్తున్న అనుమతిలేని అన్నపూర్ణ కాంప్లెక్స్‌లోని వ్యాపారులు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని,లేకుంటే కోర్టు ఉత్తర్వుల మేరకు బుధవారం జిఎంసి అధికారులు సీజ్‌చేస్తారని జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కొల్లి శారదా హోల్‌సేల్ మార్కెట్‌లో మాత్రమే రైతులు తమ కూరగాయలను విక్రయించుకోవడానికి అనుమతులు ఉన్నాయని,అనుమతుల లేకుండా జాతీయ రహదారి సర్వీస్ రహదారిలో నిర్దేశిత అనుమతులు లేని అన్నపూర్ణా కాంప్లెక్స్‌లో వ్యాపారాలు చట్టవ్యతిరేకమనేఇ కమీషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు.మంగళవారం జిఎంసి కమిషనర్ చాంబర్ లో అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు తో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.కమీషనర్ మాటా్లడుతూ కొల్లి శారద మారకెట్‌లో లీజు గడువు ముగిసిన 81షాపులకు 3రోజులపాటు పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించి గతంలో సుమారు రూ.81 లక్షల ఆదాయం వచ్చే షాప్‌లకు రూ.6కోట్లు ఏడాదికి జిఎంసికి ఆదాయం వచ్చేలా నిర్వహించామన్నారు.సదరు వేలంలో కొత్తవారితో పాటు అప్పటివరకు వ్యాపారం చేసుకున్నవారు కూడా పాల్గొన్నారని తెలిపారు.కానీ మార్కెట్‌లోని కొందరు వ్యాపారులు ప్రస్తుతం షాప్‌లు పొందిన వారి వ్యాపారాన్ని దెబ్బతీసేలా కొందరి ప్రోద్భలంతో అనధికారికంగా జాతీయ రహదారి వెంబడి,సుమారు రూ.3కోట్లకు పైగా ఖాళీ స్థల పన్ను బకాయి పెండింగ్,ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌లేని నివాస అనుములు ఉన్న అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు చేస్తున్నారన్నారు.అన్నపూర్ణ కాంప్లెక్స్ నిర్వహకులకు ఇప్పటికే చట్ట ప్రకారం నోటీసులు జారీ చేశామని,వారు హైకోర్టులోకేసు దాఖలు చేయగా కోర్టు ఈనెల 10వ తేదీలోపు కాంప్లెక్స్ ఖాళీ చేయాలని ఉత్తర్వులు జారీచేయగా,సదరు కాంప్లెక్స్ నిర్వాహకులు మరికొంత కాలం గడువుకోరగా కోర్టు అనుమతి ఇవ్వలేమనితక్షణం ఖాళీ చేయాల్సిందేనని స్పష్టం చేసిందన్నారు.కోర్టు ఉత్తర్వులమేరకు బుధవారం అన్నపూర్ణ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాప్‌లను సీజ్ చేస్తున్నామని తెలిపారు.చట్టానికి ఎవరూ అతీతులు కారని,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.



## ఇద్దరు జిఎంసీ ఉద్యోగుల సస్పెన్షన్

గుంటూరు నగరపాలక సంస్థ,అక్టోబర్ 14,ప్రభాతవార్త : జిఎంసి కమీషనర్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ఉద్యోగ నియామక పత్రం అందించిన రికార్డు అసిస్టెంట్ ఎస్.నాగేశ్వరరావుని,ప్రజా ఫిర్యాదులు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శి వై.త్యాగరాజుని విదుల నుండి సస్పెండ్ చేశామని జిఎంసీ కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిఎంసి సర్కిల్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహించే ఎస్.నాగేశ్వరరావు కమీషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి విజయవాడకు చెందిన జడ సుందరరావు అనే వ్యక్తి నుండి రూ.4.40లక్షలు తీసుకొని నకిలీ ఉద్యోగ నియామక పత్రం సృష్టించడం జరిగిందన్నారు.సుందరరావునేరుగా కమీషనర్‌కి ఫిర్యాదు చేయగా,డిప్యూటీ కమీషనర్ చేసిన విచారణలో ఎస్.నాగేశ్వరరావు కమీషనర్ సంతకం ఫోర్జరీ,నగదు తీసుకొని నకిలీ ఉద్యోగ నియామక పత్రం అందించినట్లు నిర్ధారణ జరిగిందన్నారు.విచారణ నివేదిక మేరకు నాగేశ్వరరావుని తక్షణం విధుల నుండి సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు.పారిశుద్ధ్య సమస్యలపై 45వార్డు సచివాలయం పరిధిలోని ప్రజలు చేసిన ఫిర్యాదు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిచడంతో పాటు పరిష్కారం చేసినట్లు వివరాలు నమోదుచేసిన శానిటేషన్ సెక్రటరీ వై.త్యాగరాజుని విధుల నుండి సస్పెండ్ చేశామని జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పట్ల బాధ్యతగా ఉండాలని పలుమార్లు చెప్పినప్పటికీ నిర్లక్ష్య వైఖరితో ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి


నా పేరు కుందూరు ప్రవల్లిక, డీ/o కుందూరు చిన్న వెంకట రెడ్డి మరియు తల్లి శారద. పల్నాడు జిల్లా, బెల్లంకొండ మండలం, మాచాయపాలెం గ్రామంలో నివాసముంటున్న నేను 05/10/2020 నాడు ఆటోలో పిడుగురాళ్ల నుండి మాచాయపాలెంకు వెళుతుండగా నా ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కుల మెమో( regd no. 2414219689) మరియు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్(TC) పోగొట్టుకున్నాను.ఆ తర్వాత ఆటో డ్రైవర్ తో మాట్లాడిన సర్టిఫికెట్స్ ఆచూకీ కోసం అన్ని ప్రయత్నాలు చేసినా దొరకలేదు.ఎవరైనా నా సర్టిఫికేట్‌లు దొరికిన యెడల ఈ క్రింది నంబర్‌లో నన్ను సంప్రదించండి. పేరు: కుందూరు ప్రవల్లిక ఫోన్: 8074682181 చిరునామా: మాచాయపాలెం, బెల్లంకొండ మండలం, పల్నాడు జిల్లా

## బాల చాముండిక సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు



అమరావతి, అక్టోబరు 14 ప్రభాతవార్త : అమరావతిలోని బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపులు జరిగాయి. ఆలయ కార్య నిర్వహణాధికారి ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది లెక్కింపులను నిర్వహించారు. మూడు నెలల ఏడు రోజులకు హుండీల ద్వారా రూ.19,59,190లు వచ్చాయి. అన్నదానం హుండీల ద్వారా రూ.48,809లు వచ్చాయి. కోటప్పకొండ దేవస్థాన సహాయక కమిషనర్ చంద్రశేఖరరావు హుండీ లెక్కింపులను పర్యవేక్షించారు.

## సచివాలయంలో అలంకార ప్రాయంగా కంప్యూటర్లు



రాజుపాలెం, అక్టోబరు 14 ప్రభాతవార్త : రాజుపాలెం గ్రామ సచివాలయంలో అలంకార ప్రాయంగా కంప్యూటర్లు ఉన్నాయి. కంప్యూటర్లు మరమ్మత్తులకు గురి కావడంతో వాటికి మరమ్మత్తులు చేయించలేదు. రెండు నెలలు కావస్తున్నా సచివాలయ కార్యదర్శి పట్టించుకోవడం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీని వలన వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కంప్యూటర్లు పని చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలకు అవసరమైన అర్హత పత్రాలు, దరఖాస్తులు ఫోన్‌లోనే సంబంధిత సచివాలయ ఉద్యోగులు చేస్తూ కాలం గడుపుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి కంప్యూటర్లకు మరమ్మత్తు పనులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆటల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం



పెదకూరపాడు, అక్టోబరు 14 ప్రభాతవార్త : ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలను మంగళవారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాధవిదేవి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్

రాజుపాలెం, అక్టోబరు 14 ప్రభాతవార్త : నేరాల నియంత్రణే ధ్యేయంగా కార్డెన్ సెర్చ్‌ని పోలీసులు నిర్వహిస్తున్నారు. మండలంలోని కోటనెమలిపురి గ్రామం నందు మంగళవారం విస్తృతంగా ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, రెండు గడ్డ పలుగులను స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. నాటుసారా, గుట్కా, గంజాయి వంటి వాటిని విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. సత్తెనపల్లి డిఎస్పీ ఎం.హనుమంతరావు ఆధ్వర్యంలో రూరల్ సి.ఐ. లు పి.కిరణ్, ఎన్.నాగమల్లేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, ఏడుగురు ఎస్.ఐ.లు, 64 మంది సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి షాపు వద్ద జిఎస్‌టి బోర్డులు ఏర్పాటు చేయాలి



పెదకూరపాడు, అక్టోబరు 14 ప్రభాతవార్త : సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్‌లో భాగంగా మంగళవారం కోదండరామాలయంలో వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గౌసియాబేగం, ఎంపిడివో పార్వతీ, కార్యదర్శులు నాగరాజు పాల్గొని మాట్లాడారు. కిరాణా సామాగ్రి, నిత్యావసర వస్తువులు, దస్తులు, పాదరక్షలు, మందులు, స్టేషనరీ, వాహనాలపై ధరలు తగ్గాయని తెలిపారు. వినియోగదారులకు వీటిపై అవగాహన కల్పించాలని వారు సూచించారు.

## టెండర్లు లేకుండానే శాంతిధామం నిర్వహణ

అమరావతి, అక్టోబరు 14 ప్రభాతవార్త : టెండర్లు లేకుండానే శాంతిధామం నిర్వహిస్తున్నారని స్థానికులు చెప్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా బోర్డులు ఏర్పాటు చేసి రూములు అద్దెకు ఇవ్వడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. రానున్న కార్తీకమాసంలో భక్తుల రద్దీగా అధికంగా ఉంటుందని స్థానికులు చెప్తున్నారు. విశ్రాంతి తీసుకునేందుకు వచ్చే భక్తుల నుండి శాంతిధామంలో కొందరు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

## భవిత విద్యార్థులకు ఉచిత భోజన సౌకర్యం హర్షణీయం : ఎంఇఒ కెనడి



పెదనందిపాడు అక్టోబర్ 13 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలోని భవిత విద్యార్థుల పాఠశాలలో .సోమవారం దాత కమ్మ సాంబశివరావు అమరేశ్వరీ లు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పించడం హర్షణీయమని మండల విద్య శాఖ అధికారి కెఎఫ్ కెనడీ అన్నారు. ఈ సందర్భంగా దాతలకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బాల బ్రహ్మచారి. భాగ్యరాజ్. శంకర్రావు. ఐ ఈ ఆర్ టి ఉపాధ్యాయులు పూర్ణచంద్రరావు. పరిమళ. ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా. ఏ డబ్ల్యు డబ్ల్యు లు నాగమణి. వెంకాయమ్మ. సంతోషం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత శ్రీరామచంద్రమూర్తి పై దాడిని ఖండించిన జిల్లా నేతలు

తెనాలి టౌన్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త): ఇటీవల ప్రత్యర్థులదాడిలో గాయపడిన,చేబ్రోలు మండల బిజెపి అధ్యక్షులు నారిసెట్టి శ్రీరామచంద్రమూర్తిని,గుంటూరు జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు,జిల్లా ఉపాధ్యక్షులు కటారి వాసుదేవనాయుడు మరియు జిల్లా జనరల్ సెక్రటరీలు ముఖ్య నాయకులు మంగళవారం తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో నారిసెట్టి



శ్రీరామచంద్రమూర్తి అయన తండ్రి శ్రీనివాసరావుని పరామర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఇటువంటి దాడులు హేయమైన చర్యగా పేర్కొంటూ,గతంలో వైసిపి పార్టీలో ఉన్న కొంతమంది వ్యక్తులు ఇప్పుడు కూటమి పార్టీలోలకి వచ్చి ఇటువంటి చర్యలకు పాల్పడడం హేయమైన చర్యగా పేర్కొంటూ,ఈ సంఘటనను సంబంధించి బిజెపి రాష్ట్ర పార్టీ కూడా తీవ్రంగా పరిగణించడం జరిగినది.అనంతరం ప్రభుత్వ వైద్యశాల అధికారులతో మాట్లాడి దాడికి గురైన వారికి మెరుగైన వైద్యచికిత్స అందించడం మరియు దాడికి గురైన బీజేపీ నాయకులకు వారి కుటుంబ సభ్యులకు చట్టపరమైన, న్యాయపరమైన సహాయాన్ని అందించడానికి బిజెపి పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఈ దాడికి పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరంగా చర్యలు తీసుకుని శిక్షించ వలసినదిగా సంబంధిత అధికారులను కోరుతున్నామన్నారు.

## సెలూన్లకు ఉచితవిద్యుత్ అమల్లోకి తెచ్చిన కూటమి ప్రభుత్వం: రఘురామయ్య



తెనాలి టౌన్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త): రాష్ట్ర నాయిబ్రాహ్మణుల క్షవరశాలలకు 200 యూనిట్లు వరకు ఉచిత కరెంట్ ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో,ఇది అమలులోకి వచ్చిందని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ కురగంటి రఘురామయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.సెలూన్ల యజమానులు,మీషాపు వద్దకు విద్యుత్ శాఖ ఉద్యోగి వచ్చినప్పుడు మీటర్ నంబరు, వివరాలు చెప్పవలసి ఉంటుందని,విద్యుత్ యూనిట్లు 200 మించి ఉంటే మొత్తం బిల్లు కట్టవలసి ఉంటుంది. 200 యూనిట్ల లోపు ఉంటేనే రద్దుచేస్తారని చెప్పారు. అంతేకాకుండా ఈ నెలలో 200 పైగా విద్యుత్ బిల్లు వచ్చినా, తర్వాత నెలలో తగ్గితే బిల్లు తీసేస్తారని తెలిపారు. కేవలం నాయి బ్రాహ్మణుల క్షవరశాలలకు మాత్రమే ఇది వర్తిస్తుందని,ఈ విషయాన్ని విద్యుత్ ఏఇ సత్యనారాయణ తెలియజేసి నట్లు రఘురామయ్య వివరించారు.కావున సెలూన్ల యజమానులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి: ఎమ్మెల్యే 'జూలకంటి'



వెల్దుర్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త: గూగుల్ రాకతో రాష్ట్రం సర్వముఖాభివృద్ధి దిశగా పయనిస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఏడాదిపాటు శ్రమించి నేషనల్ పాలసీలో మార్పులు చేసి మరీ 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం ఆషామాషీ విషయం కాదన్నారు. హైదరాబాదుకు మైక్రోసాఫ్ట్ రావడంతో అక్కడి సాంకేతిక అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో, అలాగే గూగుల్ క్లౌడ్ ఏపీకి రావడం భవిష్యత్తులో అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనున్నదని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. ప్రపంచంలోనే అమెరికా తరువాత అతి పెద్ద ఏఐ సంస్థను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. విశాఖ వేదికగా వివిధ దేశాలకు కంప్యూటర్ డేటా పంపేందుకు బ్రాండ్ వేగాన్ని పెంచేందుకు గూగుల్ సంస్థ సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి రావడంపై అందరూ ప్రశంసిస్తుంటే, స్వాగతించాల్సింది పోయి, గూగుల్ క్లౌడ్ సంస్థపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కోటి సంతకాల సేకరణ

విజయపురిసౌత్, అక్టోబరు 14 ప్రభాతవార్త: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో రచ్చబండ కార్యక్రమాన్ని విజయపురిసౌత్, నాగులవరం గ్రామాల్లో నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు



కార్యకర్తలకు, నాయకులకు కోటి సంతకాల పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ గ్రామ కమిటీ అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, జిల్లా మహిళా విభాగం సభ్యులు లాకా వెంకటరమణ, మత్స్యకారుల మాజీ ప్రెసిడెంట్ ముసలయ్య, సీనియర్ నాయకులు రామదాసు, బూడి సైదులు, పూరి, ఇస్మాయిల్, కేతావత్ శ్రీను, అరవపల్లి సునీల్, రమేష్, అరవపల్లి సుమన్, కటికల బాలకృష్ణ, చాగంటి పెదకాశయ్య, గంగవరపు మల్లయ్య, విద్యాసాగర్, మల్లె శ్రీను, నారి, శ్రీనునాయక్, బాబు, లక్ష్మీనారాయణ, హసన్, రమేష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం చేస్తామని మోసం చేసింది వైసీపీనే: 'యాగంటి'

మాచర్ల, అక్టోబరు 14 ప్రభాతవార్త: 2019 ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్ర రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మోసం చేసింది వైసీపీ పార్టీ అని టీడీపీ సినియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ నాయకులు దేశ చరిత్రలో ఎక్కడా లేని కల్తీ నాసిరక మద్యాన్ని (జే) బ్రాండ్ పేరుతో రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా ఏరులై పారించింది. గత వైసీపీ ప్రభుత్వమే అని వెల్లడించారు. నకిలీ మద్యం తాగి దాదాపు 30 వేల మంది మరణించారన్నారు. లక్షలాది మంది లివర్, కిడ్నీలు పాడై, పక్షవాతాలు వచ్చి మంచాన పడ్డారన్నారు. జంగారెడ్డిగూడెంలో ఒకేరోజు 27 మంది నాసిరకం మందు తాగి చనిపోయారన్నారు. దానికి కారకులైన వైసీపీ నాయకుల మీద



చిన్న కేసు కూడా నమోదు కాలేదన్నారు. గ్రామాల్లో కల్తీ మద్యం, గంజాయి అమ్ముతున్నా కూడా వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దేశంలో ఏ రాష్ట్రంలో గంజాయి దొరికినా దాని మూలం ఆంధ్ర వైపు చూపారు. అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్‌ను గంజాయివనం చేసింది వైసీపీ అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న గంజాయి పంటలను పూర్తిగా ధ్వంసం చేసి, గంజాయి రహిత రాష్ట్రంగా చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేసే వారిపై కేసులు నమోదు చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేశారన్నారు. అప్పుడు నారాసుర రక్తచరిత్ర అని, ఇప్పుడు నారావారి సారా అని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి తప్పులు చేసి దాన్ని చంద్రబాబు కుటుంబం మీదకు తోసేసి రాజకీయ పబ్బం గడుపుకోవడం హేయమైన చర్యలు అన్నారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడింది వైసీపీ పార్టీనే. నకిలీ మద్యం దందా బయటపడిన వెంటనే సీఎం చంద్రబాబు యాక్షన్ తీసుకున్నారు. నకిలీ మద్యంపై సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం సిట్ విచారణ జరుగుతుందని, ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని యాగంటి పేర్కొన్నారు. కార్యక్రమంలో తిక్కా కొండలు, బొట్టు కోటేశ్వరరావు, దుబ్బాకుల ప్రసాదరావు, రఫి, స్వామి, పిన్నంశెట్టి కృష్ణ, శ్యామరాజుపురం బుజ్జి, మస్తాన్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

మాచర్ల, అక్టోబరు 14 ప్రభాతవార్త: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా



పోస్టర్లను, కరపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి కోటిరెడ్డి, జిల్లా రైతు విభాగం సభ్యులు ఆరికట్ల పున్నారెడ్డి, మాచర్ల మండల మేధావుల ఫోరం అధ్యక్షుడు ఒరుగంటి జయభారత్‌రెడ్డి, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఒరుగంటి జయప్రకాష్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ముఖ్య నాయకులు దగ్గుల లక్ష్మారెడ్డి, అప్పిరెడ్డి సాంబశివారెడ్డి, పాదం లచ్చయ్య, దశబంధం కొండలు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, మిరియాల బక్కయ్య, మూఢావత్ సూఖ్యనాయక్, ఆలేటి ఎలీషా, మిద్దెపోగు సామేలు, అల్లూరి అంజయ్య, దుబ్బాల రంగారావు, గంటా మహేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించవచ్చు

వేమూరు అక్టోబరు 14 (ప్రభాతవార్త) : మద్యం వినియోగదారులు తమ కొనుగోలు చేసిన మద్యం బాటిల్స్ అసలు నకిలీ తెలుసుకునేందుకు సురక్ష యాప్ ద్వారా తెలుసుకోవచ్చని వేమూరు ఎక్సైజ్



సిఐ రవి తెలియజేశారు. మంగళ వారం విలేఖర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యాన్ని గురి ్తంచేందుకు సురక్ష యాప్ ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ డౌన్లోడ్ చేసుకున్నట్లయితే మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను అప్లోడ్ చేయడం ద్వారా వారు కొనుగోలు చేసిన మద్యం తెలుసుకోవచ్చునన్నారు. ఈ విధానం బీరు బాటిల్స్‌కు వర్తించదని ఆయన వివరించారు. మద్యం కొనుగోలుదారులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.


## సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో బంగారు పతకాలు

కొల్లూరు, అక్టోబరు 10 (ప్రభాతవార్త) : మంగళగిరిలో జరిగిన స్కేటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామంలోన ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన



గరికా రిత్విక్, మనిపల్లి పునీత్‌లు బంగారు పతకాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్‌పాల్, ప్రిన్సిపాల్ అనితకుమారి రాజన్‌లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ స్కూల్ వాతావరణంలో పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆడి నేషనల్ ఎంపిక సాధించిన గరికా రిత్విక్, మునిపల్లి పునీత్‌లను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## బాలికల విద్యతోనే సమాజం అభివృద్ధి



కొల్లూరు, అక్టోబరు 14 (ప్రభాతవార్త) : బాలికలు విద్యా వంతులు కావడం ద్వారా సమాజపు పురోగతి సాధ్యమని అంగన్‌వాడీ కార్యకర్త ఆదిలక్ష్మీ అన్నారు. మంగళవారం స్థానిక గౌడపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాల కార్యక్రమాలను అంగన్‌వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదిలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు, బాలికల అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి బాలికల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. బాలికలు సమాజాభివృద్ధికి మూల స్థంబాలు లాంటివారన్నారు. బాలికలకు అన్ని రంగాలలోనూ సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాలికలకు సమాన హక్కులు, రక్షణ మరియు విద్య అందించడం ద్వారా సమాజం మరింత బలపడుతుందన్నారు. కుటుంబ పోషణలో పురుషుల పాత్ర గణనీయమైందన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి దోహదపడేలా పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి

### గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం శుభపరిణామం: ఎమ్మెల్యే 'యరపతినేని'

పిడుగురాళ్ల, అక్టోబరు 14 ప్రభాతవార్తః రాష్ట్రాభివృద్ధికి దోహదపడేలా పరిశ్రమలపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకొచ్చి నాడు హైదరాబాద్‌ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖకు గూగుల్‌ను తీసుకొచ్చి రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చనున్నారని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటి జరిపి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు సృష్టించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అను మతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లయి వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనకు అనుకూ



లమైన వాతావరణం కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏరపడిన 16 నెలల్లోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరిగిందన్నారు. ఈనెల 16 నెలల్లో రాష్ట్రానికి రూ. 11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు 9.5 లక్షల ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయన్నారు. యువతలో ఆత్మ విశ్వాసం పెంపొందిచేలా వారి అభివృద్ధికి బాటలు వేసేలా యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారన్నారు. అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతోపాటు వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాంశాన్ని చేర్చనున్నారన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకొచ్చి నేడు విశాఖకు గూగుల్‌ను తీసుకొచ్చారన్నారు. ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిదో అలా ఇపునపడు గూగుల్ విఖాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌లా మారనుందన్నారు. రూ. 55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టరును నిర్మించబోతుందన్నారు. ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. దీంతో సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందన్నారు. పెట్టుబడిదారులను అడ్డుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరితరం కాదన్నారు. నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో.. నేడు ఏఐ డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఏపీని మరోసారి ప్రపంచానికి సీఎం చంద్రబాబు నిలపనున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.

## పల్లెల్లో పరిశుభ్రతపై దృష్టి సారించండి: ఎంపీడీవో గౌసియాబేగం




గురజాల, అక్టోబరు 14 ప్రభాతవార్తః ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పల్లెల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎంపీడీవో గౌసియాభేగం పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో ఆమె పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు వ్యాధులు భారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్లపై చెత్తాచెదారం ఉండకూడదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు అందని వైద్యం

### - విలేజ్ క్లినిక్‌లకు అందుబాటులో లేని ఎంఎల్‌హెచ్‌పీలు

### - వైద్యాధికారుల పర్యవేక్షణ కరవు

కారంపూడి, అక్టోబరు 14 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని గత వైసీపీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో విలేజి క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. క్లినిక్‌లో ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎం, సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినా ప్రజలకు వైద్యం సక్రమంగా అందడం లేదని విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం కూడా విలేజ్ క్లినిక్‌లకు సరిపడా మందులను పంపిణీ చేసి గ్రామాల్లోనే





ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కారంపూడి, ఒప్పిచర్ల, నరమాలపాడు, మిరియాల, మేక్లవాగు, గరికపాడు, చక్రాయపాలెం, అయ్యన్నపాలెం గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లు ఉన్నాయి. కారంపూడి పరిధిలో ఉన్న క్లినిక్‌లకు ఎంఎల్‌హెచ్‌పీలు ఒప్పిచర్ల-2, గరికపాడు ఎంఎల్‌హెచ్‌పీ అక్కడే నివాసం ఉంటున్నా, మిగిలిన విలేజ్ క్లినిక్‌లో ఎంఎల్‌హెచ్‌పీలు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు ఉన్నాయి. బొల్లాపల్లి మండలంలోని కొన్ని గ్రామాలు, కారంపూడి వైద్యశాల పరిధిలో ఉండటంతో విలేజి క్లినిక్‌లకు వెళ్లడం లేదని ఆయా గ్రామాల నుంచి విమర్శలున్నాయి. ఇటీవల వైద్యసిబ్బంది సమ్మెలో ఉండటం వేరే ప్రాథమిక వైద్యశాల నుంచి వైద్యులను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నియమించారు. సూపర్‌వైజర్ల పర్యవేక్షణ కరవవడంతో ఎంఎల్‌పీహెచ్‌పీలు విలేజ్ క్లినిక్‌లకు వెళ్లకుండా, కారంపూడి ప్రాథమిక వైద్యశాలలో కాలక్షేపం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రతిరోజూ ఏదో ఒక సాకుతో క్లినిక్‌లకు రావడం లేదని తెలుస్తుంది.

## కారంపూడిలో గ్యాస్ సిలిండర్ పేలుడు

### - తృటిలో తప్పిన పెనుప్రమాదం

### - అధికారుల నిర్లక్ష్యం, గ్యాస్ ఏజెన్సీల బాధ్యతారాహిత్యం

కారంపూడి, అక్టోబరు 14 ప్రభాతవార్త: కారంపూడి పట్టణంలో మంగళవారం సాయంత్రం జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు సంఘటన స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. చిన్న సిలిండర్ పేలడంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, గ్యాస్ సరఫరాదారుల నిర్లక్ష్యమే ఈ సంఘటనకు మూలమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కారంపూడి పట్టణంలో





నాగులేరుకు వెళ్లే రోడ్డుపై ఉన్న కన్నమదాసు విగ్రహం సమీపంలో గ్యాస్ వెల్డింగ్ షాపులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ షాపులో గృహంలో వినియోగించే సిలిండర్ అక్రమంగా తెప్పించి, వాహనాలకు, ఇనుము పనులకు వెల్డింగ్ కోసం వాడుతున్నట్లు తేలింది. మంగళవారం సాయంత్రం పనులు చేస్తుండగా ఒక్కసారిగా సిలిండర్ పేలింది. అక్కడ పనిచేస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని తక్షణమే ఆసుపత్రికి తరలించారు.

**అక్రమంగా గ్యాస్ సిలిండర్ల వాడకం**

గ్యాస్ ఏజెన్సీల ద్వారా గృహ వినియోగ సిలిండర్లు బల్క్‌గా తెప్పించి, వాణిజ్య ఉపయోగాలకు వాడుతున్న గ్యాస్ వెల్డింగ్ యూనిట్లు మండలంలో విస్తరిస్తున్నాయి. ఈ అక్రమ కార్యకలాపాలను చూసి కూడా సంబంధిత విభాగాలు సివిల్ సప్లయి, రెవెన్యూ, పోలీసు శాఖలు కళ్లు మూసుకొని ఉన్నాయని ప్రజలు మండిపడుతున్నారు. గ్యాస్ సరఫరా చేసే ఏజెన్సీలు తగిన భద్రతా నిబంధనలు పాటించడం లేదు. ఎవరైనా కావాలంటే వారికి సిలిండర్లు ఇవ్వడం, సర్టిఫికెట్లు, లైసెన్సులు సరిచూడకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం గ్యాస్ సరఫరాపై కఠిన నియమాలు పెట్టినా, ఏజెన్సీలు వాటిని పట్టించుకోవడం లేదు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు.

## బహిరంగ ధూమపానంపై ఉక్కుపాదం
### పట్టణ సీఐ రాంబాబు హెచ్చరిక



బాపట్ల, అక్టోబర్14, ప్రభాతవార్త: బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసేవారిపై కఠిన చర్యలు తప్పవని బాపట్ల పట్టణ సీఐ ఆర్. రాంబాబు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో బహిరంగ ధూమపానం, మద్యపానం చేసేవారిపై మంగళవారం ప్రత్యేక నిఘా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర రద్దీ ప్రదేశాల్లో బహిరంగంగా ధూమపానం చేస్తున్న పలువురిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని, అది కేవలం ధూమపానం చేసేవారికి మాత్రమే కాకుండా, వారు విడుదల చేసే పొగను పీల్చడం ద్వారా పక్కనున్న వారికి కూడా తీవ్ర అనారోగ్య సమస్యలను కలిగిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడటంలో భాగంగా బహిరంగ ధూమపానాన్ని అరికట్టేందుకు పోలీసులు కట్టుబడి చేస్తున్నారన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## వాడరేవు తీరంలో గల్లంతైన షారోన్ రాజు మృతదేహం లభ్యం

బాపట్ల, అక్టోబర్14, ప్రభాతవార్త: చీరాల మండలం వాడరేవు తీరంలో గత ఆదివారం గల్లంతైన కూచిన షారోన్ రాజు (22) మృతదేహం మంగళవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామ పరిధిలోని సముద్రతీరంలో లభ్యమైందని జిల్లా ఎస్పీ బి.ఉమామేశ్వర్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం



మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. వాడరేవు తీరంలో ఇటువంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడం జరుగుతుందన్నారు. సముద్రతీరాలకు వచ్చే యాత్రికులు పోలీస్ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సముద్రతీరంలో ఈత కొట్టడం పూర్తిగా నిషేధమని, కేవలం స్నానాలు మాత్రమే ఆచరించాలని ఆయన తెలిపారు. మద్యం సేవించి సముద్రంలోకి దిగడం అత్యంత ప్రమాదకరమని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది మైకుల ద్వారా నిరంతరం హెచ్చరికలు చేస్తున్నప్పటికీ, కొందరు యువకులు వాటిని పెడచెవిన పెట్టి లోతుకు వెళ్తున్నారని, అటువంటి సమయాల్లో రాకాసి అలలు వారిని ప్రమాదంలో పడేస్తున్నాయని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్, మెరైన్, గజఈతగాళ్లతో పాటు డ్రోన్ల నిఘాతో పటిష్ఠ భద్రత కల్పిస్తున్నప్పటికీ ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలను పాటిస్తూ, సూచించిన ప్రదేశాల్లో, నిర్దిష్ట లోతులో స్నానాలు ఆచరించి, సురక్షితంగా విహరించి క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని ఎస్పీ ప్రజలను కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గల్లంతైన యువకుడి ఆచూకీ కోసం రెండు రోజులపాటు నిర్విరామంగా కృషి చేసిన పోలీస్, ఫైర్, మెరైన్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్ఎంపి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా వేణుగోపాల్ ఎన్నిక

తెనాలి టౌన్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త): ఆర్ఎంపి, పిఎంపి రాష్ట్ర అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ నారాయణ వేణుగోపాల్ నియమితులయ్యారు. మంగళవారం పట్టణంలోని కృష్ణ ఇన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో వేణుగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజా సిద్దార్థ ప్రధాన కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో



జరిగిన ఈ సమావేశానికి, రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు జరిగిన అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేణుగోపాల్ ను ఏకగ్రీవంగా తీర్మానించి ప్రకటించారు ఈ సందర్భంగా ఆయనను రాష్ట్ర ప్రతినిధులు తెనాలి డివిజన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ఆర్ఎంపీలు ఎం పి ఎం పి లకు ప్రభుత్వ గుర్తింపు వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెనాలి డివిజన్ ప్రధాన కార్యదర్శి పుల్లారావు, కోశాధికారి రంగారావు కోటేశ్వరరావు, భాస్కరరావు, డివిజన్ పరిధిలోని పలువురు ఆర్ఎంపీలు, పీఎంపీలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఖానస సేవా సంఘం ప్రతినిధులు,బ్రాహ్మణ సేవా సమితి, బ్రాహ్మణ పరిషత్తు, వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య, ఆంధ్ర ప్యారిస్ బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం ప్రతినిధులు, అర్చక సమాఖ్య,అర్చక సేవా సంఘం,తిరుమల శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధని సభ, ప్రతినిధులు వేణుగోపాల్ ను అభినందనలు తెలిపారు.

## పట్టపగలు వ్యక్తి దారుణహత్య

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 14 (ప్రభాతవార్త): పట్టణంలోని చెంచుపేటలో, పట్టపగలు నడిరోడ్డుపై దారుణహత్య జరిగింది.మంగళవారం ఉదయం క్రైస్ట్ భవన్ రోడ్డులో టిఫిన్ కోసం వచ్చిన, జూటూరి తిరుపతిరావు(బుజ్జి)(50) అనే వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు.హతుడు బాపట్ల జిల్లా అమృతలూరు మండలం కోడితాడిపర్రు గ్రామానికి చెందినవాడు. అతను పెదపూడి గ్రామంలో సొసైటీ మెంబర్ గా ఉన్నట్లు తెలుస్తోంది.



ఆయనకు ఐదుగురు కుమార్తెలు కాగా తెనాలిలో నివాసం ఉంటున్న కుమార్తె గండికోట దుర్గ ఇంటికి వచ్చిన నేపథ్యంలో ఉదయాన్నే టిఫిన్ కోసం బయటకు రాగా, ముఖానికి మాస్క్ ధరించి స్కూటీపై వచ్చిన వ్యక్తి హత్య చేసి పరారైనట్లు స్థానికులు చెప్తున్నారు మృతుడు తన కుమార్తెను చూసేందుకు వచ్చి హత్యకు గురవటం స్థానికులను కలచివేసింది. ఘటనా స్థలానికి చేరుకున్న మూడవ పట్టణ పోలీసులు హత్య కేసు నిందితుని కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ లను రంగంలోకి దింపారు.మృతుని స్వగ్రామం కోడితాడిపర్రు లోని సొసైటీ దేవాలయానికి సంబంధించిన, వ్యవహారంలోని విభేదాల కారణంగా హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది.మృతదేహానికి ఘటనా స్థలంలోనే శవపంచినామా నిర్వహించారు.ఇదిలా ఉంటే సోమవారం మూడవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎస్. సాంబశివరావు బాధ్యతలు తీసుకున్న మరుసటి రోజునే నడిరోడ్డుపై దారుణ హత్య కలకలం రేపుతోంది.నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

## జిఎస్టి తగ్గింపుతో బిల్డర్లకు మేలు: కమీషనర్ అప్పల నాయుడు

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 14 (ప్రభాతవార్త): ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలు తగ్గింపులు చేపట్టటం వలన బిల్డర్లకు,ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు పేర్కొన్నారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో నిర్వహించిన సూపర్ జిఎస్టిసూపర్ సేవింగ్స్ వేడుక కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం



ఆయన మాట్లాడుతూ జిఎస్టి 2.0 అమలు వల్ల భవన నిర్మాణ రంగంలో కలిగే లాభాలను బిల్డర్లకు తెలియజేశారు. అంతేకాకుండా బిల్డర్లకు ఇంటి నిర్మాణానికి కావలసిన ఇనుము సిమెంట్ ఇతర ఫర్నిచర్ లపై జిఎస్టి తగ్గింపు వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అంతిమంగా ఇది ప్రజలకు కూడా భారం తగ్గటానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ అధికారి ముత్యాలు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వలన నిర్మాణ రంగంలో కలిగే లాభాలు ఏయే వస్తువులపై జిఎస్టి తగ్గింపు ఉంటుందో ఎంత శాతం మేరకు తగ్గింపు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ పి శ్రీకాంత్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ లు శివన్నారాయణ వాణి లతో పాటు పట్టణంలోని బిల్డర్లు నిర్మాణరంగా సామాగ్రి అమ్మకందారులు పలువురు దుకాణదారులు పాల్గొన్నారు

## జిల్లా అభివృద్ధికి ఖనిజ నిధి వినియోగం

బాపట్ల,అక్టోబర్14,ప్రభాతవార్త: జిల్లా ఖనిజ సంపద నిధి (డీఎంఎఫ్)ని జిల్లా అభివృద్ధికి సక్రమంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో డీఎంఎఫ్ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న, పెద్ద గ్రానైట్ క్వారీలు, ఇసుక క్వారీల నుంచి చట్టబద్ధంగా సీనరేజ్ ద్వారా ఖనిజ సంపద నిధిని సేకరించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో రూ.51.22 కోట్ల నిధి ఉందని, మార్చి



నాటికి మరో రూ.నాలుగు కోట్లు సీనరేజ్ వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాకు వచ్చే ఈ నిధులను జిల్లా అభివృద్ధికి వినియోగించాలన్నారు. ప్రస్తుతం రూ.48.68 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే 42 పనులకు అధికారిక అనుమతులు జారీ చేశామని, వివిధ దశల్లో ఉన్న ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. డీఎంఎఫ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. పర్యవేక్షణ లోపిస్తే పనుల నాణ్యత దెబ్బతింటుందని హెచ్చరించారు. అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, కమిటీలోని అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ మైన్స్ డీడీ రామచంద్ర, కమిటీలోని సభ్యులైన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ విస్తృత పర్యటన
### పారిశుద్ధ్యం, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

బాపట్ల,అక్టోబర్14,ప్రభాతవార్త: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల్లో పురపాలక సంఘ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి మంగళవారం ఉదయం విస్తృతంగా పర్యటించి పారిశుద్ధం, నీటి సరఫరా, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. తొలుత జీబీసీ రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, ప్రధాన రోడ్ల వెంబడి పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ప్రధాన రహదారులపై ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తరలించాలని శానిటరి అధికారులను అదేశించారు.

**వార్డుల్లో ప్రజా సమస్యలపై ఆరా:**
పట్టణంలోని 1వ వార్డులోని బేతని కాలనీలో పర్యటించిన ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వివరాలు అడిగి



తెలుసుకున్నారు. పారిశుద్ధం విషయంలో ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు డోర్ టు డోర్ కలెక్షన్ చేస్తున్నారా అని ఆరా తీశారు. తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను వేరు చేసి మాత్రమే పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు సూచించారు. పరిసరాల పరిరక్షణలో పురపాలక సంఘంతో పాటు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించినప్పుడే సంపూర్ణ స్వచ్ఛత సాధ్యమవుతుందన్నారు. 3వ వార్డులో పారిశుద్ధం, నీటి సరఫరాను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో నేరుగా మాట్లాడారు. వార్డుల్లో ప్రతిరోజు చేస్తున్న కార్యక్రమాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని, సమయపాలన పాటించాలని సూచించారు. రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, డ్రైనేజీల పూడిక పనులను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పూడికలు తీయాలని ఆదేశించారు.

**చెరువు పూడిక పనులు:** రాజీవ్ గాంధీ కాలనీ, యానాది సంఘం నందు చెరువు పూడిక పనులను పరిశీలించారు. రోడ్ల వెంబడి రాకపోకలకు, పారిశుద్ధ్యానికి ఇబ్బందిగా మారి విచ్చలవిడిగా సంచరిస్తున్న ఆవులను గత కొన్ని రోజుల క్రితం పురపాలక సంఘం ద్వారా పట్టుకొని సంరక్షణలో ఉన్నాయని, సదరు యజమానులు అక్టోబర్ 15వ తేదీ సాయంత్రం లోపు తమ ఆవులను తీసుకుని వెళ్లని పక్షంలో వాటిని గో ఆశ్రమానికి తరలించబడతాయని కమిషనర్ గారు తెలిపారు.
అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన ఆహార పదార్థాల రుచి, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి పలు సూచనలు అందించారు. స్వచ్ఛమైన త్రాగునీరును ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.ఎస్.ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ మరియు పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యతకు నిదర్శనం గ్యార్మీ పండుగ


పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త: సమైక్యతకు, సోదర భావానికి, స్నేహానికి ప్రతీకగా నిలిచే పండుగ గ్యార్మీ అని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నాల్గవ వార్డులో బాబు ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో జరిగిన గ్యార్మీ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.



మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి పండుగల్లో మా కుటుంబం మొదటి నుంచి పాల్గొంటుందన్నారు. మా నాన్న స్వర్గీయ వీరయ్యచౌదరి హయాం నుంచి ముస్లింలతో కలిసిమెలసి ఉండేవారని, అదేవిధంగా తాను కూడా ముస్లింల పట్ల సోదర భావంతో వారి పండుగల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నానని, ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముస్లిం సోదరులు ప్రతి ఏటా ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా ఈ పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీ వస్తుందన్నారు. తొలుత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నరేంద్రకుమార్ భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించి భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా, పఠాన్ పిరోజ్‌కాన్, షేక్ బాజిసాహెబ్, రవి ఫీస్వీట్ అధినేత కరిముల్లా బాజి, షేక్‌యాసిన్‌బాబా, లాడెన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి ఆత్మీయ జ్ఞాపకాలను పంచిన ఆత్మీయ సమావేశం

పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త: శ్రీ భావనారాయణస్వామి ఓరియంటల్ హైస్కూల్-1975-76 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ పంచమ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కలియ తిరుగుతూ చిన్ననాటి జా ్ఞపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఏరా....ఏంటి



ఇంకా....చిన్నప్పుడు ఉన్నట్లే ఉన్నావే...అంటూ జోక్స్ వేసుకొంటూ తమాషాగా గడిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నెన్నో కబుర్లతో, ఊసులతో, ఆటపాటలతో మైమరచిపోయి వెలకట్టలేని ఆనందాన్ని పొందారు. ఆనాటి గురువులు శఠగోపాచార్యులు,భాస్కరశర్మ, కొసరాజు గణపతిరావు, రావూరి నాగేశ్వరరావు, రంగాచార్యులు, అంజయ్య ఈ విధంగా ప్రతి ఒక్క గురువుతో వారికికున్న సంబంధాన్ని, గత స్మృతులను నెమరువేసుకొన్నారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి 65సంవత్సరాలు దాటిన వీరంతా ఆదర్శమైన ఆత్మీయ సమ్మేళనాలకు శ్రీకారం చుట్టారు. నాలుగేళ్ళ క్రితమే ఈ బ్యాచ్ ఆగామి తరానికి ఆదర్శవంతం....ఈనాడు పాఠశాల భౌతికంగా లేకపోయినప్పటికీ మానసికంగా అందరి హృదయాలలో సుప్రతిష్టితమైనదనే అపూర్వ భావన ఈ సమ్మేళనానికి ప్రధాన నేపథ్యం అయింది. ఈ కార్యక్రమంలో ఎం.కృష్ణకిషోర్, నాగలింగం హరిహరపంత్, నారాయణం రాంబాబు తదితరులు ఏర్పాట్లు చేశారు.

## జిల్లా పురోగతికి సమన్వయంతో పనిచేయండి

బాపట్ల,అక్టోబర్14,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా పురోగతికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ, మున్సిపాలిటీ విభాగాల పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెత్త సేకరణ తడి, పొడి చెత్త సేకరణలో ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణలో వెనుకబడిన పది



పంచాయతీలకు కాషన్ నోటీసులు జారీ చేయాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ విషయంలో జిల్లా ప్రస్తుతం 12వ స్థానంలో ఉందని, దీనిని మూడవ స్థానానికి చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు.కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు.
పంచాయతీలలో ప్రతిరోజూ క్లోరినేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, అన్ని ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు. గత 15 రోజులలో ట్యాంకులను శుభ్రపరచని గ్రామాలపై వివరణ ఇవ్వాలని అదేశించారు. స్వామిత్వ కార్యక్రమాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.. బాపట్ల మండలం గ్రౌండ్ ట్రూతింగ్‌లో వెనుకబడి ఉందని, దీనిని 100 శాతం పూర్తి చేయాలని, వెట్రోజేషన్‌ను రోజుకు 1000కి పెంచాలని ఎంపీడీఓలకు సూచించారు. సర్వే విషయంలో ప్రజలకు ముందుగా సమాచారం ఇవ్వడం, వారి భూమి వద్దకు వచ్చి సర్వే చేయడం, సర్వేయర్లు డబ్బులు అడగడం వంటి అంశాలపై ప్రజాభిప్రాయంలో జిల్లా వెనుకబడి ఉందని, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు ప్రణాళికాబద్ధంగా పనిచేసి జిల్లాను మూడో స్థానంలో నిలపాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు దీనిపై దృష్టి సారించాలన్నారు. ప్రజాభిప్రాయంలో తేడాలుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లకు లెగసీ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, రోజువారీ గార్బేజీని జిందాల్‌కు తరలించాలన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో 12 కమ్యూనిటీ టాయిలెట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరయ్యాయని, వెంటనే టెండర్లు పిలిచి నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. చీరాలలో కమ్యూనిటీ టాయిలెట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆవుల కోసం గోశాల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని, కుక్కలకు వ్యాక్సినేషన్ వేయించాలన్నారు.అన్నా క్యాంటీన్లకు నోడల్ అధికారులను నియమించాలని, నాణ్యతతో, నిర్దేశిత కాలం ప్రకారం క్యాంటీన్లను నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఇంటింటికి చెత్త సేకరణ చాలా ముఖ్యమని, ఇది సమర్థవంతంగా జరిగితే జిల్లా పురోగతి వృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, పీడీ హౌసింగ్ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి పీడీ డీఆర్‌డీఏ లవన్నతో పాటు వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, మండల గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి అధిక రుణాలు ఇవ్వండి

బాపట్ల,అక్టోబర్14,ప్రభాతవార్త: వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు అత్యధికంగా రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన ఈ మేరకు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉందని, రైతులను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. పంటల సాగు సమయంలో రైతులకు విరివిగా రుణాలు అందించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి రూ.15,820 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, వ్యవసాయ రంగానికి రూ.12,080 కోట్లు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు కేవలం రూ.3,472 కోట్లు (28.74 ) మాత్రమే రుణాలు ఇవ్వడంపై ఆయన



అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్ధ సంవత్సరం గడిచినా పురోగతి మందకొడిగా ఉండటానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక ప్రణాళికను విస్మరించవద్దని, రైతులకు సేవలందించాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందన్నారు. జిల్లాను అన్నింటిలో మూడో స్థానంలో నిలపడంలో బ్యాంకర్ల సహకారం తప్పనిసరి అన్నారు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వకపోవడం మంచి పద్ధతి కాదని తీవ్రంగా హెచ్చరించారు. ఎనిమిది వేల మంది కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, కేవలం 2,326 మంది కౌలు రైతులకు రూ.8.80 కోట్లు మాత్రమే రుణం ఇవ్వడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.
పెట్టుబడులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కౌలు రైతులను పట్టించుకోకపోవడంపై బ్యాంక్ అధికారులను వివరణ కోరారు. "సమాజంలో ఇబ్బందులు పడుతున్న వారిపట్ల బ్యాంక్ అధికారులు కనికరం చూపాలని మీలాంటి వారు సహకరించకపోతే పంటలు ఎలా సాగు చేయగలరు?" అని ప్రశ్నించారు. కౌలు రైతుల పట్ల చులకన భావం విడిచిపెట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి చేయూతనివ్వాలని కోరుతున్నప్పుడు బ్యాంకులు కూడా అదే విధంగా సహకరించాలని అన్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సజావుగా సాగాలంటే బ్యాంక్ అధికారులు భాగస్వాములు కావాలన్నారు. ప్రజలను గౌరవించి, రుణ సదుపాయం కల్పించి, వారి జీవనోపాధి వృద్ధికి బాటలు వేయాలన్నారు. పేదరిక నిర్మూలన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఈ సమయంలో పేదలకు యూనిట్లు మంజూరు చేస్తే వారి కుటుంబాలు జీవనం సాగించగలుగుతాయన్నారు.ముఖ్యంగా నిరుద్యోగులపై దృష్టి సారించాలని, వారి జీవనోపాధి కల్పనకు రుణాలు ఇవ్వాలని, తద్వారా వేలాది మందికి ఉపాధి మార్గాలు పెరుగుతాయన్నారు. బ్యాంకులకు వచ్చిన ప్రజలను బ్యాంకుల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని, వారి స్థితిని గమనించి ఎలా సహాయం చేయాలో ఆలోచించాలన్నారు. బ్యాంక్ అధికారులు బాధ్యతతో పనిచేయాలని, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్‌లో 15 రోజుల్లో ఏటీఎం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) స్థాపనకు విరివిగా రుణాలివ్వాలన్నారు. ఈ సమావేశంలోడిప్యూటీ కన్వీనర్ సోమేశ్వరరావు,ఎల్‌డిఎం శివకృష్ణ,ఆర్‌బీఐ ఎల్‌డిఓ గిరిధర్,అన్ని బ్యాంకు మేనేజర్లు,జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండి చదువుకోవాలి



పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త: విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడు చక్కగా చదువుకునేందుకు అవకాశం ఉంటుందని వాసవిక్లబ్ రీజినల్ ఛైర్మన్ భవిరిశెట్టి శ్రీదేవి అన్నారు. స్థానిక నేతాజీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హోమియో మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ విద్య ద్వారానే అసమానతలు తొలిగిపోతాయన్న విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల మానసిక స్థితిని గుర్తించి వారికి సరైన చికిత్స ఇప్పించాలన్నారు. విద్యార్థుల స్థాయికి తగ్గట్లుగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. మునిసిపల్ పాఠశాలకు సిమెంట్ బెంచీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ చెక్క అరుణకుమారి, జోన్ ఛైర్మన్ సిల్వర్‌స్టార్ ఆకి కిషోర్, తుమ్మలపెంట భావనారాయణ, గోద్రేజ్ శివ, కొత్తూరి వంశీకృష్ణ, పల్లపోతు గణేష్‌కుమార్, పోలిశెట్టి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త: హఠాత్తుగా గుండె నొప్పి వచ్చినప్పుడు సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. స్థానిక నిడుబ్రోలు ప్రభుత్వాసుత్రిలో సీపిఆర్‌పై అవగాహనా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవగాహనా కార్యక్రమం ఈ నెల 17వ తేదీ వరకు జరుగుతుందన్నారు. సీపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ సీపిఆర్ చేసే విధానాన్ని నేర్చుకోవాలన్నారు. అనంతరం వైద్యశాల సిబ ్బంది అందరూ వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల సక్రమంగా వ్యవహరిస్తామని, వారికి అవసరమైన వైద్య సేవలు అందిస్తామని, తదితర అంశాలకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు.

## సుబేదార్ మేజర్ మస్తాన్‌కు జనసేన ఘన సత్కారం



పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త: ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో అవార్డు అందుకున్న సుబేదార్ మేజర్ అండ్ హానర్ లెఫ్టినెంట్ షేక్ మస్తాన్‌ను జనసేన పార్టీ మంగళవారం ఘనంగా సత్కరించారు. గత నెల 29,20తేదీలలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ సారథ్యంలో వికసిత్ భారత్-2047లో భాగంగా జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన మాజీ సైనికోద్యోగి షేక్ మస్తాన్ ఉత్తమ అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని పొందడం స్వర్ణపురి పట్టణానికే గర్వకారణమని పలువురు జనసేన పార్టీ నాయకులు కొనియాడారు. అనంతరం షేక్ మస్తాన్‌ను దుశ్శాలువాతో, పూల దండలతో, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లంశెట్టి శ్రీధర్, యరసాని నాగభూషణం, షేక్ కరీముల్లా, నాగిశెట్టి సుబ్బారావు తదితరులున్నారు.

## రైతుల ప్రయోజనానికే కొనుగోలు కేంద్రాలు




పొన్నూరు, అక్టోబరు 14,ప్రభాతవార్త: రానున్న సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ముందుగానే కేంద్రాలను గుర్తించేందుకు శ్రీకారం చుట్టిందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. పట్టణంలోని పాత పొన్నూరు, రామాలయం వద్ద ఉన్న రైతు సేవా కేంద్రాలను మంగళవారం తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సంయుక్తంగా పరిశీలించారు. రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకునేందుకు అనువైన రైతే సేవా కేంద్రాలను గుర్తించమని చెప్పడంతో అధికారులు వీటిని గుర్తించే పనిలో పడ్డారు. రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేయాలనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తుందన్నారు. రైతులు ఎలాంటి అధైర్యానికి గురికాకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఆర్వో శ్రీకాంత్, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# జోరుగా సాగుతున్న అమరావతి నిర్మాణం

## కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో గొప్ప గేమ్ ఛేంజర్ : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: 2024లో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే రాజధాని పనులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల త్యాగాలను స్మరించుకుంటూ గత పాలకులు వారికి చేసిన ద్రోహం, అన్యాయాన్ని సరిచేస్తూ వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. వారి ఆర్థిక సమస్యలు పరిష్కరించి, వారి ప్రయోజనం కోసం ల్యాండ్ ఓనర్ షిప్ అనే పదం తొలగించారు. ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా అమరావతిని నిర్మించాలన్న తన కలల సాకారం దిశగా ముఖ్యమంత్రి నిర్మాణపనులపై శ్రద్ధ పెట్టారు. ఆయన ఆలోచనలు.. ప్రణాళిక బద్ధమైన కార్యాచరణకు నిదర్శనమే నేడు ఆయన చేతులుమీదుగా ప్రారంభమైన సీఆర్డీఏ భవనం. వైకాపా పాలనలో ఎటుచూసినా విధ్వంసమే.. నేడు కూటమి పాలనలో వేగంగా సాగుతున్న పనులతో వెల్లివిరుస్తున్న వికాసం. నాడు అమరావతిని హేళన చేసిన వారు.. నేడు చంద్రబాబు నాయకత్వంలో ఆ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అసూయ చెందుతున్నారు.90 ప్రాజెక్టుల్లో 79 నిర్మాణ దశలో ఉన్నాయి... రాజధాని నిర్మాణంలో భాగమైన పలు ప్రధాన పనులు చురుగ్గా సాగుతున్నాయి. జోరుగా సాగుతున్న అమరావతి పనులు కూటమి ప్రభుత్వ అభివృద్ధి అంకంలో గొప్ప ఛేంజర్ గా నిలిచే అవకాశముంది. మౌళిక వసతులు కల్పన, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ కార్యాలయాలు, రహదారులు, కాలువలు, రిజర్వాయర్ల వంటి నిర్మాణ పనుల్లో రోజురోజుకీ పురోగతి కనిపిస్తోంది. కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక మొత్తం 90ప్రాజెక్టులకు పాలనా అనుమతులు మంజూరు చేస్తే వాటిలో 79 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. మొత్తం పనులు వ్యయాన్ని ప్రభుత్వం సుమారు రూ. 54,693.09 కోట్లుగా నిర్ధారించింది. నిధుల సేకరణలో కేంద్రప్రభుత్వం దశలవారీగా సహాయసహకారాలు అందిస్తోంది. దానిలో భాగంగా తొలివిడతలో రూ. 2,787 కోట్లు మంజూరు చేసింది. అమరావతిని దేశంలోని ముఖ్య నగరాలకు అనుసంధానిస్తూ కొత్త రైల్వే లైన్ కు ఆమోదం తెలిపింది. సీఆర్డీఏ ఆధ్వర్యంలో రూ.12,762.46 కోట్ల వ్యయంతో మొత్తం 19 ప్రాజెక్టులు, ఏడీసీఎల్ ద్వారా రూ.36,737.06 కోట్ల విలువైన మరో 60 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. నాలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 11 వేల మంది కార్మికులు రేయింబవళ్లు పనులు చేస్తున్నారు. వాతావరణం సహకరిస్తే 2027 నాటికి తొలిదశ పనులు పూర్తిచేయాలన్న పాలకుల లక్ష్యం ముందే నెరవేరే సూచనలు మెండుగా ఉన్నాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# కల్తీ మద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: పాపాలు, నేరాలు చేయడం పక్కవారిపై నిందలేయడం జగన్ కు జన్మతహా వచ్చిన నైపుణ్యం. అధికారంలో ఉన్నంతకాలం విషపూరిత మద్యాన్ని రాష్ట్రంలో విచ్చలవిడిగా అమ్మించిన జగన్.. డబ్బు పిచ్చితో చివరకు పేదల ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడలేదు. హానికారక మద్యంతో 30వేల మందిని బలితీసుకున్న కసాయి జగన్. కల్తీమద్యం.. నాటుసారా అమ్మి అమయాకుల్ని చంపేసినవారిని తనపార్టీలో కొనసాగించడమేగాక, వారికి మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించిన నీతిమాలిన చరిత్ర జగన్ దే. వైసీపీ హాయాంలో మల్లాది విష్ణు బార్ లో కల్తీమద్యానికి 6 గురు చనిపోయారు. సదరు నాయకుడిని జగన్ పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు కల్తీమద్యంతో కావలిలో 5 గురిని బలితీసుకున్నా వందలమందిని అనారోగ్యానికి గురిచేసినా జగన్ వారిని పల్లెత్తు మాట అనలేదు. తన పాలనలోనే జంగారెడ్డిగూడెంలో కల్తీసారాకు 27 మంది బలైతే, అవన్నీ సహజమరణాలని అసెంబ్లీలో కట్టుకథలు చెప్పిన కల్తీమనిషి జగన్. అక్రమార్జనే ధ్యేయంగా జగన్ మద్యం ధరలు పెంచడంతో అలవాటు మానలేక శానిటైజర్ తాగి 47 మంది పేదలు చనిపోతే, జగన్ కరెన్సీ మత్తులో కిమ్మనలేదు. అలాంటి వ్యక్తి నేడు కూటమిప్రభుత్వం కల్తీ మద్యం అమ్ముతోందని నిందలేయడం తన కుట్ర రాజకీయాల్లోభాగమే. ఈ వ్యవహారంలో ఏ1 గా ఉన్న జనార్ధనరావు విచారణలో వెల్లడించిన వివరాలే అందుకు నిదర్శనం. దొంగ ప్రమాణాలు.. బెదిరింపులతో చేసిన తప్పులు ఒప్పుకావనే నిజాన్ని వైసీపీనేత జోగి రమేశ్ గ్రహించాలి. కల్తీమద్యం కేసు ఏళ్లతరబడి విచారణ జరిగి.. అసలు వాస్తవాలు ప్రజలకు తెలియకూడదన్న దురుద్దేశంతోనే జోగి సీబీఐ విచారణ కోరుతున్నాడు. కల్తీమద్యం వెలుగుచూసిన వెంటనే చంద్రబాబు కఠిన చర్యలు తీసుకున్నారు.ములకలచెరువు, ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం ఘటన వెలుగుచూసిన వెంటనే కూటమిప్రభుత్వం శరవేగంగా స్పందించింది. వెంటనే విచారణకు ఆదేశించింది. టీడీపీ నాయకులు (గతంలో వైసీపీ వారే) ప్రమేయముందని తెలిసిన వెంటనే వారిపై పార్టీ నాయకత్వం సస్పెండ్ వేటు వేసింది. ఎక్సైజ్ సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు కల్తీమద్యం తయారీ కేంద్రాలపై దాడులు చేసి పలువురిని అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి కల్తీమద్యం ఘటనను సీరియస్ గా తీసుకుని సమగ్ర విచారణ నిమిత్తం నలుగురు ఐపీఎస్ లతో సిట్ ఏర్పాటు చేశారు. కల్తీమద్యమనే మాట వినపడ్డా ఉపేక్షించనని, చర్యలు కఠినంగా ఉంటాయని తేల్చిచెప్పారు. ఈ విధంగా జగన్ తనహాయాంలో నామమాత్రంగా కూడా ఒక్క చర్య తీసుకున్న దాఖలాలు లేవు. కల్తీమద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్.. పిల్లవేర్లు, ప్రధాన కొమ్మలు వైసీపీనేతలు.రాష్ట్రంలో కల్తీ మద్యమనే మహావృక్షానికి తల్లి వేరు జగన్ అయితే.. ఆయనకు సహకరించిన పలువురు వైసీపీనేతలు, అధికారులు పిల్లవేర్లు.. ప్రధాన కొమ్మలు. ఏపీలో మొదలైన కల్తీమద్యం మూలాలు ఖండాలు దాటి ఆఫ్రికా వరకు చేర్చడంలో జగన్ క్రిమినల్ బ్రెయిన్ దే కీలక పాత్ర. ప్రజలు.. రాష్ట్రం.. దేశం గురించి జగన్ ఆలోచించడు. ఆయన ధ్యాసంతా అవినీతి, అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదించడంపైనే ఉంటుంది. ఆ ఆలోచనలకు తోడు విపరీతమైన నేరప్రవృత్తి స్వభావంతో చట్టాలు, న్యాయస్థానాలంటే లెక్కలేనితనం. మితిమీరిన అహంకారం. ఇన్ని అవలక్షణాలున్న వాడిని నమ్మి ముఖ్యమంత్రిని చేసినందుకు ప్రజలు ఐదేళ్లపాటు నరకం అనుభవించారు. అమరావతి, పోలవరం నిర్మాణం ప్రశ్నార్థకమై, రాష్ట్రమే పాతాళానికి పడిపోయింది. జగన్ విధ్వంసం.. వినాశనంతో సర్వం కోల్పోయిన రాష్ట్రానికి, ప్రజలకు చంద్రబాబు 15 నెలల్లోనే ఊపిరి పోశారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్ర స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలలో రజత పథకం సాధించిన ఏఎంజీ విద్యార్థిని ధనూజ



చిలకలూరిపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు రాజమహేంద్రవరంలోని ఎస్ కే వి టి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 70 75 కేజీల విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో రజిత పథకం సాధించడం జరిగింది. ఈ విద్యార్థిని బి ధనుజా ను ఏ ఎం జి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి గారు పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ కుమార్ గారు ఏం జి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే కృపాదానంగారు మరియు ఏం జి హై స్కూల్ పిఈటిలో రాజు, రాజేష్ ఉపాధ్యాయులు అభినందించారు

# చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ చేసిన ఇన్‌చార్జి డిఎస్పీ హనుమంతరావు

చిలకలూరిపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: నరసరావుపేట ఇన్చార్జి డిఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు సోమవారం నాడు చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న డిఎస్పీ కి పట్టణ సిఐ పి. రమేష్ ,





ఎస్సైలు షేక్. రహమతుల్లా, పి. హాజరతయ్య లు ఘన స్వాగతం పలికారు.ఈ తనిఖీలో భాగంగా డిఎస్పీ హనుమంతరావు పోలీస్ స్టేషన్ పరిసరాలను, కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ మరియు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం, డిఎస్పీ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి వారు నిర్వర్తించాల్సిన విధులలో మరింత మెరుగైన పనితీరు కనబరచడానికి అవసరమైన తగు సలహాలు, సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 15న సిజిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్

పెదకూరపాడు, అక్టోబరు 14 ప్రభాతవార్త : కంజ్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్ డ్రెసల్ ఫోరం విజయవాడ ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. రాయపూడిలో కాన్ఫరెన్స్ హాల్లో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం వరకు జరుగుతుందన్నారు. రిటైర్డ్ జడ్జి ఎన్.విక్టర్ ఇమ్మానియేల్, సాంకేతిక సభ్యులు కృష్ణనాయక్, ఆర్థిక సభ్యులు సి.హెచ్.శ్రీనివాసరావు, స్వాతంత్ర్య సభ్యులు శ్రీనివాసరావు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

# ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన



రాజుపాలెం, అక్టోబరు 14 ప్రభాతవార్త : అసిస్ట్ - ఐటిసి ఆధ్వర్యంలో ఘన, ద్రవ వ్యర్థాలపై ఎంపిడివో కార్యాలయ ఆవరణలో మంగళవారం పంచాయితీ సెక్రటరీలకు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రైనర్ సి.హెచ్.బొల్లయ్య మాట్లాడుతూ ఆరోగ్య గ్రామాలుగా మార్చుకునేందుకు తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి వాటిని హరిత రాయబారులకు అందజేయాలన్నారు. పివో రత్నకుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి సహకారం అవసరమన్నారు. ఎంపిడివో శ్రీనివాసరావు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను వేయవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏపివో పి.వెంకటేశ్వర్లు, అసిస్ట్ సివో అనీల్ పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పల్నాడును గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు : కలెక్టర్, ఎస్పీ

నరసరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వాటిని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ బి.కృష్ణారావులు అన్నారు. మంగళవారం మాదకద్రవ్య నివారణ జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, ఎస్పీలు మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ టీములు ఏర్పాటు



చేయాలన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తుల నివాస ప్రాంతాలను తనిఖీ చేయాలన్నారు. పదే పదే గంజాయి రవాణాలో అరెస్ట్ జరిగితే వారి ఆస్తులను జప్తు చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ బి.కృష్ణారావులు తెలియజేశారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నకలీ మద్యం పై వైఎస్సార్‌సిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

నరసరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా వైఎస్సార్‌సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. గుంటూరురోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధులలో సాగింది. స్థానిక అధికారులకువినతి పత్రం అందించారు. ర్యాలీ ప్రారంభంలో పోలీస్‌లకు వైకాపా నాయకుల మధ్య వాగ్వదం, తోపులాటచోటు చేసుకుంది. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను





ఉద్దేశించి డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీ వెనుక సూత్రదారులు, పాత్రదారులు అధికార కూటమి నాయకులేనని తెలిపారు. నకిలీ మద్యం ముడుపులు సిఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు పెద్దస్థాయిలో అందుతున్నాయని తెలిపారు. ఈ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు జోగి రమేష్ పై ఆరోపణలు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన నిందితుడు జైచంద్రారెడ్డి, జనార్ధన్‌రావులు లక్షల్లో నకిలీ మద్యం సీసాలను రాష్ట్రం మొత్తం తరలించి అమ్మకాలు జరిపారన్నారు. రూ.48 వేల కోట్ల అక్రమార్జనలో ప్రభుత్వ పెద్దలకు వాటాలు ఉన్నట్లు తెలిపారు. వైకాపా కోవర్ట్ అయితే తంబళ్ళపల్లి టిడిపి టిక్కెట్‌ను చంద్రబాబు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ కేసులో మరో నిందితుడు సురేంద్రనాయుడును చంద్రబాబునాయుడు జైలు నుండి బయటకు తెచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో యూరియా, నకిలీ మద్యం వంటి వాటితో తెలుగుదేశంపార్టీ కోట్ల రూపాయల అక్రమార్జన చేస్తుందని, ఈ కుంభకోణంలో పూర్తి విచారణ సిబిఐ చే చేయించాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

# జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కొరకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

నరసరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త : జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కొరకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి అధికారి యు.మాధవిలత అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయం నుండి ఎయిడ్స్ నియంత్రణ చర్యలపై మాట్లాడారు. ఐసిటిసి, పిపిటిసిటి, ఏఆర్‌టి, డిఎస్‌ఆర్‌సి, లింక్ ఏఆర్‌టి, ఎన్జీవోస్‌తో సమీక్ష నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణ కొరకు హెచ్ఐవి పరీక్షలను పెంచాలన్నారు. నిర్ధారణ జరిగిన ప్రతి ఒక్కరికీ ఏఆర్‌టికి లింక్ చేయాలన్నారు. అర్హత ఉన్న ప్రతి పేషెంట్‌కు మందులు పెన్షన్‌లు అందించాలన్నారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలలోని పాఠశాలలో సుఖ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిబి అధికారి మాధవిలతతో పాటు క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీబాషా, అధికారులు చైతన్య, కిరణ్, శశిధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపిని టెక్ హబ్‌గా మార్చేందుకు గూగుల్‌తో ప్రభుత్వ ఒప్పందం : కొమ్మాలపాటి



నరసరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త : సిఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల కృషితో ఏపిని టెక్ హబ్‌గా మార్చేందుకు గూగుల్‌తో ఒప్పందం జరిగిందని జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గూగుల్‌తో ఎంఒయు రాష్ట్ర సాంకేతిక అభివృద్ధిలో కొత్త మైలురాయిగా నిలుస్తుందన్నారు. సిఎం చంద్రబాబు దూర దృష్టితో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. యువతకు వేల ఉద్యోగాలు గూగుల్ సంస్థ వలన వస్తాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఐటి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి ఈ ఒప్పందం నిదర్శనంగా నిలుస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

# దీపావళి వెలుగులు అందరికీ పంచాలి



నకరికల్లు, అక్టోబర్ 14 ప్రభాతవార్త : దీపావళి వెలుగులు ప్రతి ఇంట్లో పంచాలని త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం మండలంలోని నర్సింగపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించారు. హిందూ జ్ఞానవేదిక సభ్యులు మాట్లాడారు. గురువు తన జ్ఞానాన్ని శిష్యులతో పంచుకోవాలన్నారు. యోగ మార్గంలో నడిపించి దీపావళి రోజున శరీరంలోనూ, మనస్సులోనూ జ్ఞాన జ్యోతులు వెలిగించాలని సూచించారు. త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక పిడుగురాళ్ళ, చిలకలూరిపేట కమిటీల సభ్యులు కె.సైదారావు, యద్దనపూడి వీరాంజనేయులు, అరుణ, కార్తీక్, నారాయణమ్మ, అనురాధ, వెంకటలక్ష్మి, శ్రీను, ఎం.వీరయ్య, పి.రాఘవ, వై.రామాంజనేయులు, కోటేశ్వరమ్మ, వెంకటేశ్వరనాయక్ పాల్గొన్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌లపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం

సత్తెనపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త : సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో



మంగళవారం స్థానిక సుస్థిరత, అభివృద్ధి లక్ష్యాలలోని థీమ్-5 అయిన పరిశుభ్రత - పచ్చదనంపై శిక్షణ నిర్వహించారు. మండలంలోని సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడివో బండి శ్రీనివాసరెడ్డి అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్యక్రమ నిర్వహణ సజావుగా ఉండాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో సంపూర్ణ అవగాహనతో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ జరగాలన్నారు. స్వచ్ఛరథం, హరితరాయబారుల హక్కులపై మాట్లాడారు. మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు షేక్.రెహమాన్, కార్యదర్శులు కుంభా వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

# ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రామావత్ ఏడుకొండలు నాయక్,బాణావత్ రామునాయక్ ఎన్నిక




వినుకొండ, అక్టోబర్14, ప్రభాతవార్త: ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక, ప్రమాణస్వీకార కార్యక్రమం విజయవాడ నందు ఘనంగా జరిగింది. వినుకొండ ప్రాంతానికి చెందిన రామావత్ ఏడుకొండలునాయక్, బాణావత్ రామునాయక్‌లు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా రామావత్ ఏడుకొండలునాయక్, బాణావత్ రామునాయక్‌లు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బాణావత్ చక్రినాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జటావత్ రాంబాబునాయక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంకితభావంతో పని చేసి ఏఐబిఎస్ఎస్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన 'బొల్లా' ను శిక్షించాలి: మహిళా సంఘాల డిమాండ్



వినుకొండ, అక్టోబర్14, ప్రభాతవార్త: ఆడవాళ్ళంతా తాగుబోతులు అంటూ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. స్తూపం సెంటర్ నందు మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. బొల్లాపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ మేరకు పట్టణ పోలీస్‌స్టేషన్ నందు పట్టణ సీఐ ప్రభాకర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షకీలా దస్తగిరి, తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బీజేపీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో పాఠశాలకు బీరువా అందజేత



వినుకొండ, అక్టోబర్14, ప్రభాతవార్త: రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో దాత నాగేంద్రుడు మాష్టారు సహకారంతో స్థానిక హనుమాన్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాల ఆఫీసుకు బీరువాను, ఓబయ్య కాలనీలోని ఎంఈవో ఆఫీసుకు పోర్టబుల్‌మైక్ సెట్‌ను మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం నాగేంద్రుడు మాష్టారును పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యేరువ వెంకటనారాయణ, కార్యదర్శి ఎం.ఎస్ బాజీ, ట్రెజరల్ నవీన్, జిల్లా ముఖ్యులు ఆలా శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు, ఎంఈవో జఫ్రుల్లా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకుల సమావేశం




వినుకొండ, అక్టోబర్14, ప్రభాతవార్త: పట్టణంలోని వైకాపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. వైకాపా చేపట్టిన కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమంపై ఈ సమావేశంలో చర్చించారు. మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి మద్దతుగా సంతకాలు సేకరించాలని నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తాత్కాలిక షాపుల నిర్మాణానికి స్థలాలు పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



నకరికల్లు, అక్టోబర్ 14 ప్రభాతవార్త : జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మెప్మా ఆధ్వర్యంలో తాత్కాలిక షాపుల నిర్వహణకు అవసరమైన నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులకు సూచించారు. షాపులకు సంబంధించిన స్థలాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలనకు మెప్మా కీలకపాత్ర పోషిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు సంబంధించి మార్కెటింగ్ చేసేందుకు తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసేందుకు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్ట్ డైరెక్టర్‌తో పరిశీలన చేయడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడమే ముఖ్యమన్నారు. ముఖ్యంగా పట్టణంలోని ఆరు కూడళ్ళలో రోడ్డు మార్జిన్‌లలో స్థలాలను పరిశీలించారు. మెప్మా ఐరన్ కంటైనర్లతో ఈ షాపులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రూ.2.74 లక్షల గ్రూపులకు రూ.22.62 లక్షల మంది మహిళల ఉత్పత్తులకు షాపులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి నెల ఇలాంటి కార్యక్రమాల ద్వారా సభ్యులు రూ.5 వేల నుండి రూ.15 వేల వరకు ఆదాయం పొందవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ డిఈ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రికెట్ టోర్నమెంట్‌లో ఏఎంరెడ్డి విద్యార్థుల ప్రతిభ



నకరికల్లు, అక్టోబర్ 14 ప్రభాతవార్త : జాతీయస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ఇలెవన్ 11 క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి అండర్-19 క్రికెట్ టోర్నమెంట్‌లో తమ విద్యార్థులు రాణించారని కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల నుండి క్రికెట్ టీములు టోర్నమెంట్‌లో పాల్గొనడం జరిగిందన్నారు. జట్టు సభ్యులు తమ అద్భుత ప్రతిభతో కళాశాలకు గర్వకారణంగా నిలిచారని, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన టీములతో పోటీపడి ఫైనల్స్‌లో రన్నర్స్‌గా నిలవడం జరిగిందని కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సి.హెచ్.మల్లికార్జున, కె.కృష్ణారెడ్డి, పి.డి. ఇమ్మానియేలు, ఈశ్వర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన

రొంపిచర్ల, అక్టోబర్ 14 ప్రభాతవార్త : ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు ఆధ్వర్యంలో మంగళవారం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ నేషనల్ న్యూఢిల్లీ ఆదేశాల మేరకు ఈ నెల నుండి 13 నుండి 17 వరకు కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు. వ్యక్తి అపస్మారకస్థితిలో నాడి, శ్వాస అందని సమయంలో కార్డియక్ అరెస్ట్‌కు గురవుతాడని తెలిపారు. సిపిఆర్‌తో ఆగిపోయిన గుండెను, ఊపిరితిత్తులను తిరిగి పని చేసే విధంగా మలచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో విద్యార్థులకు రీసెర్చ్ వర్క్‌షాప్

రొంపిచర్ల, అక్టోబర్ 14 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు పిసిబి డిజైన్ అర్డినో అనే అంశంపై వారం రోజుల పాటు రీసెర్చ్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. విజయవాడకు చెందిన పర్పుల్ టెక్నాలజీస్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగిందని కళాశాల సెక్రటరీ షేక్.కరీమ్ మొహిద్దీన్ తెలియజేశారు. రీసోర్స్ పర్సన్‌గా పి.సుధాకర్ హాజరై మాట్లాడారు. నేటి సాంకేతిక పోటీ ప్రపంచంలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు డిజైన్ ఎలక్ట్రానిక్ పరికరాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల గురించి వివరించారు. సృజనాత్మకతను విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ షేక్.షరీఫ్, ఛైర్మన్ షేక్.మీరావలి, డైరెక్టర్ షేక్.నజీమా, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై కెఆర్ కళాశాలలో అవగాహన

నరసరావుపేట టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త : సిపిఆర్ పై కెఆర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రవి, కళాశాల జాయింట్ సెక్రటరీ పి.శ్రీనివాసప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ట్రైనర్ నాగరాజు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అనీల్‌కుమార్, ఒన్నూరుసాహెబ్, తేజస్విని లు సిపిఆర్ గురించి వివరాలు తెలియజేశారు. గుండెకు, ఊపిరితిత్తులకు రక్త ప్రసరణ ఆగినప్పుడు సిపిఆర్ చేయకపోతే ప్రాణం పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు.

15-10Pg5 9th_15-10Pg5.qxd 10/14/2025 9:46 PM Page 1



# 71 మందితో బీహార్ బిజెపి తొలి జాబితా

## కేంద్ర మాజీ మంత్రి, ఇద్దరు డి.సిఎంలకు చోటు, స్పీకర్ నందకిశోర్ యాదవ్‌కు దక్కని కమలం టికెట్

**పాట్నా, అక్టోబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి 71 మంది పేర్లతో తొలి జాబితా విడుదల చేసింది. ఇందులో 9 మంది మహిళలకు కమలం పార్టీ టికెట్లు ఇచ్చింది. ఈ జాబితాలో మాజీ కేంద్ర మంత్రి రాంక్రిపాల్ తరఫున బిజెపి 101, జెడియు 101, ఎల్‌జెపి(ఆర్‌వి) 29, ఆర్‌ఎల్ఎం 6, హెచ్ఎఎం 6 సీట్లలో పోటీ చేస్తున్నాయి. ఈ మేరకు కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరిన విషయం తెలిసిందే.





యాదవ్, ఇద్దరు డిప్యూటీ సిఎంలు పేర్లుండగా, స్పీకర్ నందకిశోర్ యాదవ్‌కు చోటు దక్కలేదు. డిప్యూటీ సిఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాల తారాపూర్, లఖిసరాయ్‌ల నుంచి పోటీ చేస్తుండగా, మాజీ కేంద్ర మంత్రి రాంక్రిపాల్ యాదవ్ దానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇక అసెంబ్లీ స్పీకర్ నందకిశోర్ యాదవ్ 2010 నుంచి పాట్నా సాహిబ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఈసారి ఆ స్థానం నుంచి రత్నేష్ కుశ్వాహాను బిజెపి బరిలోకి దించింది. సీనియర్ బిజెపి నేత, మాజీ మంత్రి తార్‌కిశోర్ ప్రసాద్ (కటిహార్), ఆరోగ్య మంత్రి మంగల్ పాండే (సివాన్), మరో మంత్రి నితిన్ నబిన్ (బంకిపూర్)లకు తొలి జాబితాలోనే టికెట్లు దక్కించుకున్నారు. కామన్‌వెల్త్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ శ్రేయాసి సింగ్ మరోమారు జముయి నియోజకవర్గంలో తన భవితవ్యం తేల్చుకోనున్నారు. 243 బీహార్ అసెంబ్లీలో ఎన్‌డిఎ కూటమి

### ప్రశాంత్ కిశోర్ 65 మందితో రెండో జాబితా

ప్రశాంత్ కిశోర్ తన జన్ సురాజ్ పార్టీ తరఫున 65 మంది అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను విడుదల చేశారు. ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తామని చెబుతూ వస్తున్న ప్రశాంత్ కిశోర్ ఆమేరకు కుల, మత, వర్గ సమీకరణాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అత్యంత వెనుకబడిన తరగతులకు చెందిన 14 మందికి పీకే అవకాశం కల్పించారు. అలాగే మైనారిటీలకు 14 సీట్లు కేటాయించారు. మరో 10 మంది ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులను జన్ సూరజ్ పార్టీ తరఫున పోటీ చేయిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు 116 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ప్రశాంత్ కిశోర్, ఏ స్థానం నుంచి పోటీ చేస్తున్నది ఇంకా వెల్లడించలేదు. అసలు పోటీ చేస్తాడా లేదా అన్నదానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. 1989 భాగల్పూర్ అల్లర్ల బాధితుల తరఫున ఉచితంగా వాదించిన లాయర్ అభయ్ కాంత్ ఝా, సివాన్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ షానవాజ్ ఆలం బధారియా నుంచి పోటీ చేయనున్నారు. రిటైర్డ్ పోలీస్ అధికారి నస్రుల్లా ఖాన్ నోఖా (రోహ్తాస్) నుంచి, ప్రొఫెసర్ శశికాంత్ ప్రసాద్ పుల్వారీ నుంచి బరిలోకి దిగుతున్నారు. మొదటి జాబితా(51)లోని అభ్యర్థులలో 49 మంది తొలిసారి పోటీ చేస్తున్న వారే. మలి జాబితాలోనూ వైద్యులు, న్యాయవాదులు, సివిల్ సర్వీసెస్ మాజీ అధికారులున్నారు.

### తండ్రి టికెట్లిచ్చాడు.. కొడుకు వెనక్కి తీసుకున్నాడు

బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మహాకూటమిలో కీలక భాగస్వామి ఆర్‌జెడిలో తండ్రి, కొడుకుల మధ్య టికెట్ల పంచాయతీ రచ్చకెక్కింది. సోమవారం మధ్యాహ్నం అధినేత లాలూప్రసాద్ యాదవ్ తమ పార్టీ విధేయులు కొందరికి ఫోన్ చేసి, ఇంటికి ఆహ్వానించారు. వారికి స్వయంగా బి.ఫారాలు అందజేశారు. కార్యకర్తలు, అనుచరులతో సంబరాలు చేసుకుంటూ స్వస్థలాలకు వెళ్లిపోయారు. టికెట్ల విషయం తెలిసిన లాలూ తనయుడు తేజస్వి యాదవ్ తండ్రి లాలూపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎవరెవరికి టికెట్లు తీసుకున్నారో వారందరికీ రాత్రి ఫోన్ చేసి, ఆయా బి.ఫారాలు వెనక్కి తీసుకున్నాడు. మహాఘట్ బంధన్‌కు సంబంధించి సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాలేదు. అప్పుడే టికెట్ల కేటాయింపు మంచిది కాదని, అందుకే తేజస్వి యాదవ్ ఆ నిర్ణయం తీసుకున్నారని ఆర్‌జెడి పార్టీ వర్గాలు తెలిపాయి. తండ్రి టికెట్లు ఇస్తే, కొడుకు వెనక్కి తీసేసుకున్నాడంటూ బీహార్ రాజకీయ వర్గాలలో చర్చనీయాంశమైంది.

**మహాకూటమికి కుదిరిన సీట్ల సర్దుబాటు?**

ఆర్‌జెడి- కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఆర్‌జెడి 135, కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. మిగిలిన సీట్లలో కూటమిలోని పార్టీలకు కేటాయించాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు ఆర్‌జెడి పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు సిపిఐ(ఎంఎల్) 18 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది.

# పాక్ పిఎం ప్రశంసలతో ట్రంప్ ఉక్కిరిబిక్కిరి



**ఇస్లామాబాద్, అక్టోబరు 14:** ఇజ్రాయెల్-హమాస్‌ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులోని షర్మ్-షేక్‌లో శాంతి ఒప్పందంపై దేశాధినేతలు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఆయనంత గొప్ప అధ్యక్షుడు లేడన్నట్లు వ్యాఖ్యలు చేశారు. షరీఫ్ మాటలకు ట్రంప్ ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. చివరకు తాను మాట్లాడాల్సింది ఏమి లేదంటూ చేతులెత్తేసి ఇంటికి వెళ్లిపోదామంటూ షరీఫ్‌తో చమత్కరించారు. షెహబాజ్ మాట్లాడుతూ 'ఈ రోజు చరిత్రలో గొప్ప రోజులలో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యింది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు' అని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్-పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. 'భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంతోపాటు కాల్పుల విరమణ సాధించడానికి ట్రంప్ అసాధారణ ప్రయత్నాలు చేశారు. భారత్-పాక్ రెండూ అణ్వస్త్ర శక్తులు. ఆ నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలేవారు కాదు. ఇందుకుగాను నోబెల్ శాంతి బహుమతికి పాక్ ఆయన్ను నామినేట్ చేసింది. ఇది అందుకునేందుకు ఆయన అర్హుడు. ఇప్పటివరకు ఏడు యుద్ధాలు ఆపారు. ఇది ఎనిమిదవది' అంటూ షరీఫ్ తన ప్రసంగాన్ని ముగించారు. షరీఫ్ ప్రసంగం నేపథ్యంలో అక్కడే ఉన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోని నోటిమీద చేయి వేసుకొని చూస్తూ ఉండిపోయారు. షరీఫ్ ప్రసంగం తర్వాత ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. షరీఫ్ ప్రసంశలతో ఉబ్బితబ్బిబ్బయిన ట్రంప్ ఇది తాను ఊహించలేదన్నారు. ఇంకా తాను మాట్లాడేందుకు ఏమీ లేదంటూ ఇంటికి వెళ్దాం అంటూ చమత్కరించారు. దీంతో ఆ ప్రాంగణం మొత్తం నవ్వులు విరిశాయి.

### షరీఫ్ సమక్షంలోనే ట్రంప్ భారత్‌పై పొగడ్తలు

#### ఆ దేశంతో గొడవ పడకండి అంటూ పాక్ ప్రధానికి హితవు

**కైరో, అక్టోబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై పొగడ్తలు కురిపించారు. ఇండియా చాలా గొప్ప దేశమని, తన స్నేహితుడు అక్కడ ఉన్నత పదవిలో ఉన్నాడని వ్యాఖ్యానించారు. ఈజిప్ట్‌లో జరిగిన పీస్‌సమ్మిట్‌లో ట్రంప్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సమిట్‌కు ప్రపంచ దేశాల అధ్యక్షులు, ప్రధానులు, ప్రతినిధులు హాజరయ్యారు. ట్రంప్ వెనకే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ఉన్నారు. ట్రంప్ తన ప్రసంగంలో భాగంగా భారత్‌ను పొగడడంతో పాటు ఇండియా, పాక్ సామరస్యంగా కలిసి ఉంటాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా తన వెనకే ఉన్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఇదే విషయమై అక్కడికక్కడే ప్రశ్నించారు. భారత్‌తో గొడవ పడకుండా కలిసి ఉంటారు కదా?అని అడగగా షెహబాజ్ షరీఫ్‌కు ఏం చెప్పాలో అర్థంకాక అలాగే అన్నట్లు నవ్వుతూ తలూపడం కనిపించింది.



### మీరు చాలా అందంగా ఉన్నారు..

#### ఇటలీ ప్రధానిపై అమెరికా అధ్యక్షుడు ప్రశంసలు

**కైరో, అక్టోబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో మరో సారి వార్తల్లో నిలిచారు. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని సరదా వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఓ అంతర్జాతీయ కార్యక్రమంలో ఇతర దేశాధినేతల సమక్షంలో మెలోనీ అందాన్ని ఆయన బహిరంగంగా ప్రశంసించారు. ఈజిప్టులో జరిగిన ఓ శాంతి ఒప్పందంపై సంతకాల కార్యక్రమానికి ట్రంప్, మెలోనీ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, నిజానికి ఇలాంటి మాటలు చెప్పడానికి నాకు అనుమతి లేదు. బహుశా ఇలామాట్లాడితే నారాజకీయ జీవితం కూడా ముగిసిపోవచ్చు. అయినా సరే నేను ఆ అవకాశాన్ని తీసుకుంటున్నానని అన్నారు. అనంతరం మెలోనీ వైపు చూస్తూ, మిమ్మల్ని అందంగా ఉన్నారని పిలవడంలో మీకు ఎలాంటిఅభ్యంతరంలేదు కదా? ఎందుకంటే మీరునిజంగానే అలా ఉన్నారని పేర్కొన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఆహ్లాదకరంగా మారింది. ప్రధాని మెలోనీతో పాటు అక్కడ ఉన్న ఇతర నేతలందరూ నవ్వులు చిందించారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ జార్జియా మెలోనీ ఒక అద్భుతమైన నాయకురాలని కొనియాడారు. శాంతి ఒప్పందం కోసం ఆమె ఇక్కడికి వచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించినవీడియోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

# అమెరికా అధ్యక్షుడికి మాజీల ప్రశంసలు

## గాజా శాంతి ఒప్పందంపై ప్రపంచనేతల హర్షం



**కైరో, అక్టోబరు 14:** అమెరికా రాజకీయాల్లో అరుదుగా కనిపించే దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆయన రాజకీయ ప్రత్యర్థులు, మాజీ అధ్యక్షులు జో బైడెన్, బిల్ క్లింటన్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇజ్రాయెల్‌హమాస్ మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ, ట్రంప్ చొరవతో కుదిరిన శాంతి ఒప్పందమే ఈ అనూహ్య పరిణామానికి కారణమైంది. ఈ ఒప్పందంలో భాగంగా, రెండేళ్లుగా హమాస్ చెరలో ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలు సురక్షితంగా తమ స్వదేశానికి చేరుకున్నారు. ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా ఈ కీలక ముందడుగు పడింది. ఈ ఒప్పందంపై మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. గాజా ఒప్పందాన్ని ఆయన స్వాగతించారు. ఇలాంటి ఒప్పందం కుదిరేలా చూడటం సులభమైన విషయం కాదు. బందీల విడుదల చాలా సంతోషాన్నిచ్చిందని ఆయన అన్నారు. అమెరికా, ప్రపంచ దేశాల మద్దతుతో మధ్యప్రాచ్యం శాంతి బాట పడుతోందని బైడెన్ వ్యాఖ్యానించారు. మరో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కూడా ట్రంప్ దౌత్యాన్ని కొనియాడారు. హమాస్ దాడితో మొదలైన ఘర్షణలో జరిగిన మానవ నష్టం తీవ్రంగా బాధించింది. ఇప్పుడు కాల్పుల విరమణ జరగడం, 20 మంది బందీలు విడుదల కావడం, గాజాకు మానవతా సాయం అందడం గొప్ప విషయం. ఈ ఘనత అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం, ఖతార్ వంటి దేశాలకు దక్కుతుందని క్లింటన్ ప్రశంసించారు. రాజకీయ ప్రత్యర్థుల నుంచి వస్తున్న ఈ పొగడ్తలపై అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ, ఇదంతా చాలా బాగుంది. వారు వాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. కాగా, ఈజిప్టులోని షర్మ్ ఎల్‌షేక్‌లో ఈ చారిత్రక శాంతి ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరిగాయి. పలు దేశాల అగ్రనేతల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలి సంతకం చేయగా, ఆ తర్వాత ఈజిప్టు, ఖతార్, తుర్కియే అధినేతలు సంతకాలు చేశారు.

# పింఛన్ విత్‌డ్రాలలో భారీ మార్పులకు ఇపిఎఫ్ఒ నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఏడుకోట్లకు పైగా పీఎఫ్ చందాదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పాక్షిక విత్‌డ్రాలకు సంబంధించిన నిబంధనలు సరళీకరిస్తూ ఈపీఎఫ్‌వో బోర్డు నిర్ణయం తీసుకుంది. చందాదారులు తమ ఈపీఎఫ్ ఖాతా నిల్వలో వంద శాతం వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాండవీయ నేతృత్వంలో జరిగిన ఈపీఎఫ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సమావేశంలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్టు కార్మిక మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. ఈపీఎఫ్ సభ్యుల సౌకర్యార్థం ఈపీఎఫ్ స్కీమ్‌లోని పాక్షిక విత్‌డ్రా నిబంధనలను సులభతరం చేయాలని సీబీటీ నిర్ణయించింది. తాజా నిర్ణయంమేరకు చందాదారులు ఉద్యోగి, యజమాని వాటాతో సహా ప్రావిడెంట్ ఫండ్‌లోని అర్హమైన బ్యాలెన్స్‌లో వంద శాతం వరకు విత్‌డ్రాచేసుకునే అవకాశం ఉంటుంది. ఈమేరకు 13 క్లిష్టమైన నిబంధనలను ఒక నిబంధనగా క్రమబద్ధీకరించింది. దీనిని మూడు రకాలుగా వర్గీకరించింది. అవి ముఖ్యమైన అవసరాలు (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులు. మరోవైపు ఉపసంహరణ పరిమితులను కూడా సరళీకరించారు. విద్య కోసం విత్‌డ్రాలు పదిసార్ల వరకు, వివాహం కోసం ఐదుసార్ల వరకు అనుమతించారు. ఇక అన్ని పాక్షిక విత్‌డ్రాలకు సంబంధించిన కనీస సర్వీసును 12 నెలలకు తగ్గించారు. ఇంతకు ముందు ప్రత్యేక పరిస్థితుల కింద చందాదారు పాక్షిక ఉపసంహరణకు సంబంధించి ప్రకృతి విపత్తు, సంస్థల లాకౌట్లు/మూ సివేతలు, నిరుద్యోగం, మహమ్మారుల విజృంభణ వంటి కారణాలను స్పష్టం చేయాల్సిన అవసరం ఉండేది. ఇప్పుడు చందాదారు ఏ కారణాన్ని పేర్కొనకుండానే దరఖాస్తు చేసుకో వచ్చు. పీఎఫ్ ఖాతాలో జమ చేసే మొత్తంలో 25 శాతాన్ని కనీస నిల్వగా ఉంచాలన్న నిబంధన తీసుకువచ్చారు. దీంతో ఈపీఎఫ్‌వో అందించే అధిక వడ్డీ రేటు (ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ) ప్రయోజనాన్ని సభ్యులు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇది పదవీ విరమణ సమయానికి నిధిని కూడబెట్టుకోవడానికి దోహదపడనుంది. ఈపీఎఫ్ ముందస్తు ఫైనల్ సెటిల్‌మెంట్‌ను పొందే వ్యవధిని ప్రస్తుత 2 నెలల నుంచి 12 నెలలకు మార్చారు. అలాగే తుది పెన్షన్ ఉపసంహరణ వ్యవధిని 2 నెలల నుంచి 36 నెలలకు మార్చారు. కాగా ఈపీఎఫ్ 95 పెన్షనర్ల ఇంటి వద్దనే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్‌సీ) సర్వీసులు అందించడానికి గాను ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు (ఐపీపీబీ)తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకోవడానికి బోర్డు ఆమోదం తెలిపింది. కాగా. వచ్చే నెల 1నుంచి పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు (డీఎల్‌సీ) ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈ కార్యక్రమం 30 వరకు అమలు కానుంది.




# సముద్రంలోనూ యుఎస్-చైనా ట్రేడ్ వార్



## నౌకలపై సైతం ప్రత్యేక ఫీజులు

**బీజింగ్, అక్టోబరు 14:** అమెరికా-చైనా మధ్య ఇటీవల వాణిజ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గు మన్న సంగతి తెలిసిందే. బీజింగ్‌పై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో ఇరు దేశాల మధ్య మళ్లీ వాణిజ్య యుద్ధం రాజుకుంది. తాజాగా ఇరు దేశాలు నౌకలపై పరస్పర ప్రత్యేక ఫీజులు ప్రకటిం చాయి. అమెరికా యాజమాన్యం నిర్వహణలో ఉన్న నౌకలు, యుఎస్ నిర్వహించే లేదా ఆ దేశ జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు చైనా మంగళవారం ప్రక టించింది. అయితే, చైనా నిర్మించిన నౌకలకు ఈ ఫీజుల నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. అటు అమెరికా కూడా మంగ ళవారం నుంచి ఈ ఫీజులు వసూలు ప్రారం భించింది.

**చివరి వరకూ పోరాడతాం: చైనా:** మరోవైపు, అమెరికా అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. 'వాణిజ్య యుద్ధం, టారిఫ్‌ల అంశంపై మా వైఖరి స్థిరంగా ఉంది. మీరు (అమెరికాను ఉద్దేశిస్తూ) యుద్ధం కోరుకుంటే మే చివరి వరకూ పోరాడతాం. అదే చర్చలు కావాలనుకుంటే మా తలుపులు తెరిచే ఉన్నాయి' అని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు.

ప్రపంచంలో ఎక్కడా దొరకని అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఇటీవల చైనా నియంత్రణలు విధించింది. ఇకపై విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇది ట్రంప్‌నకు కోపం తెప్పించింది. దీంతో బీజింగ్‌పై 100 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అవి నవంబరు 1వ తేదీ నుంచి గానీ, అంతకు ముందు నుంచి గానీ అమలులోకి వస్తాయని తెలిపారు. దీంతోపాటు చైనాకు అమెరికా సంస్థలు ఎగుమతి చేసే కీలక సాఫ్ట్‌వేర్‌ల పైనా నియంత్రణలు విధిస్తామని వెల్లడించారు.

# అఫ్ఘాన్‌తో సంబంధాలు నిలిపేశాం..

## పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్, అక్టోబరు 14:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. ఈ క్రమంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘాన్‌తో ఉన్న అన్ని సంబంధాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు సంబంధించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ప్రతిష్టంభన నెలకొంది. శత్రుత్వాలు లేవని మీరు చెప్పొచ్చు. కానీ ప్రస్తుత పరిస్థితులు దానికి ప్రతికూలంగా ఉన్నాయి. నేటికి దానితో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధాలు లేవు' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య ఉన్న శత్రుత్వం తిరిగి ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా చర్చలకు అవకాశం ఉంటుందా అనే ప్రశ్నకు.. బెదరింపులతో కూడి చర్చలు సరికావన్నారు. బెదరింపులపై చర్యల తర్వాత చర్చలకు అంగీకరిస్తామన్నారు. ఈ సందర్భంగా పాక్ సైనిక ప్రతిస్పందనకు ఆసిఫ్ మద్దతిచ్చారు. దాడికి ప్రతిదాడి సహజమన్నారు. పౌరులను, వారు ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోలేదన్నారు. కేవలం వారి రహస్య స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. అఫ్ఘాన్ పలు ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు. అక్కడ అంతర్జాతీయ ఉగ్రవాదం ఉందని ప్రపంచానికి తెలుసన్నారు. తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టిటిపి) చీఫ్ నూర్ వలీ మోహ్సూద్ గురించి అడగ్గా తాము లక్ష్యంగా చేసుకున్న వ్యక్తి వారి భూభాగంలోనే ఉన్నారని ఆసిఫ్ బదులిచ్చారు. ఈ సందర్భంగా దౌత్య ప్రయత్నాలలో నిజాయితీ అవసరమన్నారు. పొరుగు దేశాలు మాతో సంతోషంగానే ఉన్నాయి. తాజా ఉద్రిక్తతలపై అఫ్ఘానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ మాట్లాడారు. పాక్ తప్ప, పొరుగు దేశాలన్నీ తమతో సంతోషం గానే ఉన్నాయన్నారు. తమకు ఎవరితోనూ గొడ వలు అక్కర్లేదన్నారు. అఫ్ఘాన్‌లో శాంతి ఉందన్నారు.

# సంక్షిప్తంగా..

## మలేసియాలో చిన్నారులను కబళిస్తున్న వింతవైరస్..



**కౌలాలంపూర్, అక్టోబరు 14:** మలేషియాలో వేల మంది చిన్నారులు ఫ్లూ తరహా వ్యాధి బారినపడటం కలకలానికి దారి తీసింది. కొవిడ్ సంక్షోభం తొలి రోజులను గుర్తుకు తెస్తున్న ఈ పరిణామంతో అప్రమత్తమైన ప్రభుత్వం వెంటనే పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అయితే, ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేందుకు తగిన అనుభవం వైద్య సిబ్బందికి ఉందని అక్కడి వైద్య శాఖ డైరెక్టర్ జనరల్ మహమ్మద్ ఆజమ్ అహ్మద్ తెలిపారు. ఇన్‌ఫ్లెక్షన్ల వ్యాప్తి నిరోధానికి సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా ఫాలో కావాలని స్కూల్ యాజమాన్యాలకు సూచించారు. ఎన్ని స్కూళ్లకు సెలవులు ప్రకటించారనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడంచలేదు . దేశ వైద్య శాఖ సమాచారం ప్రకారం, పలు ప్రాంతాల్లో చిన్నారులు ఫ్లూ తరహా ఇన్‌ఫెక్షన్ల బారిన పడ్డారు. 97 ప్రాంతాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉంది. అంతకుముందుకు 14 ప్రాంతాల్లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉండగా కేవలం వారం రోజుల్లో ఇన్‌ఫెక్షన్ క్లస్టర్ల సంఖ్య 97కు చేరుకుంది.

## మిలిటెంట్ల చొరబాట్లను భగ్నంచేసిన ఆర్మీ

**శ్రీనగర్, అక్టోబరు 14:** జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి సోమవారం మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కుప్వారా జిల్లాలోని మచిల్, దుద్నియాల్ సెక్టర్‌లో చొరబాటు యత్నాలను భద్రతా దళాలు భగ్నం చేశాయి. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టాయి .మచ్చిల్ సెక్టర్‌లో నియంత్రణ రేఖకు సమీపంలో సోమవారంరాత్రి భద్రతా దళాలు ఉగ్రవాదుల కదలికల్ని గుర్తించాయి. ఈ క్రమంలో ఎన్‌కౌం టర్ జరగ్గా భారత సైన్యం జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఇక దుద్నియాల్ సెక్టర్‌లో పేలుళ్లు సంభవించడం ఆందోళనకు దారి తీసింది.దీంతో, భద్రతాదళాలు ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టాయి. సరిహద్దు వెంబడి మళ్లీ చొరబాట్లకు ప్రయ త్నాలు మొదలయ్యాయన్న ఆందోళన వ్యక్తమవు తోంది. ఇప్పటికే భద్రతా దళాలు అనుమా నాస్పద ప్రాంతాల్లో ఉగ్రవాద ఏరివేత చర్యలు ప్రారంభించాయి. ఉగ్రవాదులకు సహకరిస్తున్న హ్యాండర్లు, సానుభూతిపరుల నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసే పనిలో ఉన్నాయి.

## మరోదాడికి సిద్ధం అవుతున్న పాక్: మనోజ్‌కుమార్

**న్యూఢిల్లీ,అక్టోబరు 14:** పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు. పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్‌కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది. ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్‌లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే.

## ఫ్లాట్‌కొనాలని వెళ్లి 31వ అంతస్తు పైనుంచి పడి మృతి



**లక్నో, అక్టోబరు 14:** ఒక వ్యక్తి ఫ్లాట్ కొనుగోలు చేయాలని భావించి స్నేహితుడితో కలిసి అపార్ట్‌మెంట్ బిల్డింగ్ వద్దకు వెళ్లిన ఒక వ్యక్తి లోపల భవనం చూద్దామని 31వ అంతస్తు వరకూ వెళ్లి ఆపైనుంచి పడి చనిపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ప్రాపర్టీ డీలర్‌ను కలిసి మాట్లాడిన వెనువెంటనే ఆ బిల్డింగ్ 31వ అంతస్తు నుంచి కిందపడి అతడు మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. 27 ఏళ్ల సత్యం త్రిపాఠి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఇందిరపురంలో నిర్మించిన సాయా గోల్డ్ అవెన్యూ సొసైటీలోని ఒక ఎత్తైన అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేయాలని అతడు భావించాడు. ఆదివారం రాత్రి 8 గంటలకు సత్యం త్రిపాఠి తన స్నేహితుడు కార్తీక్ సింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారితో కలిసి ఫ్లాట్ చూడటానికి ఆ అపార్ట్‌మెంట్ బిల్డింగ్ వద్దకు వెళ్లాడు. ఆ ముగ్గురు సుమారు 50 నిమిషాలు అక్కడ ఉండి మాట్లాడుకున్నారు. ఇంతలో సత్యం త్రిపాఠి ఉన్నట్టుండి బిల్డింగ్ 31వ అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.

15-10pg6exHMNWJQE 10_15-10pg6exHMNWJQE.qxd 10/14/2025 11:14 PM Page 1





## తిరుపతిలో డ్రగ్ ఇంజక్షన్స్ కలకలం

### ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

తిరుపతి, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో మత్తుకోసం డ్రగ్స్ ఇంజక్షన్‌లు వాడుతున్న ముగ్గురు వ్యక్తులను తిరుపతిలోని ఆర్‌సి రైల్వేగేట్ పట్టాలపై పోలీసులు పట్టుకున్నారు. డ్రోన్ సాయంతో దీన్ని గమనించిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని మత్తు ఇంజక్షన్‌లు తీసుకుంటున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి వారిని వెస్టుపోలీసుస్టేషన్‌లో ఉంచి విచారణ చేశారు. కౌన్సెలింగ్ ఇచ్చారు. యువత, వ్యక్తులు మత్తుకు బానిసలు కాకూడదని, జీవితం నాశనం చేసుకోవద్దని ఎస్పీ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన గమనించాలని సూచించారు.



## తప్పుడు పోస్టులపై కఠిన చర్యలు

### ఇద్దరు వైసిపి నేతలు అరెస్టు

తిరుపతి, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో కల్తీమద్యం కలకలం, ప్రజల భద్రత ఎక్కడ అని తప్పుడు వీడియో సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసినట్లు తిరుపతి అదనపు ఎస్పీ రవి మనోహరచారి తెలిపారు. అరెస్టు అయినవారిలో చంద్రశేఖర్ వెంకటేష్ (25), ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం వద్ద వ్యక్తిగత సహాయకుడుగా పని చేస్తున్నాడు. మరొకరు బ్రుంగి నవీన్(38) వైసిపి సోషల్ మీడియా టీం సభ్యుడుగా ఉన్నాడని తెలిపారు. అయితే ఇదంతా అసత్య ఆరోపణలేనని, ప్రభుత్వంపై తప్పుడు పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు తప్పవని అదనపు ఎస్పీ రవి మనోహరచారి హెచ్చరించారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

తిరుపతిరూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా తిరుపతిరూరల్ మండలం అవిలాల గ్రామ పంచాయతీలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ముని కుమార్ (38) అనే వ్యక్తి మృతి చెందాడు. మంగళ వారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు ఇంటిలో మంటలు చెల



రేగాయి. ఇంట్లో నిద్రించే మునికుమార్, అతని తల్లి అప్రమత్తమై బయటకు వచ్చేసారు. ఇంట్లో ఉండే విలువైన వస్తువులు కాలిపోతాయని గమనించిన మునికుమార్ వాటిని తీసుకురావటానికి మళ్లీ ఇంట్లోకి వెళ్ళి అగ్నికి ఆహుతి అయ్యాడు. దట్టమైన పొగ మధ్యలో చిక్కుకొని, ఉక్కిరిబిక్కిరై ఊపిరాడక మృతి చెందాడు. కొడుకు మరణించడంతో వృద్ధురాలైన తల్లి కన్నీరు మున్నీరయ్యారు. మునికుమార్‌కు ఇంకా పెళ్ళికాలేదని, ఆ ఇంట్లో తల్లి కొడుకు మాత్రమే ఉండేవారని స్థానికులు తెలిపారు. మునికుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.



## దుర్గమ్మవారి దర్శనం ఆనందకరం: కేరళ డిజిపి

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 14 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని దర్శించుకోవటం ఎంతో సంతోషంగా వుందని కేరళ రాష్ట్ర డిజిపి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. డిజిపి దంపతులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### డిప్యూటి సిఎంకు దుర్గమ్మవారి వేదాశీర్వచనం



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు దుర్గమ్మవారి ఆశీర్వచనాలను వేదపండితులు అందించారు. మంగళవారం ఆయన కార్యాలయానికి వెళ్ళిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఇఓ వికె శీనా నాయక్‌ల బృందం ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదాలు, జ్ఞాపిక, శేషవస్త్రం అందించారు.

# వేదాల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలి

### నందంపూడి వేద సభలో మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వి రమణ



ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 14 ప్రభాతవార్త: వేద భూమిగా పేరొందిన భారతదేశంలో వేదాలకు తగిన గుర్తింపు లభించడం లేదని, వేద సభలు గ్రామ స్థాయిలో కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో నిర్వహిస్తే వేదాల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తంగా చాటి చెప్పడంతో పాటు వేదాలకు, వేద పండితులకు ఎంతో గుర్తింపు లభించి వారి ఆర్థిక సమస్యలు తీరుతాయని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ అభిప్రాయపడ్డారు. నందంపూడిలో వడ్లమాని లక్షి ్మనారాయణ అవధాని స్మృత్యర్థం ఆయన కుమార్డు సుబ్రహ్మణ్య ఘనాపాటి ఆధ్వర్యంలో వడ్లమాని లక్షి ్మనారాయణ మెమోరియల్ ట్రస్ట్ పేరిట వేద సభను మంగళవారం నిర్వహించారు. మహా మహోపాధ్యాయ శాస్త్రనిధి బ్రహ్మశ్రీ విశ్వనాధ గోపాలకృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశం సంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లని, దక్షి ణ భారతదేశంలోని కోనసీమ ప్రాంతం వేద పండితులకు పుట్టిల్లన్నారు. వేద పండింతులకు ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నాయని అయినప్పటికీ వేదాల ప్రాశస్త్యాన్ని, అర్థాలను సమాజానికి చాటిచెబుతున్నారన్నారు. వేదాలను పటించడం వలన మాతృ భాషను, సంస్కృతిని పెంపొందించుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా వడ్లమాని లక్షి ్మనారాయణ అవధాని మోమోరియల్ ట్రస్టుకు రూ.2 లక్షలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి ఆస్థాన వేద పండితులు ఉపాధ్యాయుల కాశీపతి సోమయాజి ఘనాపాటి, టిటిడి శ్రీ వెంకటేశ్వర హయ్యర్ వేదిక్ స్టడీస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ దువ్వూరి ఫణి యజ్ఞేశ్వరయాజులు, టిటిడి బోర్డు మాజీ సభ్యులు డొక్కా నాథ్ బాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పేరి కామేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు వడ్లమాని పద్మావతి, అనుపిండి బాబ్జి, నూకల శంభూ ప్రసాద్, వడ్లమాని కామేశ్వరరావు, అరిగెల బలరామ్మూర్తి, పితాని వీరాస్వామి, డీఎస్పీ సుంకర మురళీమోహన్, సిఐ ఆర్. భీమరాజు, తహసీల్దార్ బి. చిన్నబాబు, అధిక సంఖ్యలో టిటిడి ఆస్థాన వేదపండితులు పాల్గొన్నారు.

### సింహతలాటం బహుకరణ..

వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని తన మనమడు ప్రముఖ వేదపండితుడు ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్య రవితేజ ఘనాపాటికి బహుకరించిన సింహతలాటం, ఒక లక్ష రూపాయల నగదును జస్టిస్ వెంకటరమణ రవితేజ ఘనాపాటి చేతికి అలంకరించి, నగదును అందించి సత్కరించారు.

# సులభ దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు

### శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒ డి.బాపిరెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త: రానున్న కార్తీక మాసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ముఖ్యంగా మహిళా భక్తులకు సులభ దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. కార్తీక మాసంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి స్థానిక భక్తులే కాకుండా మహిళా, పొరుగు రాష్ట్రాల నుంచి భక్తుల సంఖ్య అధికంగా ఉంటుందని కాబట్టి ప్రత్యేక ఏర్పాట్లుతో పాటు దర్శన వేళలు మార్పు చేస్తున్నట్లు వివరించారు. ఈ నెల 20 నుంచి కొత్త పూజా విధానాలను అమలు చేస్తునట్లు వివరించారు. పలు మార్పులు చేస్తున్నట్లు వివరించారు. స్వామి అమ్మవార్ల అభిషేకం, మహాన్యాస పూర్వక ఏకాధశ రుద్రాభిషేకాలు, మృత్యుంజయస్వామి చేయదల్చుకున్న భక్తులు ప్రత్యేక వేబ్‌సెట్‌ను రూపొందించినట్లు వివరించారు. అభిషేకం టిక్కెట్లును వెబ్‌సైట్ ద్వారానే నమోదు చేసుకోవాలని ఇఓ సూచించారు. టిక్కెట్లు అన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తరువాత భక్తులు దర్శనానికి అభిషేకాలకు వచ్చిన వార ఆధార్ కార్డు, ఇతర వివరాలను కౌంటర్ నందు పరిశీలించిన పిమ్మటే అనుమతించబడుతుందని కౌంటర్లలో ఎలాంటి పరిస్థితిలో అనుమతించబడదని ఇవో తేల్చిచెప్పారు.



కుమారస్వామి తిప్పపై వెలిసిన సుబ్రమణ్యం స్వామి

### కుమారస్వామికి ప్రత్యేక అలంకారాలు

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి(సుబ్రమణ్యం స్వామి) ఆలయంలో మంగళవారం విశేష పూజలు, అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆలయంలోని మూకేశ్వర తీర్థం ఎదురుగా ఉన్న వళ్ళీ దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి ఆలయంలోనూ, రంగుల గోపురం పక్కనే ఉన్న సుబ్రమణ్యం స్వామి ఆలయంలో, తేరువీధిలోని షణ్ముఖ స్వామి ఆలయంలో అలాగే కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో మంగళవారం పూజలు నిర్వహించారు. విశేషంగా పూజలు నిర్వహించారు. గతంలో ఇక్కడ మొక్కుబడిగా పూజలు నిర్వహించే వారు. అయితే గత మూడు వారాలుగా ఇక్కడ దేవస్థానం ప్రత్యేక అర్చకుని నియమించారు. అలంకారాలను ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్‌ను నియమించారు. ఆయన సారథ్యంలో అలంకారాలు కళ్ళు మిరుమిట్లు గొల్పేలా తీర్చిదిద్దుతున్నారు.

## చిట్టీల పేరుతో రూ.2 కోట్లకు కుచ్చుటోపి

జగ్గయ్యపేట/ పెనుగంచిప్రోలు, అక్టోబరు 14 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలులో చిట్టీలు బంగారం స్కీమ్‌ల పేరుతో జరిగిన భారీ మోసం మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలతోపాటు సేకరించిన సమాచారం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీదుర్గా గోల్డ్ లక్కీ డ్రా స్కీమ్ పేరుతో చెన్నా దుర్గారావు అనే ఫర్నిచర్ వ్యాపారి ప్రజల్ని నమి ్మంచాడు. 22 నెలల కాల పరిమితితో నెలసరి వాయిదాల సొమ్ము సేకరించి ప్రతి నెలా లక్కీ డ్రా అంటూ ప్రచారం చేశాడు. ప్రతి నెల రూ.3 వేలు చెల్లించాలని, ప్రతి నెల 10వ తేదీన తమ దుకాణం వద్ద డ్రా తీస్తామని, డ్రాలో గెలిచిన వారికి 10 గ్రాముల బంగారం ఇస్తామని, గ్రూపుకు 79 మంది సభ్యులతో 22 నెలల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ఇస్తామని నమ్మించి పలు గ్రూపుల్లో సభ్యులను చేర్పించాడు. 2023 నుండి ఈ వ్యాపారాన్ని మొదలుపెట్టాడు. అయితే ఐదు రోజుల క్రితం దుకాణం మూసివేసి ఇంటికి తాళంవేసి కుటుంబంతో సహ కన్పించకుండా పోయాడు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేయటంతో సభ్యులుగా చేరిన బాధితులు తాము మోసపోయామని గ్రహించి లబోదిబో అంటూ పోలీసులకు ఫిర్యాదుచేశారు. లక్కీడ్రా పేరుతో దాదాపు రూ.2 కోట్లకు పైబడి వసూలుచేసి పరారైనట్లు పోలీసులు చెప్తున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగ్గయ్యపేట సిఐ వెంకటేశ ్వర్లు మీడియాకు తెలిపారు. అత్యాశకు పోతే మోసపోవటం తప్పదని పలు మార్లు హెచ్చరికలు చేస్తున్నా అమాయకంగా మోసగాళ్ళను నమ్మి నష్టపోతున్నారంటూ పోలీసులు అంటున్నారు.

## అండర్-23 క్రికెట్ టోర్నీకి జగ్గయ్యపేట క్రీడాకారులు



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త: ఆ ంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్-23 కల్నల్ సికె నాయుడు మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్స్‌కు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట క్రీడాకారులు టి. వరుణ్‌సాత్విక్, ఎన్.రాజేష్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర క్రీడాకరులను అభినందించారు. ఎంపికైన ఇరువురు యువకులు స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో ఏసిఏ, కెడిసిఏ బివి సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెక్ ్స్ట అకాడమిలో శిక్షణ పొందుతున్నారు. వరుణ్ సాత్విక్ పాల్గొనే ఆల్ ఇండియా టోర్నమెంట్ ఈనెల 16వ తేదీ నుండి అనంతపురంలో ప్రారంభం కానుంది. అలాగే రాజేష్ ప్రస్తుతం హర్యానాలో జరుగుతున్న ఆల్ ఇండియా వన్‌డే టోర్నమెంట్‌లో పాల్గొంటున్నట్లు కోచ్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

### జగ్గయ్యపేట కరాటే యోధులు గిన్నీస్ బుక్ రికార్డు

చెన్నైలోని ఎస్ఐవిఇటి కాలేజీలో ఈనెల 5వ తేదీన జరిగిన వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ (డబ్ల్యుకెఎంఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఈవెంట్‌లో భారత కరాటే మాస్టర్లు చరిత్ర సృష్టించారు. ఈప్రపంచ రికార్డు ప్రయత్నంలో లక్షమంది కరాటే మాస్టర్లు, విద్యార్థులు భాగస్వాములై నిరంతరంగా 30 నిముషాలపాటు పంచులు, బ్లాకులు, కిక్స్ చేసి చైనా దేశం ముందుగా సాధించిన 80 వేల మంది 20 నిముషాల రికార్డును అధిగమించారు. ఈ చారిత్రాత్మక ఘనతకు జగ్గయ్యపేటకు చెందిన కరాటే గురువు మాస్టర్ ఫైజ్‌మీరా షరీఫ్, ఆయన కుమారుడు మొహ్మద్ అల్లాహ్ షరీఫ్, అలాగే విద్యార్థి అబ్దుల్ చంద్ కూడా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన జట్టులో భాగస్వాములయ్యారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ కరాటే మాస్టర్ ఫైజ్‌మీరా షరీఫ్, మొహ్మద్ అల్లాహ్ షరీఫ్, అజ్మీర్ చంద్రికలను శాలువాలతో సత్కరించి అభినందించారు.

చంద్రబాబు, లోకేష్‌లకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే గుగూల్ కంపెనీతో ఎంఒయు చేసుకుని న్యూఢిల్లీ నుండి తిరిగి స్వగృహానికి విచ్చేసిన రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌కు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మంగళవారం స్వాగతం పలికారు. ఉండవల్లిలో వారి నివాసం వద్ద స్వాగతం పలికి తన సంతోషాన్ని వ్యక్తపర్చారు.



కరాటేలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన జగ్గయ్యపేట చిన్నారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

## జగ్గయ్యపేట మల్లిఖార్జునరావుకు రాష్ట్ర శ్రేష్ట విద్యా సేవా పురస్కారం

జగ్గయ్యపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన చేగు విద్యాలయ ప్రధాన కార్యదర్శి, విద్యాదాన వితరణశీలి, షరాబు వ్యాపారి కొత్తమాసు మల్లిఖార్జునరావును రాష్ట్ర, జిల్లా శ్రేష్ట విద్యా సేవా పురస్కారం వరించింది. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఏపిపిఎస్ఏ- డెమొక్రటిక్ వారు ఇటీవల గుంటూరులో నిర్వహించిన సభలో రాష్ట్ర, జిల్లా శ్రేష్ట విద్యా సేవా అవార్డు పురస్కారాన్ని ప్రధానం చేసింది. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జగ్గయ్యపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాడేపల్లి సోమేశ్వరరావు (సోమయ్య), చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు, కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్ తదితర ప్రముఖులు, పలు విద్యాలయాల ఉపాధ్యాయులు మల్లిఖార్జునరావును అభినందించారు.





## రైళ్లలో ఆకస్మిక తనిఖీలు

### ఒక్క రోజే రూ.కోటికి పైగా ఆదాయం

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త: ప్రస్తుత దీపావళి, ఛాత్ పండుగల సీజన్‌లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో టిక్కెట్‌లు లేకుండా/ సరైన టిక్కెట్‌లు లేని ప్రయాణికుల నుంచి రికార్డు స్థాయిలో దక్షి ణ మధ్య రైల్వే కోటి రూపాయలకు పైగా అపరాధ రుసుము వసూలు చేసి రికార్డు నెలకొల్పింది. దక్షి ణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే ఆదేశాల మేరకు మంగళవారం రైల్వేజోన్ వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు జరిగాయి. ఈ ప్రత్యేక టికెట్ తనిఖీలలో జోన్ ఒకే రోజు అత్యధికంగా రూ.1.08 కోట్ల రూపాయలను రైల్వే జోన్ సాధించింది. టికెట్ లేని ప్రయాణం లేదా అనధికారికంగా ప్రయాణించిన ప్రయాణీకుల నుంచి మొత్తం 16,105 కేసులను నమోదు చేసి, ఆ మొత్తాన్ని వసూలు చేయబడ్డాయి. మంగళవారం ప్రత్యేక స్క్వాడ్ బృందాలు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో దక్షి ణ మధ్య రైల్వే జోన్ చరిత్రలో ఒకే రోజు ఆదాయం కోటిరూపాయల మైలురాయిని దాటడం ఇదే ప్రథమం. భారతీయ రైల్వే అన్నిజోన్ల కంటే మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో ఒక కోటి, ఎనిమిది లక్షల రూపాయలను వసూలు చేయడం రికార్డు. ఈ తనిఖీలలో డివిజన్‌ల వారిగా వసూలు చేసిన మొత్తం వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ డివిజన్‌లో అత్యధికంగా రూ.36.91 లక్షలు, గుంతకల్లు డివిజన్ రూ.28 లక్షలు, సికింద్రాబాద్ డివిజన్ రూ.27.9 లక్షలు, గుంటూరు డివిజన్ రూ.6.46 లక్షలు, హైదరాబాద్ డివిజన్ రూ.4.6 లక్షలు, నాందేడ్ డివిజన్ రూ.4.08 లక్షలు వసూలు చేశారు.




## జాల్నా-తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే రాయలసీమ జిల్లాల మీదుగా జాల్నా- తిరుచానూరు- జాల్నా మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జాల్నా నుంచి తిరుచానూరు వెళ్ళే నెంబర్ 07653 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 19 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి ఆదివారం జాల్నా నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యలో ఈరైలు గుల్బర్గా, షాహ్ బాద్, వాడి, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లి, పీలేరు, పాకాల, తిరుపతి స్టేషన్‌లలో నిలుస్తోంది. తిరుచానూరు నుంచి జాల్నా వెళ్ళే నెంబర్ 07654 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 20 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి సోమవారం బయలుదేరుతుంది. ఈరైలు మార్గమధ్యలో రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్, వాడి, షాహ్ బాద్, గుల్బర్గా స్టేషన్లతోపాటు ఈ మార్గంలోని కర్ణాటక, మహారాష్ట్రలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.

## ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా సివి ప్రవీణ్ ఆదిత్య నియామకం

విజయవాడ, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా సివి ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఏపీఏడీసీఎల్ పూర్తిగా ఏపీ ప్రభుత్వ యాజమాన్య పరిధిలో పని చేస్తున్నది. ఏపీఏడీసీఎల్ పరిధిలో కుప్పం (చిత్తూరు), ఓర్వకల్లు (కర్నూలు), దగదర్తి (నెల్లూరు) గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల పనులు వేగవంతం చేస్తున్న క్రమంలో ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా సివి ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు.



## పాకాలలో ఇద్దరు బాలురను సమయస్ఫూర్తితో రక్షించిన పోలీసులు

పాకాల, అక్టోబరు 14, ప్రభాతవార్త: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీసులు తమ సమయస్ఫూర్తి, అప్రమత్తతతో 11 సంవత్సరాలు, 12సంవత్సరాలు వయసున్న ఇద్దరు బాలురను సురక్షితంగా రక్షించారు. ఈ సందర్భంగా పాకాల ఎస్ఐ ఆర్.మురళి మోహన్ మాట్లాడుతూ పాకాల రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఇద్దరు బాలురు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని రైల్వే పోలీసు నుండి అందిన సమాచారం పై తాము వెంటనే స్పందించి అక్కడికి చేరుకుని బాలురను సురక్షితంగా తీసుకువచ్చి ఆశ్రమం కల్పించామన్నారు. ప్రాథమిక విచారణలో, బాలురు ఈనెల 11వ తేదీ శనివారం ఉదయం 9 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి తిరిగి వెళ్లకపోవడంతో, తల్లి శ్రీలక్ష్మి శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బాలురు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మిస్సయిన బాలురు కుమ్మర వరుణ్(12) తండ్రి మోహన్ రాజు, తరుణ్ (11)తండ్రి సురేంద్ర (సూరి) ఇద్దరూ శ్రీ సత్యసాయి జిల్లా, చెన్నేకొత్తపల్లి మండలం, మేడాపురం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. తాము చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌తో సమన్వయం జరిపి అక్కడి నుండి కానిస్టేబుల్ శ్రీరాములు, హెడ్‌కానిస్టేబుల్ పోతులయ్య కలిసి బాలుర తల్లితండ్రులను పాకాల పోలీస్ స్టేషన్‌కి తీసుకువచ్చారు. ఇద్దరు బాలురను వారి తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా అప్పగించామని చెప్పారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పాకాల పోలీసుల సమయస్ఫూర్తి, సేవాభావాన్ని ప్రశంసిస్తూ అభినందించారు.

15-10P g7exHMNWJQEK 11_15-10P g7exHMNWJQEK.qxd 10/15/2025 12:30 AM Page 1



# గ్రామీణ ముఖచిత్రం మారేలా

# పల్లె పండగ 2.0



- రహదారి వ్యవస్థ మెరుగుపడాలి
- ప్రజారోగ్యం బాగుండాలి
- గ్రామీణులకు ఉన్నత విద్య అందుబాటులో ఉండాలి
- సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి
- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

**విజయవాడ, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గ్రామీణ ముఖ చిత్రం మారాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పల్లె రూపురేఖలు మారాలన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థ అభివృద్ధిచెందాలన్నారు. ప్రాథమిక విద్యనుంచి ఉన్నత స్థాయి చదువులు పల్లెలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజారోగ్యం బాగుండాలన్నారు. ప్రాథమిక వైద్యకేంద్రాలను అభివృద్ధి చెందామన్నారు. మన గ్రామాలు స్వచ్ఛతకు ప్రతిరూపాలుగా ఉండలన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0 సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పల్లెపండుగ-1ని విజయవంతం చేసుకున్నామన్నారు. ఆ నాటి ప్రణాళికలు ఎంత వరకు కార్యాచరణలో పెట్టామనే అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఇదే సందర్భంలో పల్లెల్లో పట్టణ స్థాయి అభివృద్ధికి బాటలు వేసేలా పల్లెపండుగ 2.0 ప్రణాళికలు ఉండాలన్నారు. ఆయన ఇదే సందర్భంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగించేలా పల్లె పండగ 2.0 ప్రణాళికలు ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తాను పదేపదే ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, మనం ఇచ్చిన హామీలన్ని అమలులో ఉన్నాయా? లేదా! అనే అంశంపై పునశ్చరణ జరగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వాతావరణం ఆదర్శనీయంగా ఉండాలన్నారు. అన్ని దిశలా పల్లెలు సంపూర్ణంగా మారేలా ఈ ప్రణాళికలు ఉండాలని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న పల్లె పండుగ 2.0పై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రహదారుల అభివృద్ధి, నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతులు, గోశాలలు, మ్యాజిక్ డ్రైయిన్ల నిర్మాణం తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాలో మంచినీటి సమస్య. జలజీవన్ మిషన్ పరిధిలో పరిష్కారం, ఉపాధి హామీ పనిదినాలు, వేతనాల చెల్లింపులు ఇతర అంశాలపైన డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడారు. ఈ సమీక్షలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఒ.ఎస్.డి. వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ పంచాయతీరాజ్ బాలు నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణతో అన్ని వర్గాలకు విద్యావకాశాలు

## విద్యాశాఖ అధికారుల సమావేశంలో తెలంగాణ వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో విద్యావకాశాల్లో సామాజిక న్యాయం సాధ్యపడిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఇంత కాలం ప్రొఫెషనల్ కోర్సుల్లో నామమాత్రంగా ఉన్న వర్గాలకు, రిజర్వేషన్ల వర్గీకరణతో ఈ ఏడాది సముచిత ప్రాధాన్యం లభించిందని స్పష్టం చేశారు. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన పిల్లలకు కూడా ఈ ఏడాది మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సముచిత సంఖ్యలో సీట్లు రావడం సంతోషంగా ఉందని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే ఇది సాధ్యమైందని మంత్రి తెలిపారు. ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల ప్రకారమే ఈ ఏడాది ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల సీట్లను భర్తీ చేశారు. ఈ మేరకు ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల్లో ఆయా వర్గాల విద్యార్థులకు వచ్చిన సీట్లు, ఇతర అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష చేశారు. మంగళవారం ఉదయం సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ, డాక్టర్ యోగితారాణా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్‌రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బావురి, మెహతర్, మాంగ్, బేడ బుడగ జంగం, మన్నె, కొలుపులవాండ్లు తదితర అత్యంత వెనుకబడిన కులాల పిల్లలకు ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీట్లు వచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు. ఎంబీబీఎస్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 41 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 561 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 324 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు. ఇంజనీరింగ్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 378 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 8246 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 5466 సీట్లు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఫార్మసీలో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 60 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 1603 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 898 సీట్లు వచ్చాయని తెలిపారు. గ్రూప్ 2, గ్రూప్ 3 కులాల పిల్లలు తమకు రిజర్వ్ చేసిన సీట్లతో పాటు, ఓపెన్ కేటగిరీలోనూ పెద్ద సంఖ్యలో సీట్లు సాధించారని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని తమ ప్రభుత్వం నమ్ముతోందన్నారు. ఇందుకు అనుగుణంగానే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలంటే.. ఇంజినీరింగ్, మెడికల్ అడ్మిషన్లలో సీట్లు పొందిన ఎస్సీ కులాల విద్యార్థులు, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రాప్ అవుట్ అవకుండా చూసుకోవాలని విద్యా శాఖ అధికారులకు మంత్రి దామోదర్ రాజ నర్సింహ సూచించారు. అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులు, ఇంగ్లీష్ భాష రాకపోవడం వంటి సమస్యలతో ఆత్మన్యూనత భావానికి లోనయ్యే ప్రమాదం ఉందని, ఇది డ్రాప్ అవుట్స్‌కు దారి తీస్తుందని మంత్రి హెచ్చరించారు. విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి టీచింగ్ ఫాకల్టీని, సీనియర్ స్టూడెంట్లను మెంటార్లుగా నియమించాలని సూచించారు.



## మీతో పొగతాగే అలవాటు మాన్పించాల్సిందే

### ఇటలీ ప్రధానితో తుర్కియే అధ్యక్షుడి ఛలోక్తులు..!

**బీరూట్, అక్టోబరు 14:** ప్రపంచ రాజకీయాలు, యుద్ధ వాతావరణం వంటి తీవ్రమైన అంశాలపై చర్చించేందుకు సమావేశమైన ప్రపంచ నేతల మధ్య జరిగిన ఓ సరదా సంభాషణ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ధూమపానం అలవాటుపై తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలు, దానికి ఆమె ఇచ్చిన చమత్కార సమాధానం ఆసక్తికరంగా మారింది. గాజాలో యుద్ధాన్ని ముగించేందుకు ఈజిప్టులోని షార్మ్ ఎల్‌షేక్‌లో శాంతి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు హాజరైన నేతలు అనధికారికంగా మాట్లాడుకుంటున్న సమయంలో ఎర్డోగాన్, ఇటలీ ప్రధాని మెలోనీ వద్దకు వచ్చి మాట్లాడారు. ఇహ్లాస్ న్యూస్ ఏజెన్సీ ప్రసారం చేసిన వీడియో ఫుటేజ్ ప్రకారం, విమానం నుంచి దిగుతున్నప్పుడు మిమ్మల్ని చూశాను. మీరు చాలా బాగున్నారు. కానీ, మీ చేత పొగతాగడం కచ్చితంగా మాన్పించాలి అని ఎర్డోగాన్ ఆమెతో అన్నారు. ఎర్డోగాన్ మాటలు వినగానే పక్కనే ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ నవ్వుతూ జోక్యం చేసుకున్నారు. "అది అసాధ్యం!" అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి మెలోనీ కూడా అంతే చమత్కారంగా బదులిచ్చారు. నాకు తెలుసు. కానీ నేను స్మోకింగ్ మానేస్తే, నాకు చిరాకు ఎక్కువై ఎవరినైనా ఏమైనా అనేస్తానేమో అంటూ ఆమె నవ్వేశారు. తుర్కియేని పొగాకు రహిత దేశంగా మార్చాలనే లక్ష్యంతో ఎర్డోగాన్ చాలాకాలంగా గట్టి ప్రచారం చేస్తున్నారు. పొగ రహిత తుర్కియే పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మరోవైపు ఇతర దేశాధినేతలతో సత్సంబంధాలు పెంచుకోవడానికి ధూమపానం తనకు ఉపయోగపడిందని మెలోనీ గతంలో ఓ పుస్తకంలో పేర్కొనడం గమనార్హం. గాజాలో కాల్పుల విరమణ, దీర్ఘకాలిక శాంతి స్థాపన వంటి కీలక అంశాలపై చర్చించేందుకు జరిగిన ఈ సదస్సులో ఈ సరదా సంభాషణ ప్రత్యేకంగా నిలిచింది.

## నార్వేలో రాయబార కార్యాలయం మూసేయాలి: వెనిజులా అధ్యక్షుడు

### ప్రతిపక్ష నేతకు శాంతిపురస్కారం ఇవ్వడంపై ఆగ్రహం

**కారకాస్, అక్టోబరు 14:** తమ దేశంలోని విప్ నేతకు నోబెల్ శాంతి పురస్కారం ప్రకటించడంపై వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మాదురో మండి పడుతూ నార్వేపై ప్రతీకారచర్యలకు పూనుకున్నారు. ఏకంగా నార్వేలోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేయాలని ఆదేశాలిచ్చారు. వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడోను నోబెల్ అవార్డుల కమిటీ ఈ ఏడాది శాంతి పురస్కారానికి ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకటనపై వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తనకు వ్యతిరేకంగా పోరాడుతున్న మచాడోను అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేయడంతో నోబెల్ కమిటీపై, నార్వేపై ఆయన మండిపడుతున్నట్లు సమాచారం. దీనికి ప్రతీకారంగా నార్వేలోని తమ దేశ రాయబార కార్యాలయం మూసివేయాలని ఆదేశించారని తెలుస్తోంది. అయితే, ఈ వివరాలేవీ అధికారికంగా బయటకు వెల్లడించలేదు. మచాడోకు నోబెల్ ప్రకటించడంపై వెనెజువెలా ప్రభుత్వం అసలు స్పందించనే లేదు. ఈ క్రమంలోనే వెనెజులా విదేశాంగ మంత్రిత్వశాఖ తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్టు పెడుతూ.. దౌత్య కార్యకలాపాల అంతర్గత పునర్వ్యవస్థీకరణలో భాగంగా నార్వేలోని తమ రాయబార కార్యాలయం మూసివేస్తున్నట్లు వెల్లడించింది. దీంతోపాటు జింబాబ్వే, బుర్కినా ఫాసో వంటి దేశాల్లో తమ ప్రాతినిధ్యం పెంచుకునేందుకు గాను ఆస్ట్రేలియాలోని రాయబార కార్యాలయాన్ని కూడా మూసివేస్తున్నట్లు పేర్కొంది. అయితే, రాయబార కార్యాలయం మూసివేయాలన్న వెనెజువెలా ప్రభుత్వ నిర్ణయంపై నార్వే విదేశాంగ మంత్రిత్వశాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక విషయాల్లో తమ మధ్య విబేధాలు ఉన్నప్పటికీ.. వెనెజువెలాతో తాము చర్చలు కోరుకుంటున్నామని తెలిపింది. నోబెల్ బహుమతి ప్రకటనలలో నార్వే ప్రభుత్వానికి ఎలాంటి ప్రమేయం ఉండదని, నార్వేజియన్ నోబెల్ కమిటీ స్వతంత్రంగా అభ్యర్థులను ఎంపిక చేస్తుందని వివరణ ఇచ్చింది.



### నకిలీ మద్యం కేసు


# వెలుగులోకి కీలకాంశాలు

- హైదరాబాద్‌లో లేబుల్స్ ముద్రణ
- ఇబ్రహీంపట్నంకు తరలింపు
- ఈ తతంగమంతా రవి, శ్రీనివాసరావు సహకారంతో జనార్దన్‌రావు చేసేవాడు
- ఈ ఏడాది ములకలచెరువులోనూ నకిలీ మద్యం తయారీకి శ్రీకారం
- రిమాండ్ రిపోర్టులో పోలీసుల వెల్లడి

**విజయవాడ, అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో ఎక్సైజ్ అధికారులు ఇద్దరు నిందితులను విచారించారు. కీలక సమాచారాన్ని సేకరించారు. మద్యం బ్రాండ్‌ల నకిలీ లేబుల్స్ ముద్రించిన రవితో పాటు మరొకరిని అరెస్ట్ చేసి విచారించారు. నిందితులను రిమాండ్ రిపోర్టులో కీలకమైన విషయాలను పోలీసులు పేర్కొన్నారు. జనార్దనరావుతో రవి చాలా కాలం నుంచి స్నేహం చేసేవాడని తేలింది. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో తయారైన నకిలీ మద్యం సీసాలకు అంటించిన లేబుల్స్‌ను హైదరాబాద్‌లో పలువురి సాయంతో కీలక నిందితుడు జనార్దనరావు ముద్రించి తరలించేవారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు. వీటిని సమకూర్చడంలో ఏ-4 రవి కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. జనార్దనరావుకు రవితో ఎప్పటినుంచో స్నేహం ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన రవి స్థానికంగా పేపర్ మిల్లు నడిపారని నష్టాలు రావడంతో కుటుంబంతో సహ 2018లో హైదరాబాద్‌కు మకాం మార్చారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు రవికి ప్రధాన నిందితుడు జనార్దనరావు రుణం కూడా ఇప్పించారని రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. 2023లో జనార్దనరావుతో కలిసి రవి గోవా వెళ్లారని పేర్కొన్నారు. అక్కడ బాలాజీతో జనార్దన్‌రావుకు పరిచయం ఏర్పడిందని అతడు సరఫరా చేసిన ముడిపదార్థాలతో అదే ఏడాది నవంబరులో ఇబ్రహీంపట్నంలోని పాత ఏఎన్ఆర్ బార్‌లో నకిలీ మద్యం తయారీ ప్రారంభించారని వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ములకలచెరువులోనూ మొదలుపెట్టారని తెలిపారు. తిరుమలశెట్టి శ్రీనివాసరావు సాయంతో నకిలీ లేబుల్స్‌ను హైదరాబాద్‌లో ముద్రించిన వీటిని రవి ఇబ్రహీంపట్నం పంపించేవారని తెలిపారు. సీసాలకు మూతలు, అవసరమైన ఇతర సామగ్రిని సమకూర్చుకునేందుకు పలువురిని జనార్దనరావుకు రవి పరిచయం చేసినట్లు పేర్కొన్నారు. ఇరువర్గాలకు లావాదేవీల విషయంలోనూ రవి అనుసంధానకర్తగా వ్యవహరించినట్లు తెలిపారు. నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్‌లో జనార్దనరావు, జగన్మోహనరావుల వాట్సాప్‌ల నుంచి వచ్చిన చాట్‌లను ఎక్సైజ్ పోలీసులు పరిశీలించారు. పేటీఎం, ఫోన్‌పే, తదితర వాటి ద్వారా సరఫరాదారులకు చెల్లింపులను గుర్తించారు. నకిలీ మూతలను సరఫరా చేసిన దారబోయిన ప్రసాద్‌కు లక్ష చెల్లించారని నిందితుడు బాలాజీ కుమారుడికి ఈనెల 9న రూ.99 వేలు బదిలీ చేశారని పేర్కొన్నారు. జనార్దనరావు, ఏఎన్ఆర్ రెస్టారెంట్ నుంచి పలు దఫాలుగా లావాదేవీలు జరిగాయని గుర్తించారు. జయచంద్రారెడ్డికి దక్షి ణ ఆఫ్రికాలోని అంగోలాలో డిస్టలరీ ఉందని అది బాగా నడుస్తోందని జనార్దనరావు రవితో చెప్పినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అక్కడికి వెళ్లి వ్యాపార అవకాశాలను అన్వేషించాలని చెప్పి రవిని తీసుకుని సెప్టెంబరు 25న అంగోలా వెళ్లారని తెలిపారు. అక్కడ ఉండగానే ములకలచెరువులోని నకిలీ మద్యం తయారీ యూనిట్‌పై దాడుల గురించి సమాచారం వచ్చిందని దీంతో రవిని ఈనెల 5న ఆగమేఘాలపై హైదరాబాద్‌కు పంపించారని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన టి. శ్రీనివాసరావు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. సురేష్ అనే స్నేహితుడి ద్వారా జనార్దనరావు పరిచయమయ్యారు. నకిలీ లేబుల్స్‌ను తయారుచేసి ఇవ్వమని 2023లో శ్రీనివాసరావును జనార్దనరావు కోరినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. తలారి రంగయ్య అలియాస్ రాజును పరిచయం చేయగా దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని షాపులో వీటిని ముద్రించి రవికి అందజేసేవారని పేర్కొన్నారు. ఈఏడాది ఏప్రిల్ నుంచి రమేష్, ఆతర్వాత షేక్ అల్లా భక్షా కూడా ముద్రించి సరఫరా చేశారని తెలిపారు. ఈనెల 8న శ్రీనివాసరావుకు అంగోలా నుంచి జనార్దనరావు ఫోన్ చేశారని పేర్కొన్నారు. అతని విజ్ఞప్తి మేరకు ముంబయి ఎయిర్‌పోర్టు ఈనెల 10న వెళ్లాడని పోలీసులు తెలిపారు. ఆరోజు విమానాశ్రయంలో ఇద్దరూ కలిశారని ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు తన బ్యాగ్‌ను జనార్దనరావు అందజేశారని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అక్కడి నుంచి తిరిగి శ్రీనివాసరావు హైదరాబాద్ రాగా బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. అందులో ఫోన్‌తో పాటు దుస్తులు, వకాలత్ ఫారం, పాస్‌పోర్టు, ఉండగా వాటిని సీజ్ చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 12 మందిని భవానీపురం ఎక్సైజ్ పోలీసులు నిందితులుగా చేర్చారు. తాజాగా మరో నలుగురిని చేర్చారు. వీరిలో 13వ నిందితుడు శ్రీనివాసరావును సోమవారం అరెస్టు చేశారు. 14వ నిందితుడు తలారి రంగయ్య అలియాస్ రాజు, 15వ నిందితుడు రమేష్, 16వ నిందితుడిగా అల్లాభక్ష్‌ను చూపించారు. హైదరాబాద్‌కు చెందిన వీరంతా లేబుల్స్‌ను ముద్రించి, సరఫరా చేశారు.

**రవి, శ్రీనివాసరావులకు 27వరకు రిమాండ్**

సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో రవి, తిరుమలశెట్టి శ్రీనివాసరావులను ఎక్సైజ్ పోలీసులు సోమవారం రాత్రి ఎక్సైజ్ కోర్టు న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. వీరికి న్యాయాధికారి ఈనెల 27 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితులను నెల్లూరులోని కేంద్ర కారాగారానికి తరలించారు.



## మాగంటి సునీతకు బి-ఫామ్

### రూ.40 లక్షల చెక్ ఇచ్చిన కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తదితరలు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీ హిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. కాగా, మాగంటి సునీత బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ సమయంలో హంగులు లేకుండా, కేవలం నలుగురితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

### బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు ఊపందుకున్నాయి. నియోజకవర్గంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అలీ మస్కతి, టీడీపీ సీనియర్ మహిళా నేత షకీలా రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే లక్ష్యంతోనే పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.



## బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలి

### మధుకర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

### తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**వేమనపల్లి, అక్టోబరు 14, ప్రభాతవార్త:** బిజెపి మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం బిజెపి అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆత్మహత్య పట్ల రాష్ట్ర అధ్య క్షుడు ఎన్. రాంచందర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మధుకర్ కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. మేమున్నాం అని మధుకర్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యం, అక్రమ కేసులు, స్థానిక కాంగ్రెస్ నాయకుల వేధింపులు, పోలీసుల బెదిరింపులు మధుకర్ మరణానికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. మధుకర్ మృతికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మధుకర్ ఆత్మహత్య కేసులో దోషులను శిక్షించే వరకు బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు. ఎఫ్ఐఆర్ కాపీలో పేర్లు ఉన్నప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఇవాళనే రామగుండం పోలీస్ కమిషనర్‌ను కలిసి కేసు పురోగతిపై చర్చించనున్నట్లు తెలిపారు. బిజెపి పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎవరు కూడా మన ధైర్యం కోల్పోవద్దని మీకు అన్ని విధాలుగా పార్టీ ఆదుకుం టుందని తెలిపారు. వీరితో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వీ. సుభాష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు కొయ్యల హేమ్మాజీ, గోమాస శ్రీనివాస్, దుర్గం అశోక్, మండల బిజెపి నాయకులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

### అధికారులకు తెలంగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క ఆదేశం





**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త :** సచివాల యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళ వారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీ ణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. సమా వేశంలో ములుగు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది. ములుగు జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఏటూరునాగరం, మంగపేట మండలాల్లో గోదా వరి నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని ఆమె సూచించారు. అలాగే రామప్ప సరస్సుపై పొట్లాపూర్ ఎత్తిపోతల పథకానికి పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామప్ప నుండి లక్న వరం వరకు దేవాదుల పైప్‌లైన్ పనులను ప్రారంభించాలని సీతక్క సూచించారు. ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు అందేలా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయా లని మంత్రి సీతక్క కోరారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ములుగు ప్రాంతం లోని పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్ట్‌ల పురోగతిపై సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.

## అంతర్జాతీయ జర్నల్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న విద్యా ప్రపం చంలో, మనం నేర్చుకునే, బోధించే, ఆవిష్కరించే విధానాన్ని జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్స్ (ఏఐ) ఒక పరివర్తన శక్తిగా మారుస్తుందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ జర్నల్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్1 ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, వైస్‌ఛైర్మన్2 ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గాంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరఫున ప్రచురితమైన ఇంటర్నేషనల్ జర్నల్ స్పెషల్ ఇష్యూను ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంచికలో నాణ్యత గల పరిశోధన పత్రాలు ఉన్నాయని సంచికను విడుదల చేస్తూ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి చెప్పారు. కంటెంట్ సృష్టి, పరిశోధన సంశ్లేషణలో సహాయంబహుళ విషయాల సహకారాన్ని ప్రోత్సహించడంలో కూడా జనరేటివ్ ఏఐ కీలక పాత్ర పోషిస్తుం దన్నారు.

15-10pg10exK 12 GNT_15-10pg10exK.qxd 10/14/2025 10:11 PM Page 1





# రెండో టెస్ట్‌లో భారత్ ఘన విజయం

## 2-0తో వెస్టిండీస్‌పై క్లీన్ స్వీప్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించి, సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఐదో రోజు మంగళవారం 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఆటను ప్రారంభించిన భారత్ మరో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. కేఎల్ రాహుల్ (58 నాటౌట్; 108 బంతుల్లో ఓవర్‌నైట్ స్కోరు 25) అద్భుత హాఫ్ సెంచరీతో, సాయి సుదర్శన్ (39; 76 బంతుల్లో-ఓవర్‌నైట్ స్కోరు 30) మంచి భాగస్వామ్యాన్ని అందించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (13) త్వరగానే వెనుదిరగ్గా, యశస్వి జైస్వాల్ (8) నాలుగో రోజు ఔటయ్యాడు. ఇక విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ రెండు, జోమెల్ వారికన్ ఒక వికెట్ తీశారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా 518 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ జైస్వాల్ (175), గిల్ (129) సూపర్ సెంచరీలతో రాణించగా, జైస్వాల్ రనౌట్‌గా పెవిలియన్ చేరాడు. సాయి సుదర్శన్ (87), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) ఆకట్టుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ 3, రోస్టన్ ఛేజ్ 1 వికెట్ పడగొట్టారు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండిస్‌ను బౌలర్లు ముప్పు తిప్పలు పెట్టారు. కుల్‌దీప్ యాదవ్ (5/82), రవీంద్ర జడేజా (3/46) చెలరేగడంతో విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకే ఆలౌటై, ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కరేబియన్ జట్టు పోరాటాన్ని చూపించింది. జాన్ కాంప్‌బెల్ (115), షై హోప్ (103) సెంచరీలతో మెరిశారు. జస్టిన్ గ్రీవ్స్ (50 నాటౌట్), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) కూడా రాణించడంతో విండీస్ 390 పరుగులకే ఆలౌటైంది. ఇలా బ్యాట్స్‌మెన్, బౌలర్లు సమన్వయంగా రాణించడంతో టీమ్‌ఇండియా మరోసారి క్లీన్‌స్వీప్‌తో సిరీస్‌ను సొంతం చేసుకుంది.

### టేబుల్ టెన్నిస్‌లో..

# భారత్ నిష్క్రమణ

## సింగపూర్ చేతిలో దారుణ ఓటమి

**న్యూఢిల్లీ:** సింగపూర్ చేతిలో దారుణ ఓటమి తర్వాత ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2025 నుండి భారత్ నిష్క్రమించింది. భారత్ మహిళల, పురుషుల జట్లు రెండూ క్వార్టర్ ఫైనల్ దశలోనే ఓడిపోయాయి. భువనేశ్వర్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో నాల్గవ సీడ్‌గా నిలిచిన మహిళల జట్టు సింగపూర్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయింది. ఫలితంగా పతకంపై భారత ఆశలు తొలగిపోయాయి. స్టార్ ప్యాడ్లర్ మానికా బాత్రా ఫామ్‌లో లేనట్లు కనిపించి, తన కంటే వంద స్థానాల కంటే తక్కువ ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థి చేతిలో ఓడిపోయింది. తన మ్యాచ్‌లో 2-1తో ఆధిక్యంలో ఉన్న దియా చిటాలే, నిర్ణయాత్మక క్షణాల్లో సద్వినియోగం చేసుకోలేకపోయింది. యశస్విని ఘోర్పడే భారత్‌ను పోటీలో నిలబెట్టడానికి తీవ్రంగా పోరాడినా, చివరికి సింగపూర్ విజయం సాధించి సెమీఫైనల్లో చోటు దక్కించుకోలేకపోయింది. మరో మహిళల యాక్షన్‌లో, టాప్‌సీడ్ చైనా ఒక గంటలోపు థాయిలాండ్‌ను 3-0తో ఓడించింది, వాంగ్ మాన్యు, సన్ యింగ్షా మరియు కుయ్ మాన్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఇక పురుషుల క్వార్టర్ ఫైనల్స్‌లో ఇరాన్‌కు చెందిన 15 ఏళ్ల బెన్యామిన్ ఫరాజీ ప్రపంచ నంబర్ 2 చైనాకు చెందిన లిన్ షిడాంగ్‌ను 3-2తో ఓడించాడు.





### సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో..

# 'కాస్ట్లీ స్టార్ల'కు రెడ్ కార్డ్

## టీమ్ నుండి నలుగురు ఔట్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 వేలానికి ముందుగా సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ లే ఆఫ్స్ మొదలు పెట్టేంది. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ అద్భుతమైన ఆటతీరు కనబరిచినా ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ వంటి అద్భుతమైన టాప్ ఆర్డర్ ఉన్నప్పటికీ, వారు తమ మొదటి ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు ఓడిపోయారు. చివర్లో చెలరేగినా ప్లేఆఫ్స్ చేరుకోలేకపోయారు. కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సహా అట్టిపెట్టుకున్న ఐదుగురు ఆటగాళ్లపై సన్‌రైజర్స్ రూ.75 కోట్లు ఖర్చు చేసింది. కానీ టోర్నమెంట్‌లో విజయవంతం కాలేకపోయింది. దీంతో వచ్చే ఐపీఎల్ వేలానికి గాను అట్టిపెట్టుకునే గడువు నవంబర్ 15 వరకు ఉండటంతో పేలవ ప్రదర్శన చేసిన ప్లేయర్స్‌ను పక్కనపెట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఈ వేలానికి ముందు మహ్మద్ షమీని వదిలేసే ఛాన్స్ ఉంది. గత సీజన్‌లో రూ.10 కోట్లకు కొనుగోలు చేసిన ఈ ప్లేయర్ 9 మ్యాచ్‌ల్లో 11.23 ఎకానమీ రేటుతో కేవలం 6 వికెట్లు మాత్రమే తీశాడు. ఫాంలేమి, గాయాల బెడద కారణంగా అతడికి వెచ్చించిన సొమ్ము భారీగా ఉంది కాబట్టి రిలీజ్ చేసి వేలంలో మళ్లీ తక్కువ ధరకు కొనే ఛాన్స్ ఉంది. ఇక ముంబై ఇండియన్స్ మాజీ ఓపెనర్ ఇషాన్ కిషన్‌ను గత మెగా వేలంలో రూ.11.25 కోట్లకు కొనుగోలు చేసింది. కిషన్ మూడవ స్థానంలో బరిలోకి దిగాడు. అతని సగటు కేవలం 26.60. ఎస్సార్ 138 కంటే తక్కువ ఉంది. అతను రాజస్థాన్ రాయల్స్ పై సెంచరీ సాధించి అద్భుతమైన ప్రదర్శనను ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత ఏడు మ్యాచ్‌లలో 4 కంటే తక్కువ సగటుతో కేవలం 33 రన్స్ మాత్రమే చేయగలిగాడు. ఇక చివర్లో 94 రన్స్ చేశాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌లు మినహా అతడేం ప్రభావం చూపలేకపోయాడు. అలాగే ముంబైతో కలిసి రెండు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన రాహుల్ చాహర్ ఇండియన్ సర్క్యూట్‌లో అత్యంత అద్భుతమైన స్పిన్నర్లలో ఒకరు. నిజానికి, అతను గత సీజన్‌లో హైదరాబాద్ తరపున ఒకే ఒక మ్యాచ్ ఆడి ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. చాహర్ రూ.3.20 కోట్లతో సన్‌రైజర్స్‌లోకి వచ్చాడు. సో అతడ్ని వదులుకునే ఛాన్స్ ఉంది. అలాగే ఆడమ్ జంపాను కూడా రిలీజ్ చేస్తారని టాక్.

# మహిళల ఆసియా కప్‌లో భారత్ విక్టరీ

## 2-1తో కిర్గిజ్ రిపబ్లిక్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ఓపెనరల్‌లో భారత్ అండర్ 17 మహిళల ఫుట్‌బాల్ జట్టు తొలి విక్టరీ సాధించింది. బిష్కెక్‌లోని డోలెన్ ఒమూర్జాకోవ్ స్టేడియంలో మంగళవారం జరిగిన గ్రూప్ బి మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు క్వాలిఫయర్స్ ప్రచారాన్ని 2-1 తేడాతో ఆతిథ్య కిర్గిజ్ రిపబ్లిక్‌పై విజయంతో ప్రారంభించింది. 27వ నిమిషంలో ఫార్వర్డ్ పెర్ల్ ఫెర్నాండెజ్ ప్రత్యర్థి బాక్స్ లోపల పాస్‌లను త్వరగా ఇచ్చిపుచ్చుకోవడంతో భారత్ తొలి ఆధిక్యాన్ని పొందింది. అయితే, ఆతిథ్య జట్టు వేగంగా స్పందించి, 33వ నిమిషంలో అక్మరల్ సయక్‌బేవా డిఫెన్సివ్ లాప్‌ను సద్వినియోగం చేసుకుని గోల్‌ను సమం చేసింది. ఇరు జట్లు బ్రేక్ స్థాయికి చేరుకునే పరిస్థితి తలెత్తింది. రెండవ అర్ధభాగంలో భారత్ మెరుగైన పోరును కొనసాగించిన నేపథ్యంలో కిర్గిజ్ జట్టు ఎదురుదాడిలో ప్రమాదాన్ని ఎదుర్కోవడంతో హోరాహోరీగా పోరాటం జరిగింది. 90వ నిమిషంలో కెప్టెన్ జులన్ నోంగ్మైథెమ్ నిర్ణయాత్మక క్షణాన్ని సృష్టించే వరకు మ్యాచ్ డ్రా వైపు వెళుతున్నట్లు అనిపించింది. అయితే బంతికి వేగంగా స్పందించి విజేతకు గోల్ చేసి భారత్‌కు మూడు పాయింట్లు అందించింది. ఈ విజయం భారత్ జట్టుకు తమ అర్హత ప్రచారానికి ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రారంభాన్ని ఇస్తుంది. క్వాలిఫయర్స్ ద్వారా మొదటిసారిగా ఎఎఫ్‌సి అండర్17 మహిళల ఆసియా కప్ ఫైనల్స్‌లో చోటు సంపాదించాలని లక్ష్యంగా భారత్ జట్టు పట్టుదలతో ముందుకెళుతోంది. భారత్ జట్టు ఈ వారం చివర్లో తమ రెండవ, చివరి గ్రూప్ బి మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌తో తలపడనుంది.

# వరల్డ్ జూ.ఛాంపియన్‌షిప్‌లో తన్వి, ఉన్నతి, రక్షిత విజయం



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025ను తన్వి శర్మ, ఉన్నతి హుడా తొలి విజయం సాధించారు. నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పతక ఆశావహులు భారత్ టాప్ సీడ్స్ తన్వి శర్మ, ఉన్నతి హుడా, రక్షిత శ్రీ ఆర్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ ప్రచారాలను సునాయాస విజయాలతో ప్రారంభించారు. బాలుర సింగిల్స్ విభాగంలో నలుగురు ఆటగాళ్ళు కూడా తదుపరి రౌండ్ లోకి ప్రవేశించారు. టాప్ సీడ్ తన్వి పోలాండ్‌కు చెందిన విక్టోరి యా కలెట్కాను కేవలం 11 నిమిషాల్లో 15-2, 15-1 తేడాతో ఓడించగా, ఎనిమిదో సీడ్ ఉన్నతి హాంకాంగ్‌కు చెందిన లియు హోయ్ అన్నాపై 23 నిమిషాల్లో 15-8, 15-9 తేడాతో విజ యం సాధించింది. ఆ తర్వాత రక్షిత శ్రీ కెనడాకు చెందిన లూసీ యాంగ్ సవాలును 15-5, 15-9 తేడాతో అధిగమించి తన ప్రచారాన్ని కొనసాగించింది. అలాగే బాలుర సింగిల్స్ విభాగంలో, 11వ సీడ్ రౌనక్ చౌహాన్ శ్రీలంకకు చెందిన తిసాత్ రూపతుంగను 15-3, 15-6తో ఓడించగా, 15వ సీడ్ సూర్యాక్ష్ తావత్ టర్కియేకు చెందిన యిగిట్కాన్ ఎరోల్‌ను 15-5, 15-8తోను, లాల్తాజులా హార్మర్ యుఎస్ఎకు చెందిన లైలాన్ టాన్‌ను 15-11, 15-5తో ఓడించాడు. ఇక జ్ఞాన దత్తు తన సహచరులతో కలిసి 32వ రౌండ్‌లో బ్రెజిల్‌కు చెందిన జోక్విమ్ మెండోంకాను 15-10, 15-13తో ఓడించాడు.

# అంచనాలకు మించిన పసిడి!

## హైదరాబాద్‌లోనే తులం రూ.1.30 లక్షలు దాటిన వైనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** అంతర్జాతీయ పరిణా మాలు, ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న ఒడిదొడుకు లకు తోడు రిజర్వుబ్యాంకుల పాలసీ రేట్ల నిర్ణయాలుకూడా బంగారం ధరలను రోజురోజుకూ పెంచుతున్నాయి. గత చరిత్రలో మనంఎన్నడూ చవిచూడని అంశాలు ఇపుడు మనం చూస్తున్నాం. ఒక్కరోజులోనే 3వేల రూపాయలు పెరిగి తులం బంగారం 1.30లక్ష రూపాయలకు పెరిగిందంటే ఇన్వెస్టర్లు ఈరంగంపై ఎంతగా ఆసక్తిచూపిస్తున్నారో అవగతం అవుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా ఇందుకు కీలకం అవుతున్నాయి. సమీప కాలంలో లక్షలోపు చేరుతుందన్న అంచ నాలు కూడా ఎక్కడా లేవు. మంగళ వారం 24 క్యారట్ల బంగారం ధర హైదరాబాద్‌లో ఒక్కసారిగా పెరిగింది. పదిగ్రాముల 24క్యారెట్లధర రూ.3200 పెరిగి రూ.1.30 లక్షలు దాటేసింది. పదిగ్రాముల విలువలు రూ.1,30, 850గా నమోదయింది. 22క్యారెట్ల తులంబంగారం కూడా రూ.1,21,150 గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే మూడువేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. బంగారంధరలు దేశవ్యాప్తంగా కూడా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఔన్స్ పసిడిధర 4115 డాలర్లకు చేరితే వెండిధరలు 51 డాలర్లకు చేరింది. 2022తోపోలిస్తే ఏడాది ఇప్పటివరకూ 50శాతానికిపైగానే ధరలు పెరిగాయి. ఈధోరణులు ఇలాగే కొనసాగితే బంగారం ధరలు తులం ఒక్కింటికి 1.50 లక్షలు దాటినా ఆశ్చర్యంలేదు.



ప్రపంచ వ్యాప్తంగా నెలకొంటున్న భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య ఒప్పందాల్లో నెలకొంటున్న అనిశ్చితి వంటివి ఒక ఎత్తు అయితే వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు ప్రక టించే పాలసీరేట్లు మరోవైపు బంగారంపై ధరలను పెంచుతున్నాయి. పారిశ్రామిక వినియోగం కూడా పెరుగు తుండటంతో వెండి మార్కెట్‌కూడా ఊపందుకుం టున్నది.

ఇక చెన్నై మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్లధర రూ.1.29 లక్షలు, 22 కేరట్లు రూ.1.18 లక్షలుగా నడుస్తోంది. ముంబయిలో అయితే రూ.1,28,680 గాను, 22 కేరట్లు 1,17,950గాను ఉంది. ఇక ఢిల్లీలో పదిగ్రాముల మేలిమి బంగారం రూ.1,28,830వద్ద కొనసాగింది. 22 కేరట్లు మాత్రం రూ.1,18,100గా ఉంది. అలాగే బెంగళూరులో మేలిమి బంగారం 1,28,680గాను, 22 కేరట్లు 1,17,950గాను కొనసాగింది. కోల్‌కత్తాలో అయితే మేలిమి బంగారం రూ.1,28,680గాను, 22కేరట్లు 1,17,950గాను పలికింది.

# దిగివచ్చిన ద్రవ్యోల్బణం

**వాణిజ్యం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** టోకు ధరలసూచీ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో స్వల్పంగా తగ్గింది. టోకు ధరల సూచీ 0.13 శాతానికి తగ్గిందని మంగళవారం కేంద్రం విడుదల చేసిన డేటా పేర్కొంది. ఆగస్టులో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం 0.52 శాతంగా ఉండగా గత ఏడాది ఇదే నెలలో 1.91 శాతంగా ఉందని నివేదిక చెప్పింది. టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణికి ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా, దుస్తుల తయారీ ధరలు పెరగడమే కారణమని పరిశ్రమల మంత్రిత్వ తెలిపింది. ఆగస్టులో ఆహార ధరలు 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో 5.22 శాతం తగ్గాయి. అదే కాలంలో కూరగాయల ధరలు కూడా తగ్గాయి. ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో కూరగాయల ధరలు 24.41 శాతం చేరాయి. ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 2.33 శాతానికి తగ్గింది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ట్రాక్ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల ప్రారంభంలో తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను 5.5 శాతం వద్ద మార్చలేదు. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయింది. ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, రవాణా పరికరాలు, దుస్తుల తయారీ ధరల పెరుగుదల కారణంగా సెప్టెంబర్ 2025లో టోకు ద్రవ్యోల్బణంలో సానుకూల ధోరణి ఉందని పరిశ్రమల మంత్రిత్వశాఖ తెలిపింది. టోకుధరల సూచీ ప్రకారం ఆగస్టులో 3.06 శాతంతో పోలిస్తే సెప్టెంబర్‌లో ఆహార ధరలు 5.22 శాతం తగ్గాయి. కూరగాయల ధరలు కూడా ఇదే కాలంలో తగ్గాయి. కూరగాయల ధరలు ఆగస్టులో 14.18 శాతంతో పోలిస్తే 24.41 శాతం తగ్గాయి. తయారైన ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.55 శాతంతో పోలిస్తే.. 2.33 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ రంగాల్లో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 2.58 శాతంగా నమోదైంది.గతనెలలో3.17 శాతంగా



ఉంది. రిజర్వుబ్యాంకు తన బెంచ్‌మార్క్ పాలసీ రేట్లను ఈ నెల ప్రారంభంలో 5.5 శాతం వద్దే యథావిధిగా కొనసాగించింది. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయి 1.5 శాతానికి పడిపోయిందని సోమవారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో గణనీయంగా తగ్గి 1.54 శాతానికి చేరుకుంది. గడిచిన ఎనిమిదేళ్లలో ఇదే కనిష్టం. అంతకుముందు నెలలో ఇది 2.07 శాతంగా నమోదైంది. కూరగాయలు, పప్పులతో పాటు ఇతర ఆహార పదార్థాల ధరలు అదుపులో ఉండడం ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5.49 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో మైనస్ 2.28 శాతంగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం మరుసటి ఆరు నెలల ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బీఐ తగ్గించిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాలు, ఖరీఫ్‌లో అధిక సాగు, రిజర్వాయర్లలో భారీగా నీరు ఉండడం, ధాన్యాల బఫర్ స్టాక్ కారణంగా ఆహార ఉత్పత్తులు అదుపులోనే ఉంటాయని అంచనా వేసింది.



# సుజుకినుంచి బర్గ్‌మాన్ హైడ్రోజెన్ స్కూటర్!

**టోక్యో, అక్టోబరు 14:** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ సుజుకి హైడ్రోజన్‌ఇంధన సెల్ స్కూటర్‌ను విడుదల చేయడానికి సిద్ధంగాఉంది. ప్రసిద్ధ బర్గ్‌మాన్ మోడల్ ఆధారంగా ఈ కొత్త స్కూటర్ ఆటోమోటివ్ ప్రపంచంలో కీలక దశను ప్రారంభించినట్లయింది. సుజుకి ఈ కొత్త మోడల్‌తో సాంప్రదాయ మోటార్‌సైకిళ్ల రైడ్ అనుభవం, ఎగ్జాస్ట్ సౌండ్‌ను మిళితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణ అనుకూల వాహనాల వైపు కదులుతోంది. ఈ వాహనంపై ప్రస్తుతం కంపెనీ పరిశోధన, అభివృద్ధి విభాగంలో అధ్యయనం జరుగుతోంది. కొత్త హైడ్రోజన్ బర్గ్‌మాన్ స్కూటర్‌ను జపాన్ మొబిలిటీ షో 2025లో ప్రదర్శించాలని నిర్ణయించింది. స్థిరమైన, పర్యావరణ అనుకూల వాహనాల శ్రేణిని అభివృద్ధి చేయడంలో సుజుకి, దీర్ఘకాలిక ఆసక్తిని ప్రదర్శిస్తుంది.

# ప్రపంచ ఆర్థికవృద్ధికి భారత్ గ్రోత్ ఇంజిన్

## ఐఎంఎఫ్ అధ్యక్షురాలు క్రిస్టాలినా జార్జివా



**న్యూయార్కు, అక్టోబరు 14:** ప్రస్తుత భారతదేశ ఆర్థిక వ్యవస్థ అద్భు తంగా ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివాచెప్పారు. భారతదేశం ప్రపంచవృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా మారుతోందని ఆమె ప్రకటించారు. 2025 ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ వార్షికసమావేశాలకు ముందు ఆమెవ్యాఖ్యలు ప్రాధాన్య తను సంతరించుకున్నాయి. ఈఏడాది ఐఎంఎఫ్, వరల్డ్‌బ్యాంక్ వార్షిక సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసమావేశాలు ఈనెల18 వరకు వాషింగ్టన్ డిసిలో జరుగుతాయి. ఈ సమావేశాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, పేదరిక నిర్మూలన, అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఇదే సమయంలో క్రిస్టాలినా చైనాగురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా వృద్ధి మందగిస్తోండగా, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలకభూమిక పోషిస్తోందని ఆమెచెప్పారు. గ్లోబల్ గ్రోత్ ప్యాటర్న్‌లు మారుతున్నాయి. చైనా మందగిస్తుంటే, భారతదేశంకీ గ్రోత్ ఇంజిన్‌గా ఆవిర్భవిస్తోంది అని ఆమె స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి మెరుగైన పాలసీలు, ప్రైవేట్ సెక్టార్ అనుకూలత, టారిఫ్ ప్రభావాలుతక్కువగా ఉండటం, సానుకూల ఆర్థిక పరిస్థితులు కారణాలుగా ఉంటాయని ఆమె తెలిపారు. ప్రపంచ వాణిజ్యంపై కూడా క్రిస్టాలినా మాట్లాడతూ మారుతున్న ట్రేడ్ టారిఫ్స్ ప్రభావం ఏ మేరకు ఉంటుందన్నది తేలాలంటే కొంత సమయం ఆగాల్సి ఉందని ఆమె చెప్పారు. ప్రస్తుత ట్రేడ్ టారిఫ్స్ కారణంగా అమెరికాలో ధరలు పెరిగి ఇన్‌ఫ్లేషన్ పెరిగే అవకాశం ఉందని, ఇది మానిటరీ పాలసీ, ఆ దేశ అభివృద్ధి మీద ప్రభావం చూపుతుందని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రపంచ దేశాలకు కూడా పలుసూచనలు చేశారు క్రిస్టాలినా. ప్రపంచదేశాలు రుణభారం తగ్గించు కోవాలని, అది ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలను ఉక్కిరిబిక్కిరి చేస్తుందని ఆమె హెచ్చరించారు. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతోన్న దేశాలు రెండిటిలోనూ రుణ స్థాయిలు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయని జార్జివా వ్యాఖ్యానించారు. క్రిస్టాలినా జార్జివా అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్. ఆమె బల్గేరియాకు చెందిన ఆర్థికవేత్త. 2019 అక్టోబర్ 1నుంచి ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి, అక్టోబరు 14:** స్టాక్ మార్కెట్లు మంగళ వారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ద్రవ్యోల్బణం గణాంకాల ఆధారంగా ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. అయితే, చివరివరకు అదే ధోరణిని కొనసాగించడంలో విఫలమయ్యాయి. తొలి సెషన్‌లో సూచీలు పైకి కదిలినా ఇంట్రాడే తర్వాత లాభాల స్వీకరణకు మొగ్గ చూపడంతో పతనమయ్యాయి. మళ్లీ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోలేదు. సెన్సెక్స్ 82,404.54 పాయింట్లవద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,573.37 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ కనిష్టంగా 81,781.62 పాయింట్లకు పడిపోయింది. చివరకు 297.07 పాయింట్ల నష్టంతో 82,029.98 వద్ద ముగిసింది.

నిఫ్టీ సైతం 81.85 పాయింట్లు తగ్గి.. 25, 145.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం క్షీణించగా స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక శాతం పడిపోయింది. నిఫ్టీలో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, బజాజ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, టిసిఎస్, ట్రెంట్ ప్రధానంగా నష్టాలను చవిచూశాయి. మాక్స్ హెల్త్‌కేర్, అపోలో హాస్పిటల్స్, టెక్ మహీంద్రా, విప్రో, ఐసీఐసీఐ బ్యాంక్ లాభపడ్డాయి.

# ఇక జపాన్‌లోనూ భారత్ యుపిఐ సేవలు!




**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** భారత డిజిటల్ చెల్లిం పుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) సేవలు మరో దేశానికి విస్తరించాయి. జపాన్‌లోకూడా మన యూపిఐ సేవలు అందు బాటులోకి రానున్నాయి. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పి సిఐ) అంతర్జాతీయ విభాగమైన ఎన్ఐపిఎల్, జపాన్‌కు చెందిన ప్రముఖ ఐటి సేవల సంస్థ ఎన్టీటీ డేటాతో మంగళ వారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో జపాన్‌కు వెళ్లే భారత పర్యాటకులకు చెల్లింపుల ప్రక్రియ మరింత సులభతరం కానుంది. ఎన్టీటీ డేటా నెట్‌వర్క్‌కు చెందిన వ్యాపార సముదాయాలు, దుకాణాల్లో భారతీయులు తమ స్మార్ట్‌ఫోన్లలోని యూపిఐ యాప్‌ల ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సులభంగా చెల్లింపులు చేయవచ్చు. దీనివల్ల అక్కడి వ్యాపారులకు కూడా వేగంగా లావాదేవీలు పూర్తికావడంతోపాటు వ్యాపారవృద్ధికి దోహదపడుతుంది. ఈ భాగస్వామ్యంపై ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ ఎండి, సిఇఒ రితేష్ శుక్లా మాట్లాడుతూ, ఎన్టీటి డేటాతో కుదిరిన ఒప్పందం జపాన్‌లో యూపిఐ సేవలకు మార్గం సుగమం చేసింది. భారత పర్యాటకులకు డిజిటల్ చెల్లింపుల అనుభవాన్ని మెరుగుపరచడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు. యూపిఐని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి, అత్యంత విశ్వసనీయమైన చెల్లింపుల వ్యవస్థగా నిలబెట్టాలన్న మా లక్ష్యంలో ఇది భాగమని తెలిపారు. గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు సుమారు 2.08లక్షల మంది భారతీయులు జపాన్‌ను సందర్శించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 36 శాతం అధికం. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్టీటీ డేటా జపాన్ పేమెంట్స్ హెడ్ మసనోరి కురిహర మాట్లాడుతూ, భారత పర్యాటకులకు షాపింగ్, చెల్లింపులను మరింత సౌకర్యవంతంగా మార్చడమే మా లక్ష్యం. ఈ ఒప్పందం ద్వారా జపాన్ వ్యాపారులకు కూడా కొత్త అవకాశాలు లభిస్తాయని వివరించారు. కాగా, ఎన్టీటీ డేటా జపాన్‌లో అతిపెద్ద కార్డ్ పేమెంట్ ప్రాసెసింగ్ నెట్‌వర్క్ అయిన కాఫిస్‌ను నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14